వల్లూరి సూర్యనారాయణరావు

స్వీయచరిత్ర



సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రితము

రాజమహేంద్రవరము.

1931



R Venkata Subbalan

Born 3—8—1860 — Died 20—3—1918.

A. P. Press Madras.

TO

The Revered Memory

OF

My Beloved Friend

Rentala Venkata Subba Rao Pantulu

Garu, B.A & B.L.,

Author of 'Othello Unveiled' 'Hamlet Unveiled'
'Kamala's Letters' Etc.

THIS LITTLE BOOK

IS

MOST RESPECTFULLY DEDICATED

IN TOKEN OF MY SINCERE ADMIRATION

AND ESTEEM.

V. SURYANARAYANA RAU
Author

ఉపోద్ఘాతము

నాజీవితములో ప్రజలు తెలిసికొనవలసినంత గొప్ప విషయము లేవియు లేకపోయినను, కొందరు మస్లీములు, తమ జీవితకాలములోనే తమ గోరీలను కట్టుకొనునట్లు, నేను జీవించియుండగానే, నా జీవితచరిత్రను, సూక్ష్మముగ వ్రాసి ప్రచురించుకొనవలెనని నాకు బుద్ధిపుట్టినది. ఎవరి పిచ్చి వారి కానందము. ఇంతియకాక, నా సంతతివారును, నా జ్ఞాతులు, బంధువులు, స్నేహితులును, వారి సంతతివారును, తమ కుటుంబగౌరవమును, వంశగౌరవమును నిలబెట్టుకొని, స్వీయ శక్తిమీదనే యాధారపడి జీవించుటే గౌరవమనియు, యెన్ని కష్టములు వచ్చినను, ఫలాపేక్ష లేకుండ కర్మయోగులుగ నుండి ప్రజాసేవ చేయుచు మనుష్యమాత్రునికి బానిసలుగా తల యొగ్గవలదనియు, మత మనునది మానవసేవకంటె మరి యొక టేదియు కాదనియు, అశాశ్వతమైన ధనార్జనకే యెల్ల పుడు ప్రాకులాడవలదనియు, అహింసాసత్యములనే, తోడి మానవులకు, తమ యాచరణమూలముగ సదా ఉపదేశింప వలెననియు, నాయాశయము. కాబట్టి నా చరిత్రలో కనుపర చిన నాలోపములను పరిత్యజించి, సుగుణము లేమైన యున్న యెడల, వానినే గ్రహించి, సన్మార్గప్రవర్తనకలిగి, యెట్టి వ్యస నములకును లోనుగాక, నిరాడంబరజీవనము, ఉత్కృష్టాదర్శము లతో, మనవా రందరు ప్రవర్తింతురు గాక యని నేను దీవించుచున్నాను.

1. ,,అఖిలరాజాధి రాజాస్థాన జనహృద్యవిద్యావిహారు లార్వేలవారు
కల్పకబలికర్ణకలశార్ణవోదీర్ణవితరణోదారు లార్వేలవారు
సజ్జనస్తవనీయ సతతనిర్వ్యాజహారి పరోపకారు లార్వేలవారు
ఘనదుర్ఘట స్వామికార్యనిర్వహణప్రవీణతాధారు లార్వేలవారు.''

2. ,,నయమున సిరి, సిరిచే సిగియు, సిగినికీర్తి, కీర్తి కృతకృత్యతయున్.''

3. ,,జరయుమృతియులేని జనునట్లుప్రాజ్ఞుండు
ధనమువిద్యఁగూర్ప దలపవలయు
ధర్మ మాచరింప దగు మృత్యుచేతల
బట్టి యీడ్వబడినవాడుబోలె.''

4. "Householder's righteousness:—

(*a*) He seeks for riches, through justice, but not through violence and chicanery,

(*b*) Having sought for riches, through justice but not through violence and chicanery, he makes himself comfortable and satisfies himself.

(*c*) He divides riches and accumulates merits.

(*d*) He enjoys the riches without clinging to them without being satisfied by them and without, falling into guilt being conscious of the danger lurking in them and knowing the results."

5. "I never knew a man who did a decent action that wanted it forgotten. I never knew a man who did some great and shining act of self sacrifice and heroic devotion who did not wish that act remembered. Not only so, but he expected that his living children should chisel the remembrance of it upon the marble that marked his last resting place."

—COL. ROBERT G. INGERSOLL.

విషయసూచిక



B. Suryanarayana Rao

Born 1856. A. P. Press, Madras.

వల్లూరి సూర్యనారాయణరావు

స్వీయచరిత్ర

అధ్యాయము ౧

మా వంశము

మేము ఆరువేలనియోగి శాఖవారలము. ఆపస్తంభ సూత్రము, పరాశరసగోత్రము, వశిష్ఠ, శక్తి పరాశరప్రవర గల త్రయార్షేయులము. మా వంశమువారు మొదట నెల్లూరుజిల్లాలోనుండి, యిప్పుడు గుంటూరుజిల్లాలో చేర్చబడిన వంగవోలుదగ్గర వల్లూరు గ్రామస్థులు. ఇప్పటికిని మా వంశీయులు, మా సపిండులు, ఆ ప్రాంతములయం దున్నారు. సుమారు నాలుగైదు తరములక్రిందట, వారిలో కొందరు కృష్ణాజిల్లాలోని పామర్రు సమీపమందుండు పెదమద్దాలి గ్రామమునకు వచ్చిరి. ఇచ్చటినుండి, వీరి వంశము తామరతంపరగా అల్లుకొని కృష్ణా, గోదావరి, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో నిండియున్నది. మా యింటిపేరటివారు, యితర గోత్రములవా రనేకమంది యున్నారుగాని, వారు బాపట్ల, నరసారావుపేట, బెజవాడ, నరసాపురం మొదలగు పట్టణ

ముల సమీపముననున్న వల్లూరు గ్రామములనుబట్టి వారి యింటిపేర్లుకూడా, మావలెనే యేర్పడినవి. మా యింటిపేరు మాత్రము వంగవోలునొద్దనున్న వల్లూరునుబట్టియే వచ్చినది. ఇదివరకే మా వల్లూరు జగన్నాధరావుగారు అచ్చు వేయించిన మా వంశవృక్షమును యీ గ్రంథముచివర చేర్చితిని.

ఈ వంశములో ఉద్యోగములేని, సంగీతము రాని వారు మిక్కిలి అరుదు. కనీసము ఆంధ్రభాషా పాండిత్యమునందును, సంగీతమందును అభిలాష మెండు. మొదటి సంస్కృతాంధ్రములు బాగుగా చదువుకొని గ్రామకరణములుగాను, బడిపంతుళ్లుగాను ఉండి, తరువాత నవాబులు, జమీందార్లక్రింద మంత్రిపదవుల నధిష్ఠించి, యిటీవలి బ్రిటీషుప్రభుత్వములో డిప్యూటి కలెక్టర్లు, తహాశ్శీలుదార్లు, మేజస్ట్రీటులు, ప్లీడర్లు మొదలగువారైనారు. వీరిలో కొందరు వైష్ణవసాంప్రదాయముగల జమీందార్లనొద్ద దివానులుగానున్నపుడు వారి దయ సంపాదించుకొనుటకు తిరువణి తిరుచూర్ణధారులై, భుజములమీద చక్రాంకితములుకూడ వేసికొనుచుండిరి. ప్రభువుల యనుగ్రహముకొరకు యిట్టిమార్పులు తెచ్చిపెట్టుకొని, తమ యిండ్లలో శ్రీవైష్ణవుల కర్పించి, వారు తిని లేచిపోయినతరువాత, వారి విస్తళ్ళను తీసివేసి, మృష్టాన్నమును భోజనము చేయుటకు మొదలుపెట్టిరి. మాలో మరికొందరు తిరిగి స్మార్తమతమును అవలంబించుటయేగాక, నిలువుబొట్టును తీసివేసి, అడ్డబొట్టునే ధరించుచు,

శివాలయప్రతిష్ఠలు చేసి, ఆరాధ్యులతో సంబంధ బాంధవ్యములు కలుగజేసికొనిరి. మా పెత్తండ్రిగారగు వేంకటరత్నముగారు రాజమండ్రిలో మునిసిపల్ క్లార్కుగా నుండగా, ఆయన యల్లుడును, అక్కడ ప్లీడరునైన గోవిందరాజుల భవనాశరావుగారి ప్రోత్సాహమువలన యిద్దరును చక్రాంకితములను వేయించుకొన్నారు. ఒకసారి మా పూర్వపు గురువులమని ఒక వైష్ణవబ్రాహ్మణుడు, చక్రాంకితములు వేయుటకు మా యింటికి రాగా, మా అమ్మగారు, ఆరాధ్యకుటుంబమువారి ఆడపడుచగుటచే, నడువు నడువుమని, ఒక చీపురుకట్టతో పాపము! ఆ బ్రాహ్మణుని వెడలగొట్టినది. మా పెత్తండ్రిగారివలెనే, మా నాన్నగారుకూడ భుజములు కాల్చుకొందురేమో యని ఆమె భయపడినది. అప్పటినుండి నేటివరకు మాకు శైవ వైష్ణవగురువు లెవరును లేరు సరిగదా, నేను మా తండ్రిగారు చనిపోయినప్పటినుండియు చాదు చుక్కబొట్టుమాత్రమే సాధారణముగా పెట్టుకొనుచుందును. నాకొడుకుల కదియు అక్కరలేదు. మాకు మోతవాతలు రెండును లేవు.

నా తాతలలో ముగ్గురుమాత్రమే మగసంతతి కలవారు. వారిలో కడసారివారైన హనుమయ్యగారు, పెదమద్దాలిలోనే తన చిన్నతనమును గడపి, ఉద్యోగముమీద నిప్పటి తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురము తాలూకా మండపేటగ్రామమునకు, బందరు ఉప్పెనకు చాలా పూర్వమే

వచ్చినారు. ఆయనను నే నెరుగను. నెలకు యేబదిరూపా యిల జీతముమీాద Head of the Police అను ఉద్యోగము చేసి చనిపోయినారు. అది యిప్పటి తహాశీలుదారు పదవివంటిది. గోదావరి ఆనకట్టు కట్టిన కొద్ది సంవత్సరములకు ఆయన చనిపోయెను. నేను మొదటిసారి, మచిలీపట్టణమునకు ప్లీడరీవృత్తికి 1895 వ సంవత్సరములో వెళ్లినపుడు పెద మద్దాలిగ్రామములో కొందరు వృద్ధులను దర్శించి, మా తాతగారి విషయమై కొన్ని సంగతులను తెలిసికొనుటకు ప్రయత్నించగా, ఆయన బల్చిక్కుఆటలో ప్రసిద్ధి బడసినవాడనియు తన 18 వ యేటనే, ఉద్యోగముమీాద గోదావరి జిల్లాకు వెళ్ళిరనియు, వారి తండ్రులు చెప్పగా వినుచుండేవారట. అప్పటికి మాకును, మా పెత్తండ్రి కొమారుడు హనుమయ్యగారికిని మూడు యెకరముల సర్వదుంబాలాయీనా మున్ను నివేశనస్థలమును, సమాన వాటాలుగా సరిహద్దులతో యేర్పడియే యుండెను. మాయిద్దరిపేరను, వేరువేరుగా ఖత్తులు వ్రాయించితిని.

ఇప్పుడు మాకాపురస్థలము, గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా మండపేటయని, యీావైపులను, కృష్ణాజిల్లాలో నున్నపుడు పెదమద్దాలియనియును చెప్పుకొందును. కాని, మండపేటలో నున్న గొప్పలోగిలి 1887 లోనే కోర్టు యేలములో, మాఋణములక్రింద అమ్ముడు పోయినది. ఆనకట్ట కట్టేటప్పటికి, పల్లపుసేద్యము యేమియు లేకపోవుటచే,

మా తాతగారు చాలాద్రవ్యము సంపాదించిరి గాని, జిరాయితీకొంచెమైన నెంతమాత్రము సంపాదించలేదు. ఈయన తన కొమార్తెలను బొబ్బిలిలో భావరాజువారికిని, వెదురుపాకలో వడ్డాది వారికిని, నగరములో కొమరగిరి వారికిని యిచ్చినారు. ఇప్పుడు నాబొబ్బిలి మేనత్తకొమారుడు భావరాజు నరసింగరావును, రెండవ మేనత్త మనుమడును ఉన్నారు. నేనీ యిద్దరు మేనత్తలను కూడా నెరుగను. మూడవ మేనత్తకు పిల్లలు లేక, మండపేటలో తన తల్లి రామలక్ష్మమ్మ గారిని కనిపెట్టుకొని యుండేది. మా తాతగారు చనిపోయిన తరువాత, మాతండ్రి పెత్తండ్రులు చిన్నవాండ్రై యుండుట చేత, ఉన్న నిలవడబ్బు అంతయు, మా బామ్మ స్వాధీనములోనే యుండి, తన కొమాళ్లకు విద్య, వివాహములకు ఖర్చు పెట్టగా మిగిలినది తన వితంతుకొమార్తె సావిత్రమ్మకు స్వాధీనముచేసి చనిపోయినది. అప్పటికి నాకు నాలుగు సంవత్సరముల వయస్సు ఉండెను. ఆమెను చూస్తే నాకు మిక్కిలి భయము. మాతండ్రులే భయపడేవారు. ఇక కోడండ్ర విషయమై చెప్పనేల? మా అమ్మగారు, నన్ను కనుటకు తన పుట్టిల్లు గ్రామమైన, రాజోలుతాలూకా కడలి గ్రామమునకు వెళ్ళుటకు సవారీలో కూర్చొనబోవుచుండగా ఆమె జీవించునో, జీవించదో యని భయపడి ఆమె ఒంటిమీదనున్న నగలన్నియు వదలివేసి పోవలసినదని నిర్బంధించి నగలను దాచుకొన్నదట! మాతండ్రులు సంగీతసాహిత్యముల నలవడ

చేసికొనిరి. అప్పటికే, మండపేట, సాసివాంధ్రకు నిలయమై నను, గ్రామము పండితుల బంగరపు పీటయని సార్థకనామ మును కలిగియుండెను. 1878 సంవత్సరములో నాచెల్లెలకు వివాహము చేసినపుడు, నవద్వీపములో చదువుకొని, సంస్కృతాంధ్ర గ్రంథకర్తలగు కవు లనేకమంది, యీ సమస్యను పూరించుట నేను యెరుగుదును. మాతండ్రులు తమ తల్లిగారు అన్నము పెట్టినన్నాళ్లు చివుకు చింతలేక, తమ యిష్టమువచ్చి నట్లు పురాణపఠనసంగీతాదులతో కాలము పుచ్చిరి. ఉభయుల భార్యలు కాపురమునకు వచ్చిన రెండుమూడు సంవత్సరములలోనే, ఉభయులను, తమ జీవనోపాధిని చూచుకొన వలసిన దని మాబామ్మగారు వెడలగొట్టినది.

గర్భవతిగా నుండిన మాఅమ్మగారు, పుట్టింటికి వెళ్లిన ఒకటిరెండు మాసములలో నన్ను కనెనట. నేను రుధిరోద్గారి సంవత్సరములో పుట్టినట్లు, 1884 వ సంవత్సరములో ఒక తాటాకు పుస్తకములో చూచినట్లు జ్ఞాపకము. కాని క్రోధన సంవత్సరములో పుట్టినట్లు మాయింట్లో వాడుచుండిరి. మా అమ్మ తండ్రిగారైన పాలపర్తి మల్లయ్యగారిని నేను యెరుగను కాని, నే నెరిగి నప్పటినుండియు నా మేనమామలు నలుగురును లింగకాయలు కట్టుకొను ఆచారమును మాని వేసినారు. తండ్రిగారికి ప్రతిసంవత్సరము ఆరాధన చేసేవారు. మా పెద మేనమామగా రగు రామయ్యగారు ప్రతిదినము పార్థివము చేసేవారు. వీరిది రాజోలుతాలూకా (అప్పుడు శివకోడు

తాలూకా) కడలి గ్రామము. అక్కడనే నేను జన్మించితిని. వారికి, సమీపములో నున్న పొన్నమండలో కొంచముభూమి యుండేది. మా అమ్మగారు, పదిమంది మగవాండ్ర తరువాత జన్మించుటచే, రామునికి చెల్లెలైన శాంత పేరు పెట్టుకొనిరట! ఈమెను మిక్కిలి సాత్వికురాలును, దైవచింతనము తప్ప, లౌకిక వ్యవహారములు తెలియని ఋశ్యశృంగునివంటి వాడగు మా తండ్రిగారి కిచ్చుట న్యాయముగానే యుండెను.

నేను పుట్టిన తరువాత, మాతండ్రిగారిని మా బామ్మ గారు యెక్కడికైనను పోయి, భార్యాబిడ్డలను పోషించుకొన వలసినదే గాని, తాను యీయనను కూర్చోబెట్టి పోషించ జాలనని వెడలగొట్టినది. మా పెత్తండ్రిగారు అదివరకే లేచి పోయి, భార్యాబిడ్డలతో, గూడవల్లిలో సముద్దారుపని సంపాదించుకొని జీవించ జొచ్చెను. ఇక మానాన్నగారికి యేమియు తోచలేదు. అంతవరకు, తహశ్శీలుదారు కొమా రుడ ననుకొని నిర్లక్ష్యముగా, గ్రామములో సంగీతము పాడు కొనుచు, పండితసాంగత్యము చేయుచు, వీధి అరుగుమీద కూర్చుని హాస్యములాడుచు, అందరిని కడుపుబ్బ నవ్వించుచు, పురాణములు, వివిధరాగములలో చదివి వినిపించుచు, భోజనమునకు మాత్రము యింటికి వచ్చుచుండెను. ఇట్లెంత కాలము జరుగ గలదు? తన తల్లిగారు, తన సంసారమును పోషించనని నిరాకరించెను. తనకు ఒక్క సెంటుభూమిగాని, ఒక్క దమ్మిడిగాని లేదు. ఈయన తల్లిదగ్గర చాలా ధన

మున్నదనియు గొప్ప లోగిలి వీరి కున్నదనియు మామేన మామలు తమ చెల్లెల్ల నిచ్చిరిగాని, యిట్టి బీదస్థితి సంభ వించునని వారి కెంతమాత్రము అప్పటికి తెలియదు కదా! ఇఁక సంసారమీదుట యెట్లు? కొంతకాలము కడలిలోను, కొంతకాలము, మా మూడవ మేనమామగారగు పాలపర్తి వాలేశంగారి గ్రామమగు, రామచంద్రపురం తాలూకా పెద బ్రహ్మదేవములోను, మా అమ్మగారితో యుండి నాచిన్న తనము గడపితిని. మాతండ్రిగారు, ఉద్యోగము కొరకు తిరు గుచు, తన కిష్టమున్నచోట స్నేహితులతోను, బంధువుల తోను కాలము గడుపుచుండిరి.

అధ్యాయము ౨

నా బాల్యము

నేను కడిలిలోను, బ్రహ్మదేవములోను, తెలుగుబడు లలో చదువుకొనుచుంటిని. నా రెండవ మేనమామగారగు సుబ్బారాయుడుగారు కాకినాడ వెళ్ళి ఒక షావుకారునొద్ద గుమాస్తాగా యుండుటచేత, మా నాన్నగారినికూడ అక్క డకు తీసికొనివెళ్ళినాడు. ప్రొద్దున మొదలుకొని మధ్యా హ్నము ఒంటిగంటవరకును దుకాణములో పద్దులు వ్రాసి

వచ్చి భోజనము చేయగానే తిరిగి పోయి రాత్రి పది లేక పదకొండు గంటలకు యింటికి రావలసివచ్చుటచే మా నాన్నగారు యీ గుమాస్తాపని చేయజాలనని నిరాకరించిరి. ఇక జీవించు టెట్లు? మేము ఫ్రేజరుపేటలో బొబ్బెళ్ళపాటి వెంకటరత్నముగారింట్లో నుండగా మా అమ్మగారు, యింటిప్రక్క నున్న హుజూరుశిరస్తాదారగు సాని బంగారయ్యగారి భార్యతో స్నేహముచేసి, తణుకుతాలూకా వెలగదురు గ్రామమునకు రెండవ కరణముగా ఆమె శిఫారసుతో మానాన్నగారికి ఉద్యోగము సంపాదించిపెట్టినది. పురాణములు, శతకములు, సంగీతముతో వినిపించుచు, మంచి మార్దంగికుడుగ ప్రసిద్ధి వడసిన మా తండ్రిగారు ఒక కుగ్రామములో ఒక నిటారిడదూలము గల చుట్టుగుడిసెలో రు 7 లు జీతముమీద కరిణీకపు లెక్కలు వ్రాయుటకు మొదలుపెట్టెను. ఆ గుడిసెలోనే భోజనము, పడక. గ్రామస్థు లందరు నా వైఖరినిబట్టి నన్ను పొడుముబుఱ్ఱయని పిలచేవారు. తెల్లవారఝామున మాఅమ్మ నన్ను లేపేది. కచ్చికతో పండ్లు తోముకొని ఆ మిగిలిన కచ్చికతోనే మొఖము, ఒడలు వూసికొని తరువాణిఅన్నము తిని బడికి వెళ్ళి అందరికంటె ముందుగా వీధిఅరుగు నెక్కి కూర్చుని తెలుగుశతక మేదో చదువుచుండేవాడను. అమ్మలక్కలు పాచిపనికొఱకు వీధిగుమ్మముల తలుపులు తీయగానే అదిగో శంభుడు వచ్చినాడని నవ్వుకొను చుందురు. నాకెప్పుడు మాబడిలో శ్రీయేగాని, చుక్కగాని దెబ్బగానిలేదు.

మొదటివానికి చేతిలో శ్రీ యనియు, తరువాతవచ్చిన వానికి చేతులోచుక్కయు, అటుతరువాత వచ్చినవారికి, ఒక్కొక్క బెత్తముతో దెబ్బయు మా పంతులుగా రిచ్చుట ఆచారము. పౌర్ణమి అమావాస్యలు ఆటవిడుపు గనుక, మేము ఆయనకు ఒక్కొకడబ్బు యిచ్చుకొనవలెను. ఆ రోజులకు మాత్రము, మా మామూలుపుస్తకములలో నిదికాక, ఒక క్రొత్త పద్యమును, పూర్వపురాణములనుండియో, లేక చాటుధారయో, మాకు కంఠపాఠమునకు యిచ్చుచుండేవారు. మేము పై పుస్తకములు పట్టినకొలది క్రిందితరగతుల బాలురకు పాఠములు, ప్రతిదినము కొంతకాలము చెప్పుచుండవలెను. ప్రతి సాయంత్రము మాలో ఒకరు పెదబాలశిక్షలోనున్న జాబితాలు యేకరువుపెట్టుచు, తక్కినవా రందరిచేత, ఒక్కసారిగా వానిని తిరిగి చెప్పించుచు, దీపంజ్యోతిపరబ్రహ్మ యను శ్లోకముతో ముగించుచుంటిమి. ప్రతివాడును గంటము, తాటాకు చదర, శిరాబుడ్డి, కలము తెచ్చుకొనవలెను. మేము వరుసడి, వర్జులు, తాటాకులమీదనే నేర్చుకొన్నాము. తరువాత కొన్నాళ్ళకు పీచుకాకితములు, పలక, బలపములు ఆచారములోనికి వచ్చినవి. తెలుగు, హిందుస్థానిభాషలలో యెక్కములు, అకరన్నకిరీలు (12డో యెక్కము మొదలు యిరువదవ యెక్కమువరకు) చదువవలసినదే. ప్రతి మాసములోను వర్జులు వేయుట నేర్చుకొంటిమి. అనేక శతకములు, భారత భాగవత రామాయణములోని మంచి మంచి ఘట్ట

ములు కంఠపాఠము చేసితిమి. ఆంధ్రనామసంగ్రహమును, శేషయ్య వ్యాకరణమును చదివితిమి.

ఒకసారి మా అమ్మ తన మేనమామల గ్రామములగు వడలి, దేవ లకు నన్ను తీసికొనివెళ్ళినప్పుడు, నా తరువాత మా అమ్మకు పిల్లలు కలుగలేదని నా తుంటిమీద ఒక వేడి యట్టును నా మేనమామ కూతురు రమణమ్మ అంటించినది. నేను బాధచేత కెవ్వున కేకవేసి యేడ్చినట్లు యిప్పటికిని జ్ఞాపకము. ఏనుగుకొమ్మువలె నా యేడవ సంవత్సరములో నాకు ఒక చెల్లెలు పుట్టినది. దానికి మా బామ్మ రామ లక్ష్మమ్మ పేరు పెట్టిరి. 1874–75 సంవత్సరములో వచ్చిన కరణముల అరేంజిమెంటులో వెలగదుర్రు గ్రామమునకు ఒక కరణ ముంటే చాలునని పైవారు ఉత్తరవులనుబట్టి మా నాన్నగారిని కరణీకములోనుంచి తగ్గించివేసిరి. కాని కాంపె న్సేషన్ క్రింద ఒక పుట్టెడు మెట్టయీనాము నిచ్చిరి. దీనివలన సాలుకు యేబది రూపాయీలుమాత్రము వచ్చేది. ఇక వెలగ దుర్రు వదలివేసి తిరిగి ఉద్యోగముకొఱకు కాకినాడ వచ్చి తిమి. పూర్వపుచోటనే ఒక చిన్నయిల్లు అద్దెకు తీసికొని, మా నాన్నగారు ఒక షాహుకారునొద్ద నెలకు యేడెనిమిది రూపాయీలజీతముమీద ప్రవేశించెను. ప్రతి అపరధాన్యము కిరాణావస్తువులలోను కమీషన్ వచ్చుటవలన మా యిల్లు పెండ్లివారి గృహమువలె యెల్లప్పుడు నుండేది. కాని, ఆకోమట్ల నౌఖరీ చేయుటకు మానాన్నగారికి చాలా కష్టముగానుండేది.

ఆకాలములోనే నన్నింగ్లీషుస్కూలులో ప్రవేశపెట్టిరి. తెలుగు అదివరకే బాగుగా వచ్చి యుండుటచే, నేను యింగ్లీషురీడర్లు కొద్ది మాసములలోనే పూర్తిచేసికొని, రాజమహేంద్రవరములో మా పెత్తండ్రిగారింట్లోనుండి యిన్నీసుపేట స్కూలులో మూడవక్లాసులో చేరితిని కాని, కొద్ది మాసములలోనే, నేనందరియిళ్లమీద రాళ్లు రువ్వుచుంటినని మా పెత్తండ్రి భార్య, నన్ను తిరిగి మా తల్లితండ్రుల వద్దకు, కాకినాడకు పంపివేయించినది. నేనే కర్మము యెరుగను. నేను బాగుగా చదువుకొనుచుంటిని. ఆమె సవతియప్ప పెనిమిటియైన అజ్జరపు రామన్నగారి యింట్లో మా పెత్తండ్రిగారు ఉండుటచే, వారందరు నాయందు మిక్కిలి దయచూపించేవారు. తరువాత, 1875-76 సంవత్సరములో మాకుటుంబము కాకినాడనుండి రాజమహేంద్రమునకు తర్లింపబడి, అజ్జరపు రామన్నగారి యింటి వెనుక పత్రి నరసింహ్వారావు పంతులుగారి యింటి దొడ్లో ఒక పెంకుటి పాకలో, అద్దె లేకుండా కాపురముంటూ, జవ్వాజివారి కొట్లలో నున్న ఆంగ్లోవెర్నాక్యులర్ స్కూలులో లోవర్ ఫోర్తుక్లాసులో ప్రవేశించితిని. క్లాసులో మొదటివాడనై యుండగా, నాకు రక్త విరేచనములు ప్రారంభించి, నాడుపాధ్యాయులు అప్పారావు, బాపనయ్యనాయుడుగార్లు, ఆసుపత్రిలో ఔషధము లిప్పించినను, గండ్రాపు వెంకన్నగారు అటుకులు తినిపించినను, కుదరక పోవుటచే, నన్ను మండపేట తీసికొనివెళ్లి ఒక వైద్యుని

చేత రసము పెట్టించగా నోరుపట్టి ఆరుమాసములు బాధపడి నాను. నా మేనత్త సావిత్రిమ్మగారు నాకు సమస్తఉపచార ములు చేసి బ్రతికించినది గాని, చాలాకాలము మునిపళ్ల బాధ కలిగి, తుదకు చెన్నపట్టణములో సుమారు 25 సంవ త్సరముల క్రిందట కొన్నిపళ్లను పీకించి నూతనపళ్లను కట్టించు కొంటిని.

నాకు శరీరములో బలము పట్టకమునుపే, చదువు చెడి పోవునని భయపడి నేను రాజమహేంద్రవరము వచ్చెదనని మారము చేయుటవలన మానాన్నగారు నన్ను మండపేట నుండి నడిపించుకొని తీసికొని వచ్చినారు. త్రోవలో రాత్రి వేమగిరిలో, ఒక పెండ్లివారింట్లో భోజనము దొరికినది. చేతిలో మా కేమియు డబ్బులేకపోవుటచేతనే, యిట్లు జరిగినది. కాళ్లు వాచి బాధపడుచు రాగానే, మా అమ్మగారు నన్ను కౌగ లించుకొని అనేక ఉపచారములు చేసి, కొన్ని దినములకు బాగుచేసినది. ఈమె సుగుణములును, ఘామేదా, తెలివి తేటలు యిరుగు పొరుగువారి నందరిని యెల్లప్పుడు మిక్కిలి ఆకర్షించేవి. ఈమెను కొనియాడనివా రెవరును లేరు. కడు బీదరాలైనను ఒకరిని యాచించక స్వగౌరవమును, మర్యాద యును నిలబెట్టుకొన్నది. పసుపుపచ్చని శరీరముమీద యెల్ల పుడు పసుపు వ్రాసికొని, కుంకుమబొట్టు పెట్టుకొని అనేకా భరణములు దాల్చిన దానివలె కనుపడుచుండేది. పుట్టింటికి ప్రతిసంవత్సరము వెళ్లి తనకు ఝురీకోకలు వలదని తన అన్న

గార్ల వద్దనుండి రొఖ్ఖ-సొమ్ము తెచ్చుకొని యింటిఖర్చుకు వాడుకొనేది. ఇంటి సంసారము యీడ్క లేక, భూములమీద శిస్తు పట్టుకొని వచ్చెదనని చెప్పి మానాన్నగారు మూడు లేక నాలుగేసి మాసములు వెలగదుర్రులో ఒంటరిగా కాలముగడిపే వారు. తణుకు మొదలైన గ్రామములకు బంధువులను, స్నేహితులను చూచుకొనుచు, యింటిమాట మరచిపోయే వారు. ఎవరింటిలోనో భోజనముచేసి గాని, కుండతో తాను వంటచేసికొని గాని, కాలము జరుపుచు, బండీసత్తె పఠాణీవారి భాగవతకలాపములు చూచుచు, వానిని చర్చించుచు, సంగీతము పాడుచు, మద్దెల వాయించుచు, పురాణములను శ్రావ్యముగ చదువుచు, గ్రామస్థులందరు సంతోషించునట్లు హాస్యరసపు మాటలు చెప్పుచుండుటయే గాని, యింటి సంగతి బొత్తిగా మరచిపోయే వారు. ఆయన యింటికి, రాజమహేంద్రవరము రాగానే, యీరోజున బియ్యము నిండుకొన్నవి, బియ్యము తెప్పించుమని మాఅమ్మ అడుగగా, చక్రరక్షకుడు, యేలాగో తనచక్రము అడ్డువేసి తీరునని చెప్పుచుండును. అప్పుడేలాగుననో తనఒంటినున్న చిన్నఆభరణమును తాకట్టుపెట్టి, బియ్యము తెచ్చి మాఅమ్మ వంట చేయుచుండును. మానాన్నగారు, తాలూకా కచ్చేరికి పోయి, అర్జీలు వ్రాసిపెట్టి, రోజుకు రెండణాలు మొదలు నాలుగణాలవరకు సంపాదించి తెచ్చేవారు. మాకుటుంబమునకు యీ స్వల్పమొత్తము చాలకపోవుటచే, మా అమ్మగారు పారుపల్లి

అచ్యుతరామయ్యగారి భార్యగుండా జవ్వాజి శ్రీరాములు గారి పడవలకు సప్లయిగుమాస్తాగా ధవళేశ్వరములో మా నాన్నగారికి పని చెప్పించినది. నేను స్కూలునుండి ఒక మధ్యాహ్నమున రాగానే, మాఅమ్మ యింత మొగము చేసికొని మిక్కిలి సంతోషముతో మానాన్నగారికి నెలకు పదిరూపాయీల గుమాస్తాగిరి యైనదని నాతో చెప్పగా నాసంతోషమునకు మేరలేదు. గాని, నాచదువు చెడిపోవునని మిక్కిలి విచారపడితిని; కాని మాఅమ్మ నన్ను ప్రతిదినము రాజమహేంద్రవరమునకు తక్కిన బాలురతో ఒక యెద్దుబండి మీద పంపగలనని నన్ను ఓదార్చినది. మేము 1876-77 సంవత్సరములో ధాత కరువులో ధవళేశ్వరములో నుంటిమి. రాజమండ్రి కాలేజీలో నాల్గవక్లాసులో (4th Upper) లో చేరుటకు ప్రయత్నించితిని గాని, మార్కులు తక్కువగుట వలన, కాలేజివారు నన్ను చేర్చుకొనలేదు. ఆకాలములో అమాయకుడైన మానాన్నగారు, ఆబోట్లదగ్గర న్యాయముగా ప్రవర్తించుట కెట్లు పనికివచ్చును? ఆబోట్ల గుమాస్తాలు, సరంగులు కమీషనులు కొట్టవలసి యున్నది. రహస్యముగా, యీయనకును చాలా సొమ్మును వారు యిప్పించగలుగుదురు. తలలు మార్చి తలలు తగిలించేవా రుంటేనేగాని, ఆగుమాస్తాగిరి సాగనేరదు. ముక్కుకు సూటిగా పోకూడదు. తాను తినక, వారిని తిననీయక పోవుటచే, మానాన్నగారిమీద, ఆబోట్ల గుమాస్తాలు యజమానులకు చాడీలు చెప్పి ఆయన అసమర్థ

డని నమ్మించి, కొద్దిమాసములలోనే ఆపనినుండి తొలగింపఁ జేసిరి. మేము ధవళేశ్వరములో నుండగా, నూనాల్లనవమామయ్య బాపిరాజుగారు వచ్చి మామూలు ప్రకారము, రెండు మూడుమాసములకు సరిపోయెడి తిండి సరంజామ కొని యిచ్చి వెళ్ళిపోయెను. తమ చెల్లెలు దారిద్ర్యమును అనుభవించుట చూడజాలక నా మేనమామలు మిక్కిలి జాలినొంది తమ శక్తివంచన లేకుండ, మే మెక్కడ నున్నను, కనిపెట్టి చూచుచు, యెట్టి లోపము లేకుండ చేయుచుండెడువారు.

నేను రాజమహేంద్రవరము టౌను స్కూలులో Upper 4th క్లాసులో ప్రవేశించినాను. నా సహాధ్యాయులు చింతలూరి లక్ష్మినారాయణగారును, శిరుగూరి లక్ష్మినారాయణగారును యిప్పటికి జీవించియున్నారు. మేము యిన్నీసుపేటలో గోజు ఖుర్దు లక్ష్మణరావుపంతులుగారి రింట్లో ఉండేవారము. ఒక అరవాయన శంకరయ్యగారు మాకు హెడ్డుమాస్టరు. ఈయనకు తెలుగు బొత్తిగా తెలియదు. ఈయన పట్టి తిక్కశంకరయ్య. పెన్సళ్ళతో, వ్రేళ్ళముడుసులమీద కొట్టుట, తలను గోడవేసి కొట్టుట, అగ్గిపుల్ల గీసి తలవెండ్రుకలను కాల్చుట, స్లోపుగానున్న డస్కులమీద నిలబెట్టుట, యీ మొదలగు శిక్షలను బాలురకు వేసేవాడు. రాత్రి 9 గంటలవరకు వెన్నెలలోకూర్చుండబెట్టి యూక్లిడ్డులో వరుసగా General propositions గాని, Particular enunciations గాని, లేక proofs గాని, పుస్తకము చూడకుండా

మాచేత వ్రాయించేవాడు. తుదకు ప్రాణమువిసిగి, 1878 వ సంవత్సరములో కాలేజీలో జరిగిన పరీక్షలో ను త్తీర్ణుడనై, Upper 4th క్లాసులోనే చేరగలిగితిని. మా డివిజనులోనే నెల్లపుడు మొదటి పిల్లవానిగానే యుంటిని. మా క్లాసు ఉపాధ్యాయుడు వావిలాల అద్వైతపరబ్రహ్మశాస్త్రిగారు. వారి మేనల్లుడు కొండిభొట్ల శివావధానిగారితో కలసి ఒక క్లాసులోనే చదువు చుండుటచేత, వారియింట్లోనే, ముఖ్యముగా నవరాత్రి ఉత్సవములలో భజనచేయుచు, విందులు కుడుచుచు ఉండేవాడను. ఇన్నీసుపేట ప్రయిమరీస్కూలులో 1876 వ సంవత్సరములో నేను చదుకొనుచున్నప్పు డున్న నా ఉపాధ్యాయులు వడ్డాది సుబ్బారాయుడుగారును, చాగంటి సుందరయ్యగారును నేటికిని జీవించి యున్నారు. వారారోగ్యవంతులై, జూచునప్పు డెల్లను నాకు మిక్కిలి సంతోషము కలుగుచుండును. మా అద్వైతపరబ్రహ్మశాస్త్రులుగారు 6 సంవత్సరముల క్రిందట వరకు, జీవించి, సబురిజస్ట్రారు పదవిలో నుండి పెన్షను తీసికొనుచు చనిపోయిరి.

అ ధ్యా య ము 3

రాజమండ్రి కాలేజిలో విద్యాభ్యాసము

(1878 to 1884)

నేను 1878 వ సంవత్సరములో రాజమహేంద్రవరము గవర్నమెంటు కాలేజిలో Upper Fourth class లో చేరితిని. మా చెల్లెలు రామలక్ష్మమ్మను యేడు సంవత్సరముల ప్రాయమునుపే, మా మేనత్త సావిత్రమ్మగారు, మాయింటి మీద ఋణముచేసి, పిడపర్తివారి పిల్లవానికిచ్చి వివాహము చేసినది. నా కప్పటికి సుమారు 14 సంవత్సరముల వయస్సు ఉండవచ్చును. నాకు కూడా, పెండ్లిలో పెండ్లి చేయవలెనని మాఅమ్మగారు పట్టుపట్టినది. నాకంటె 2½ సంవత్సరములు మాత్రము చిన్నగానుండిన నా మేనమామ రామయ్యగారి కొమార్తెకు వివాహము చేయదలచి యుండిరి. నా మేనమామ, యిట్టి వరహీనవివాహమును చేయుట మంచిది కాదని యెంత చెప్పినను మా అమ్మగారు, తన పుట్టింటివారి సంబంధము విడిపోవుననిన్ని ఆపిల్లను నాకీయని యెడల, పెండ్లి తోరణములను త్రెంపివేసెదననిన్ని భయపెట్టుటచే, ఆమె యొక్కరితే, యింటి యాడపడుచగుటచే, ఆమెయందు గల ప్రేమవలన, నాకుకూడ వివాహముచేసిరి. మండపేటలో మాచెల్లెలు వివాహము కాగానే, కడలికి తర్లి వెళ్లితిమి.

నా భార్య నాకంటె పెద్దదిగా కనుపడుటవలన, పల్లకిలో ఒక మెత్తు తలగడా మీద మాఅమ్మ నన్ను కూర్చుండబెట్టినది. చివరదినము, బుక్కా భగ్గుండి నాకళ్లలో నాభార్య కొట్టుట వలన నేను యేడుపు మొదలుపెట్టితిని.

మాచెల్లెలను, మాఅమ్మమ్మగారు పెదబ్రహ్మదేవములో నున్న మా మేనమామ వాలేశ్వరుడుగా రింటికి తీసికొని పోయినది. ఆమె వీధిలో కూర్చుని యెవరితోనో మాట్లాడు చుండగా, నాచెల్లెలు దొడ్లో ప్రొయి రాజేయుచు, పరికిణీ అంటుకొని, ఒడలు కాల్చుకొని అరచుచుండగా యీ ముసలమ్మ పరుగెత్తుకొని పోయి ఆ పిల్ల మీద చన్నీళ్లు గ్రుమ్మరించినది. కొద్దిరోజులకే ఆ పిల్ల చనిపోయినది. మా తల్లిదండ్రులు, నన్ను రాజమండ్రిలో దిగవిడచి, పెదబ్రహ్మదేవము వెళ్లి, మాచెల్లెలను జీవముతో నుండగానే చూచినారు. ఈ పిల్ల బ్రతికితే యింక నెన్నిబాధలు పడియుండునో! ఈమె యత్తింటివారు కౌండిన్యసగోత్రులగుటచే, వశిష్ఠమహర్షి, ఉభయకుటుంబముల ప్రవరలలోను కలియుటచే, యీమె వివాహము అశాస్త్రీయము, వరుడీమెను తప్పక వదలివేసి యుండును. నిజముగా యావజ్జీవము వైధవ్య మనుభవించవలసినదే.

1879 వ సంవత్సరములో 5th Form లో, మేలూరి లక్ష్మినరశింహ్వాంగారు మాకుపాధ్యాయుడు. మాకు మెట్కాఫ్ గారు, వారమున కొకగంట ఆంగ్లేయ వ్యాసరచనను నేర్పు

చుండెడివారు. మేము 1880 వ సంవత్సరములో ధార్వాడ
వెంకటరావుపంతులుగారు క్రొత్తగా కట్టిన యింటిలో ఒక
భాగములో నుండేవారము. అంతకు పూర్వము వారును,
మేమును, ఫార్సీ శ్రీనివాసరావుగారును వద్రి నరశింహ్వారావు
గారి యింట్లో అద్దెకుండుటచే, మా కుటుంబమందు వారంద
రికి మిక్కిలి అభిమానము. నాయందు యెక్కువ వాత్సల్య
తను కనుపరచేవారు. మాఅమ్మగారి యందును, మాకుటుంబ
మందును యెక్కువ దయచూపించి, తమ చేతనైన సహా
యమును, వారి యాడంగులు మగవారును కూడ మాకు
చేయుచుండిరి. 1880 సంవత్సరములో నేను మెట్రిక్యులేషన్
ప్యాసైనతరువాత ఫార్సి శ్రీనివాసరావుపంతులుగారు, F. A.
క్లాసులో జీతము యీయనక్కరలేకుండ చేసిరి. నాపైక్లాసులో
నుండిన వేదము వేంకటాచలముగారు నాకు విద్యావిషయ
ములో మిక్కిలి సహాయపడిరి. ఆయన యిప్పుడు నెల్లూరులో
న్యాయవాదిగ నున్నారు. ఆయన తండ్రిగారు వేంకటరమణ
శాస్త్రిగారు కాలేజిలో సంస్కృతపండితులుగాను, అన్నగారు
వేంకటరాయశాస్త్రిగారు హైస్కూలు హెడ్డుమాస్టరుగాను
ఉంటూ యుండిరి. మాఅమ్మగారు మాసంసారమును గడ్డ
టలో యెంతనై పుణ్యమును కనుపరచినను, ఒక్కొకప్పుడు
ఒంటిపూట భోజనముతో తృప్తినొందుచు, నాకు తనయిబ్బం
దిని కనుపడనిచ్చేది కాదు. నావలన ముందు సౌఖ్యము
పొందగలనని తనకు మిక్కిలి నమ్మకము. నేనెన్నడు స్కూలు

జీత మిచ్చుకొనుట గాని, పుస్తకములు కొనుటగాని సంభ వించలేదు. నా మైనారిటీ వెళ్లగానే, యేపనిలోనో ప్రవేశ పెట్టి తాను సుఖపడవలెనని దేవుని కెల్లపుడు మ్రొక్కుచుం డును. మానాన్నగారు, విష్ణుమూర్తి యెట్లో తనచక్రము అడ్డువేసి తీరునని చెప్పుచు, కచ్చేరీలకు వెళ్లుచు, దినమునకు రెండణాలో, నాలుగు అణాలో తెచ్చేవారు. లేకపోతే లేదు. మాకు భూమిమీద వచ్చు యేబదిరూపాయిలు బొత్తిగా చాలకుండా నుండేవి. నేను క్రిందిక్లాసు పిల్లలకు ప్రయివేటు ట్యూషన్ చెప్పి కొంచము గడించి తెచ్చేవాడను. నామూ డవ మేనమామగారగు పాలపర్తి వాలేశ్వరుడుగారు పెద బ్రహ్మదేవములో, కరణమునకు గుమాస్తాగా నుండి ముప్పది యెకరముల భూమిని సంపాదించి తరువాత అమలాపురములో సబురిజిస్ట్రారు ఆఫీసులో గుమాస్తాగా చేరినారు. ఆయన కాకినాడలో వివాహము చేసికొని, తనభార్య కాపురమునకు రాకముందే అమలాపురములో తాను బసచేసిన బొడ్డపాటి రామలింగంగారి కొమార్తెను తిరిగి వివాహము చేసికొనెను. ఆయన నాకేమైనను సహాయము చేయునేమో యని నేను చూచుటకు వెళ్లగా తాను జబ్బుస్థితిలో నుండి మంచముమీద నుండి లేవజాలకున్నాననియు, యెట్టి సహాయమును చేయజాల ననియు, చెప్పివేసినాడు. తరువాత కొద్దిదినములకే చనిపోయి, యిద్దరు బాలపితంతువులను మాత్రము దిగవిడచినాడు. ఇంతకు పూర్వమే మా నాల్గవ మేనమామ భార్యను, బిడ్డలను

న్త్తివేసి, మా కెవరు స్త్రీసహత లేకపోవుటచే, రాఘవయ్య గారి కొట్లలో ఒక కొట్టు అద్దెకు తీసికొని, వంటపూటి యింట్లో నెలకు చెరి అయిదురూపాయీలిచ్చి భోజనము చేయుచుంటిమి. మెట్కాఫుగారి శిఫారసుమూలమున Miss Haddon కు గణితము నేర్పి F. A. ప్యాసు చేయించుటకు ఆమె కుపాధ్యాయునిగా కుదిరితిని. Halketts Gardens కు ప్రతి సాయంత్రము వెళ్ళి ఒక గంట ఆమెకు చదువు చెప్పినందుకు నెలకు రు 15 లు యిచ్చేవారు. ఈవిధముగా నేను సీనియర్ బి. యే. క్లాసులో నెలకు రు 32 లు నా స్కాలర్షిప్పుతో కూడా కలపి, సంపాదించుకొనేవాడను. దీనిలోనుండి నెలకు స్కూలుజీతము రు 4 లు, భోజనమునకు రు 10 లు పోగా యింకను రు 18 లు, మా బట్టలకు పుస్తకములకు ఖర్చుపెట్టుకొనుటకు చాలినంత ద్రవ్య ముండేది. మా అమ్మమాత్రము లేకపోయినది గదా యని మిక్కిలి ఖేదపడుచుండెడివాడను.

ఇట్లుండగా 1884 వ సంవత్సరము జూనుమాసములో ఒక రోజుమధ్యాహ్నము రెండు గంటలకు మా పెత్తండ్రి గారి అల్లుడైన గోవిందరాజుల భవనాశరావుగారి యింటివద్ద నుండి నన్ను తక్షణము ఒకసారి రావలసినదని కబురు వచ్చినది. అవి వేసంగిసెలవుదినము లగుటచే, నేను ఒక్కడనే కొట్టులో నుంటిని. మా నాన్నగారు తాలూకా కచేరికి వెళ్ళియుండిరి. నేను తలుపు తాళము వేసికొని వారి యింటికి వెళ్లగా నా

భార్యయును, పుట్టిన పిల్లవాడునుకూడ చనిపోయిరని మా పెత్తండ్రి భార్యయును, ఆమె కుమార్తెయును చెప్పినారు. అకస్మాత్తుగా నా కీవిషయ మెరిగించుటచేత నేను నిర్ఘాంత పడి యేమియు మాటరాక యూరుకొన్నాను. కంట తడి పెట్టలేదు. కొంతసేపటికి నన్ను స్నానము చేయవలసినదని లేవదీసినారు. ఇంతలో మా పెత్తండ్రిగారు మా నాన్న గారిని కలుసుకొని యీ దుఃఖవార్త తెలియచేసి, అక్కడకు తీసికొనివచ్చి, ఆయననుకూడా స్నానము చేయించి, మా కొట్టుకు మమ్ముల నా సాయంత్రమే పంపివేసినారు. నేను, మా నాన్నగారును, చెట్టుమీద పక్షులవలె, పూటకూళ్ల యింట్లోనే భోజనము చేయుచు, నెలదినములు గడపు చుండగా, నా మేనమామయు, పిల్ల నిచ్చిన మామగారును, తన దుఃఖమును దిగమ్రింగి, నాయెడల గల ప్రేమచేత వచ్చి నాచేత కర్మ యథావిధిగా జరిగించి, నన్ను శీఘ్రంగా తిరిగి వివాహము చేసికొనవలసినదని చెప్పి వెళ్ళినారు. ఆ రోజు లలో మా పెత్తండ్రిగారి కుటుంబమువా రెవరును రాక తరు వాత నా వివాహము విషయమై ప్రయత్నించుచున్నామని మా పెత్తండ్రిగారి భార్యవచ్చి చెప్పినది. మాకు ఆడదిక్కు లేక పోవుట, నాకు వైరాగ్యము హెచ్చుచుండుట మానాన్నగారు కనిపెట్టి మనస్సు బేజారై పోయి మంచమెక్కెను. ఆయనకు చేసేవారు మెవరును లేకపోవుటచే నేనాయనను ఆసుపత్రిలో పెట్టి కావలసిన సొమ్ము ఖర్చు పెట్టెదనని యెంత చెప్పినను

యిన్నాళ్లు బ్రతికి, ఆసుపత్రిలో రోగుల అరుపులు పెడబొబ్బల మధ్యను చావవలసి వచ్చుచున్న దనిన్ని నేను యేపిల్లనో తక్షణము వివాహము చేసికొన్నయెడల నాయత్తవారు నా కొలకు తనకు సమస్త ఉపచారములుచేసెదరనిన్ని నేను తాను చెప్పినప్రకారము వివాహము చేసికోనియెడల తానుదుఃఖముతో ప్రాణము విడచెదననిన్ని, నా జీవితకాల మంతయు నేను పశ్చాత్తాపపడుదుననిన్ని, మిక్కిలి జాలివాక్యములతో ప్రార్థేయపడెను. నేను మొండిపట్టు పట్టి, ఆయన జీవించక పోయినయెడల, నే నెవరిని సంరక్షించనవసరము లేనందున, పక్షివలె స్వతంత్రముగా కాశీరామేశ్వరములలో కాలము గడిపెదననిన్ని చెప్పివేసితిని. ఆయన రుగ్మత హెచ్చుటకు యిదియు నొక కారణ మగుటచే, ధార్వాడ వెంకటరావు పంతులుగారును, నా స్నేహితుడు పప్పు వెంకటరామయ్య తల్లి శేషమ్మగారును, మరికొందరును, నన్ను బలవంతపెట్టిరి. మా కుటుంబగౌరవమును బాగుగా యెరిగిన వాడ్రేవు పాపమ్మజమీందారిణీగారు, తమ మేనమామ ధరణిప్రగడ రామన్నగారి కొమార్తెను యిచ్చి వివాహము చేసెదననిన్ని నా తండ్రిగారికి యెట్టిలోపములు లేకుండ సమస్త ఉపచారములు చేయించెదననిన్ని నన్ను ఒప్పించి, మమ్మును నిద్దరిని తీసికొనివెళ్ళి, ఆమెయే వివాహము జరిగించెను. నా భార్య కప్పటికి యెనిమిది సంవత్సరములు. నాకు 18 సంవత్సరములు వెళ్ళి 19 వ సంవత్సరము జరుగుచుండెను. నా తండ్రిగారికి

నా అత్తమామలు మెంతయో ఉపచారము చేసిరి. నేను చాలాసొమ్ము ఖర్చుపెట్టి మందు లిప్పించితిని. కాని కార్యము లేకపోయెను. తుదకు 1884 వ సంవత్సరము నవంబరుమాసములో కార్తీకబహుళ షష్ఠిరోజున మా తండ్రిగారు హరి సంకీర్తనము చేయుచు పరమపదించిరి. నేను ఆయనమాట దాటకుండ వివాహముచేసికొనినందుకు నన్ను దీవించిరి. తన తల్లిదండ్రులకంటె నెక్కువుగా నా అత్తమామలు ఉపచారము చేసినందుకు నే నెల్లప్పుడు కృతజ్ఞుడనై యుండుమని కోరినారు. నాకు నా అత్తవారుతప్ప నన్నాదరించినవారే లేరుగనుక వారియెడల నేను జీవించునంతవఱకును భక్తివిశ్వాసము లుండకపోవు. ఇప్పటికిని, ఆ కుటుంబము వారుతప్ప, నా యనువారు నాకు లేరని చెప్పవలసినదే. దూరపుజ్ఞాతు లెందరున్నా లాభ మేమి? కష్టకాలమున కక్కరకువచ్చినవారే తనవాండ్రు. తక్కినబంధువు లందరు సుఖపరిచితులుగా నెంచవలసినదే. మా తండ్రిగారు చనిపోయినరాత్రి పట్టిన గాఢనిద్దుర నేటివరకు నే నెన్నడు ననుభవించలేదు. దీనికి కారణము హృదయము కొయ్యబారి నాకు ప్రపంచములో మిగిలిన గొలుసుకొంకి నేటితో విడిపోయినదనిన్ని, నూతనముగా వచ్చిన యీ పసిపిల్ల భార్యయం దెట్టి ప్రేమయు జనించక పోవుటచే, నేను సంపూర్ణస్వాతంత్ర్యముతో, యెట్టి గుదికర్రయులేక, యిష్టమువచ్చినచోటికి వెళ్ళిపోవచ్చుననిన్ని తోచి ప్రశాంతమైన మనశ్శాంతి యొకటి కలిగినది. ప్రొద్దున

7 గంటలకు నా స్నేహితుడు పప్పు వేంకటరామయ్య నన్ను లేపి, దహనసంస్కారములు మొదలగువానికి కొంతసొమ్ము తెచ్చి కావలసినపను లన్నియు జరిపించినాడు. నా స్నేహితులలో యితనే ఆ కాలములో ముఖ్యుడు. ఈయనతల్లిని చూస్తే మా అమ్మను చూచినట్లుండి ఏ రింటి కదివరకు 1883, 84 సంవత్సరములలో తరుచుగా వెళ్లేవాడను. ఆ యలవాటుచేత, యీయన తండ్రి చనిపోయినతరువాత ఆమె దుఃఖములో నున్నను, నేను వెళ్లి చూచుచుండేవాడను. ఇతని యాదరణను నే నెన్నిటికిని మరువజాలను. ఇతను 1889 సంవత్సరములో, గోదావరిలో యీదుచూ, అకాల మృత్యువువాత పడిపోయినట్లు నాకు చెన్నపట్టణములో నున్నపుడు తెలిసి, నా కెక్కడలేని దుఃఖము వచ్చి, నాలుగుదినములు అన్నహితవుకూడ పోయినది.

అధ్యాయము ౪

చెన్నపట్టణములో అధ్యాపకత్వము
1885–1888

పూర్వము నలువదిసంవత్సరముల క్రిందట, బి. యే పరీక్ష మదరాసులోనే జరుపుచుండిరి. పప్పు వెంకటరామయ్య గారు, యఫ్ యే పరీక్ష ప్యాసుకాగల ననే ధైర్యముతో, తాను

మద్రాసు యింజనీరింగు కాలేజీలో చేరెదనని, నాతో కూడ 1884 సం॥ డిసెంబరు నెలలో కాకినాడలో మా మేనమామ లయింటికి వచ్చి, హిమాలయా స్టీమరుమీద చెన్నపట్టణము, మూడవరోజు యుదయమునకు, మేముభయులము చేరితిమి. నేను పందిరి వీరభద్రయ్యగారి యొద్ద ముప్పదిరూపాయీలు బదులు తీసికొని చెన్నపట్టణము వచ్చితిని. అంతకుమునుపే, నా సహాధ్యాయులు, చిత్రపు వెంకటచలంగారు, చెరుకుమిల్లి వెంకటరామయ్యగారు, కస్తూరి మాణిక్యారావుగారు, అగస్త్య కృష్ణస్వామినాయుడుగారు, కొల్లా వెంకటరామయ్యగారు మైలాపూరులో, బారిస్టరు మిచ్చెల్ గుమస్తాగారైన తోలేటి కేశవరామయ్యగారి యింటియొద్ద ఒక పాపెమ్మను వంట కత్తెగా పెట్టుకొని భోజనము చేయుచున్నారు. మేమును అక్కడనే బసచేసినాము. 1885 సంవత్సరము జనేవరి మొదటి వారములో మా బి.యే. పరీక్షలు జరిగినవి. పరీక్షలు కాగానే చిత్రపు వెంకటాచలంగారు, బి. యల్. పరీక్షకు చదువు కొనుటకు నిలచిపోయిరి. నేను తప్ప తక్కినవారందరు తిరిగి వెళ్లిపోయిరి. నా ఒక్క పొట్టకు చెన్నపట్టణములో జీవనాధారము కలుగచేసి కొనలేనా యనియు, నా కెవ రును పోషింపబడుటకు దగ్గరబంధువులు లేరుగదా యనియు, నేను యెక్కడనుంటే యేమనియు మూర్ఖపు పట్టుదలతో, నా స్నేహితు లెంత బ్రతిమాలినను దేశమునకు రాక నిరాకరించితిని.

చిత్రపు వెంకటాచలంగారును, నేనున్ను, తిరువల్లిక్కే ణిలో, పార్థసారథి కోవెలయొద్దనున్న కోమటి బంగాళాయను దానిలో, మేడమీద ఒకకొట్టును అద్దెకు తీసికొంటిమి. ఆయన బి.యల్., క్లాసులో చేరినాడు. నేను యే కచేరీలోనో పాఠశా లలోనో ఉద్యోగము సంపాదించుకొనుటకు ప్రయత్నించితిని. నా చేతిలో డబ్బు అయిపోవు చుండుటచేత, అప్పుడు రివిన్యూ బోర్డులో నున్న వల్లూరి జగన్నాధరావు పంతులుగారిని చూడగా, తనకు విజయనగరములో డిప్యూటీ కలెక్టరుపని యైనది గనుక తాను వెళ్లిపోవుచున్నాననిన్ని తానేమియు చేయలేననియు స్పష్టముగా చెప్పివేసినారు. తరువాత స్మాలు కాజు కోర్టుజడ్జీగారైన పరిగి శ్రీనివాసరావు పంతులుగారిని చూడగా నాకు అరవము రాదుగనుక, యే ఆఫీసులోను చేర్చు కొనరని చెప్పిరి. పచ్చియప్ప కాలేజిదగ్గరనున్న గోవిందప్ప నాయకర్ స్కూలులో, ఆంధ్రపండిత పదవి ఖాళీగా నున్నదని విని, నేనుపోయి హెడ్డుమాస్టరుగారిని చూచి నెలకు యిరు వది రూపాయిల జీతమునకే యుందునని చెప్పితిని. నేను బి.యే. పరీక్ష ప్యాసుకావచ్చుననియు, నా కాచిన్నపనియిచ్చి ఒకసంవత్సరము జామీనుబాండు తీసికొనుట న్యాయము కాదనియు, ఆ చిన్నపనికూడ నాకిచ్చుటకు నిరాకరించెను. అటుతరువాత, మౌంటురోడ్డుమీద, షాపులవారిని చూచు కొనుచు పోవుచుండగా కొందరు యువకులు బిలబిలలాడుచు, నీలు శిలావిగ్రహమునకు సమీపమున నున్న ఒక మేడలోనుండి

బయటకు వచ్చుచుండిరి. అక్కడ ఫారాయిచ్చుచున్న ఒక పోలీసు కాన్స్టేబలును, యిది యేమని యడుగగా, కొద్ది అవవ తెలుగుతో అక్కడ డబ్బిచ్చి, అధ్యాపకత్వమును బోధించెద రని చెప్పగలిగెను. నేను చిన్ననాటనుండియు, విద్యనేర్పి డబ్బు కొంచముగా సంపాదించ నేర్చుకొనుటకు అలవాటుపడినవాడ నైనందున, నేను సంతోషించి లోనికివెళ్లి అక్కడికా న్ను దర్శించితిని. నా స్థితిని, ఆయనకు యింగ్లీషులో మనవిచేయుగా నా యందు దయకలిగి, హెడ్డుమాస్టరుగారగు జార్జిడంకను గారి వద్దకు తీసికొనిపోయినాడు. ఆయనకూడ, మీసకట్టు రాని, సుమారు 19 సంవత్సముల చిన్నవాడనగు నన్నుచూచి, తమాషాకు, యే డిపార్టుమెంటులో చేరుటకు నాకిష్టమున్న దని అడిగినాడు. ఆ కాలములో, అందరు బి. యేలు చేరుట కిష్టపడుచున్న రివిన్యూ డిపార్టుమెంటని నే ననగానే, ఆత డుగ్రుడై తానేమియు సహాయము చేయుననియు, విద్యా శాఖలో నెప్పటికిని ఉండుటకు యిష్టపడిన యెడల, అక్కడకు రావచ్చుననియు చెప్పి పంపివేసెను. నా తెలివితక్కువ తన మునకు నొచ్చుకొని, మరుచటిదినము, ఆయనకు క్షమాపణ మొనర్చి మెడికల్ సర్టిఫికెట్టుకొరకు రాయపేట సర్జనుగారికి ఉత్తరము తీసికొని, ఆ సర్టిఫికెట్టుతో జార్జిడంకన్‌గారి నార్మల్ స్కూలులో ప్రవేశించినాను. ఇంకను బి. యే. పరీక్షాఫలిత ములు రాలేదుగనుక నాకు నెలకు రు 12 ల స్కాలర్షిప్పుమా త్రమే యిచ్చిరి. తెలుగుదేశములో యే స్కూలు మేనేజరు

గారు శిఫారసుచేసినను, యీ పైపు బి. యే లకు నెలకు రు 20 లు యిచ్చే నిర్ణయము. కాని, యిక్కడ ట్రెయినింగైన తరువాత, నేను దేశమునకు పోకుండా అక్కడనే యుండవలెనని యున్న దిగనుక, అట్టిసిఫారసును నేను కోరలేదు. ప్రయివేటు విద్యార్థి గానే రు 14½ ల స్కాలరుషిప్పు తీసుకొని బి. యే ప్యాసైనను, అక్కడుండుటకు నిశ్చయించితిని. ఒకసారి ఆనార్మల్ స్కూలు తెలుగుపండితుడు బ॥ శీతారామాచార్యులుగారు ఒకనెల శలవు పుచ్చుకొన్నపుడు, ఆయనపనులు నేనే నిర్వహించితిని. అక్కడి తెలుగుబాలురు, నా బోధనకు మిక్కిలి మెచ్చుకొనేవారు. ఇతరవిషయములను నేర్పునప్పుడు కూడ జార్జి డంకన్ గారు, నా దగ్గరయుండి, నా విద్యాబోధన సామర్థ్యమునకు సంతోషించి, నాకిది యెట్లు పట్టుపడినదని ప్రశ్నించినారు. నేను చిన్నతనమునుండి క్రిందిక్లాసులలోని పిల్లలకు బోధచేయుచు, తుదకు హాడన్ దొరసానిగారిని యఫ్. యే. ప్యాసుచేయించితినని చెప్పగానే, నామీద అమిత దయకలిగి నేను బి. యే. పరీక్ష ప్యాసైనదినమున, అందరు అధ్యాపకులను, విద్యార్థులను స్కూలుహాలులో సమావేశపరచి, నన్నుబరిపెద్దగాను (Monitor) విద్యార్థులమీద సూపరింటెండెంటుగాను యేర్పరచెను. నేను 15 బి. యేలు, 5 యఫ్. యేలు, 50 మెట్రికిల్యులేట్లమీద Monitor పదవిని చెలాయించుచు, వారు పిల్లలకు విద్యాబోధన నెట్లు చేయుచున్నారో కనుగొనుటయే నాపనిగా యేర్పడినది. వారిలో

బందరు హైస్కూలు హెడ్డుమాస్టరుగానుండిన S. Muthu అయ్యరుగారును, గుంటూరు హైస్కూలు హెడ్డుమాస్టరు A.M. Sunderasiva గారును ఉండిరి. వారిద్దరు కొద్ది సంవత్సరములక్రిందనే చనిపోయిరి.

నేను స్కూలులోచేరిన మూడుమాసములకే. డంకన్ గారికి ఖాయిలా ప్రవేశించి, యింగ్లాండుకు పోవుచు త్రోవలో శింహళద్వీపములోనే ప్రాణములు విడచిరి. అందరును నా యండపోయినదని నన్ను ఓదార్చవచ్చినవారే, నా దురదృష్టదేవత నాకూడానేయుండి నన్ను వదలదాయెను. డంకన్ గారు జీవించియున్నయెడల, యీరోజువరకు విద్యాశాఖలోనే యుండియుందును. నాకు నెలకు వచ్చే రు 14½ జీతములో, పూటకూళ్లమ్మకు రు 7-0-0 గదియద్దె రు 1-0-0 చాకలి మంగలి రు 1-0-0 బట్టలు రు 2-0-0, దీపముచమురు 0-8-0, పోగా మిగిలినది యితర బీదవిద్యార్థుల కిచ్చుచుంటిని. పాఠశాలకు రెండుమైళ్లదూరము నడచి వేళ్లేవాడను. ఎప్పుడైనను నలుగురు విద్యార్థులతో కలసి జట్కామీద 0-1-0 యిచ్చి యెండలలో వెళ్ళేవాడను. అందరము కలసి సాయంత్రము నడచి వచ్చేవారము. ఒక్కదినమునను ఆలస్యముగా వెళ్ళలేదనియు, ఒక్కరోజుఅయినను నాగా లేదనియు, సంవత్సరాంతమున నాకు Wordsworth's works కాలేజి యధికారులు బహుమతి నొసంగిరి. నాసహాధ్యాయి గుంటూరు కాపరస్తుడు, చెన్నకృష్ణమ్మగారిగుండా, నాకు 1885 సంవత్సరములోనే

రెంటాల వేంకటసుబ్బారావుగారు పరిచితులైరి. ఆ సంవత్స రములోనే యీయన హైకోర్టులో వకీలువృత్తియందసహ్యాత కలిగి, రసాయన శాస్త్రము పదార్థ విజ్ఞాన శాస్త్రము, మొదలగు Made Easy series ను ప్రచురపఱచుచుండిరి. నేను స్కూలుకు పోవుటకు కావలసిన అత్యవసరములగు దుస్తులను కొనుక్కొని, అవి మాసిపోవునను భయముతో యింటికి రాగానే వానిని భద్రపరచి, రాజమహేంద్రవరమునుండి పట్టుకొనివచ్చిన చినుగుచొక్కాలను బట్టలను కట్టుకొని, యెవరైనను చూచి పోవుదురని సిగ్గుచేత నాగదిలోనుండి బయటకు వెళ్ళేవాడనుకాను. బి.యల్.క్లాసులలో చదువుచున్న జయంతి రామయ్యపంతులుగారు, దురిశేటి శేషగిరిరావు పంతులు గారు, చిత్రపు వేంకటాచలం పంతులుగారు, బళ్లేపల్లి సూర్య నారాయణశాస్త్రీగారు మొదలగు స్నేహితులు క్లబ్బులకును, మీటింగులకును వెళ్ళేవారు. నేను మాత్రము కట్టుకొనుటకు తగిన దుస్తులులేక బయటకు వచ్చేవాడను కాను. 1885 వ సంవత్సర మంతయు యిట్లు అతిదారిద్ర్యము ననుభవించు చున్నను, బీద విద్యార్థులకు నాశక్తికొలది సహాయము చేయుచు, గొడుగు, చెప్పులు కొనకుండానే కాలము గడపితిని.

జార్జి డంకన్‌గారు చనిపోగానే, సాధుశేషయ్యగారు హెడ్డుమాస్టరుగా వచ్చిరి. వీరు మిక్కిలి శాంతస్వభావులు. నా యోగక్షేమములనుగురించి, మా మామగారు వ్రాసియ

మంటె, మా రాజమండ్రి ప్రొఫెసర్లు సుందరరావు, నాగోజి రావుగార్లు తమస్నేహితులైన యీ సాధు శేషయ్యగారికి వ్రాసి సమాచారములు తెప్పించుకొనుచుండిరి. నాకు మాత్రము, బంధువు లెవరియందును దయ దాక్షిణ్యములు లేక పోయెను. గుండె రాయిచేసుకొంటిని. విద్యార్జన యాలోచన తప్ప, నామనస్సునకేమియు యెక్కలేదు. నూతనముగా చేసి కొన్న భార్యయెడల ప్రేమ జనించదుకదా! నాకు తిరువలి క్కేణియే స్వగ్రామము. నేనక్కడనే పుట్టినట్లెంచుకొని, అర వము చదువుట, వ్రాయుట, మాట్లాడుట నేర్చుకొంటిని. ముత్తు అయ్యరుగారు, నాకు అరవమును, నేను ఆయనకు తెలుగును నేర్పునట్లు యేర్పాట్లు చేసికొంటిమి. 1885 వ సం॥ రం డిశెంబరు నెలలో యిద్దరు స్కూలు యిన్స్పెక్టర్లు బిక్కిల్, ఫౌలర్ గార్లు మా విద్యార్థులనందరిని, అధ్యాప కత్వములో పరీక్షించిరి. అందరికంటెను నాకే యెక్కువ మార్కులు వచ్చినవి. Chambers' Encyclopœdia బహు మతి చేసినారు. నాతరువాత A. M. Sundarasiva గారికి యెక్కువ మార్కులు వచ్చినవి. మమ్ముల నిద్దరిని, అప్పుడు Director of Public Instruction గా నున్న గ్రిగ్గుగారికి సాధు శేషయ్యగారు శిఫారసు చేయగా, అప్పటికి నార్మల్ స్కూలుగా నున్నదానిని టీచర్సు కాలేజిగా మార్చి, మమ్ముల లను ఆయన, లెక్చెరెర్లుగా యేర్పరచెను. నెలకు యేబదిరూపా యలజీతము. సాధు శేషయ్యగారు నన్ను కాకినాడ కాలేజిలో

రు 80 లు జీతముమీాద పంపవలెనని చూచెనుగాని, నేను నిరాకరించితిని. నేను Telugu Mathematics Trained graduate ను అగుటచే, చెన్నపట్టణము యేకాలేజిలోగాని చేర్చుకొనుట కెట్టి యభ్యంతరముండదు. ఇంతలోఁ సాధు శేషయ్యగారు బదిలీకాబడి, నూతనముగా యింగ్లాండునుండి మాకాలేజి ప్రిన్సిపాలుగా స్టోనుదొరగారు వచ్చిరి. నేనుకూడా లాక్లాసులో ప్రవేశించవచ్చునా యని ఆయనను ధైర్యము చేసి యడిగితిని. ఇంగ్లాండులో, యే పెద్దమనిషి యేయుద్యోగములో నున్నను, తన కిష్టమైన లెక్చెర్లు వినవచ్చుననిన్ని అంతమాత్రముచేత ఉద్యోగభంగ ముండదనియు చెప్పుటచే, నేను 1886 సంవత్సరములో లాక్లాసులో చేరితిని. జార్జిడంకణ్‌గారున్నయెడల, ఆయన యిట్టిపనికి యెన్నడును ఒప్పుకొని యుండకపోవును. నాజీతములో నుండి పందిరి వీరభద్రయ్యగారి అప్పు తీర్చివేయుటయే గాక, నేను రాజమహేంద్రవరము కాలేజిలో నున్నపుడు తీసికొన్న స్కాలర్షిప్పంతయు, నెలకు రు 10 లు చొప్పున, మెట్కాఫుదొరగారికి, బీదవిద్యార్థుల యుపయోగము నిమిత్తము, మణియార్డరు ద్వారా పంపివేయుచుంటిని. బీదవిద్యార్థుల ఫండుకు సరిగా, న్యాయముగా యిచ్చినది నేనొక్కడనే యని ఆయన మెచ్చుకొని నాకుత్తరములు వ్రాయుచుండేవారు. నేనెల్లపుడు ఆయనకు కృతజ్ఞుడను. తన కాలేజిలో, నాకంటె సన్మార్గప్రవర్తనుడు గాని, ఇంగ్లీషులెక్కలలో యప్.యే. పరీక్ష ప్యాసుచేయించగల సమ

ర్థుడును లేడని, అవివాహితగా నుండిన Haddon దొరసానికి శిపారసుచేసి, నాస్కాలర్షిప్పుతో పాటు, నెలకు రు 15 లు, బి. యే. క్లాసులో జీతమిప్పించెను. కాలేజిలైబ్రేరి తాళముల నా చేతికిచ్చి, రాత్రిళ్లు రాఘవయ్యగారి కొట్లలో బదులు, కాలేజిలైబ్రేరిలోనే పండుకొనుమని సలహాయిచ్చినాడు. నాకు నాల్గవఫారమునుండి, ఆంగ్లేయ యుపన్యాసము నేర్పి, పైక్లాసులలోనా Composition మెచ్చుకొని, నాకు ఉత్సాహ జనకమైన వాక్యములు పలికేవాడు, తుదకు, బి. యే. పరీక్షలలో నాకు Optics and Astronomy లో వచ్చినమార్కులు తెప్పించి, నాకు Maximum రాబడినదని వ్రాసినాడు. ఈ గ్రంథములే, ఆయన, నాకును, చిత్రపు వెంకటచలంగారికిని, మూడురాత్రిళ్లు తన బంగాళాలో నేర్పెను. అట్టివానిని నా జీవితకాలములో మరచుటెట్లు?—సార్లీ శ్రీనివాసరావుగారు, మొదట నా బీదతనమును గురించి, ఆయనతో చెప్పి మెట్రిక్కులేషన్ ప్యాసైన తరువాతకూడ, కాలేజి వదిలే వరకు Free scholorship యిప్పించెను. వీరినిన్ని, మాకు యిల్లు అద్దెలేకుండా యిచ్చిన ధార్వాడ వెంకటరావు పంతులు గారినిన్ని యీ బొందిలో ప్రాణమున్నంతవరకు మరువ జాలను.

ఆదినములలో, సముద్రతీరమందునున్న ఉత్తరసర్కారులకును, మదార్సుకును రైలుమార్గము లేదు. కాబట్టి మనదేశపు తెలుగువారు మిక్కిలి అరుదు. ఆంధ్రవకీళ్లలో తల్లాప్రగడ

సుబ్బారావుగారు, తుమ్మలపల్లి రామారావుగారు, రెంటాల వెంకటసుబ్బారావుగార్లు ముఖ్యులు. మొదటివారు గొప్ప ప్రతిభాశాలురు: స్టాట్యూటరీ శివిలుసర్వీసులో మొదటివాడైనను, శాసనసభలో నుంటూ మిక్కిలి పలుకుబడిగల రెండవ ఆయన కుమారునికి కలెక్టరు ఉద్యోగము అన్యాయముగా యీయబడినది. మూడవవారు, నావలెనే, స్వకాయకష్టముమీదనే యాధారపడి, తాను చెన్నూరు కరణము కొమారుడైనను స్వతంత్రజీవనమును సంపాదించుకొనవలెనని, కాలికట్టు చర్చి అఫుస్కార్లిండు, గుంటూరు కాలేజీలలో ఉపాధ్యాయ పదవుల యందుండి, లా కాలేజిలో చేరి, బి.యల్. పరీక్ష ప్యాసై హైకోర్టు పట్టాపుచ్చుకొని, అడ్వకేటు జనరల్ షెప్పర్డుగారి వద్ద పనినేర్చుకొని, ఒకసంవత్సరము మాత్రము ప్రాక్టీసుచేసి, న్యాయవాదవృత్తి దానివలన కలుగు వరుంబడికిని అసంతృప్తి అసహ్యముకలిగి, స్కూలుపుస్తకములు Made Easy series వ్రాసి అధికధనమును సంపాదించ గలుగుచుండిరి. షెప్పర్డు గారు, ఆయనను ప్రాక్టీసు విడువవలదనియు, హైకోర్టు జడ్జీపదవి ఆయన ప్రతిభావంతుడగుటచే తప్పక లభించుననియు యెంత బోధించినను, హైకోర్టుజడ్జీకంటె, తానెక్కువ సులభముగ, యెక్కువధనమును సంపాదించుకొనగలననియు, తనగౌరవము హెచ్చుగా నుండునుగాని తగ్గదనియు జవాబు చెప్పుచుండెను. తరువాత షెప్పర్డుగారు హైకోర్టుజడ్జీగానుండి, వీరిద్దరికిని అన్యోన్యస్నేహ మెక్కుడుగనుండుటచే తిరిగి ప్రాక్టీసుచేయించి

తనప్రక్కను కూర్చొనునట్లు చేసెదనని యెంతచెప్పినను, తన స్వాతంత్ర్యమును అట్టి పదవులకు వదలనేరనని స్పష్టముగా చెప్పివేసెను.

మా లాక్లాసులు, బుధవారము సాయంత్రము 1 గంటయు, శనివారము ప్రొద్దున రెండుఘంటలును మాత్రము పెట్టేవారు. నా కాలేజి ఉద్యోగమునకు భంగములేకుండా, ప్రెసిడెన్సి కాలేజిలో నుంచిన యీ లా క్లాసులకు సరిగా హాజరు కాగలిగియుంటిని. నేను మంచిదుస్తులు, కొనుక్కొంటిని జట్కామీద కాలేజికి వెళ్ళి, అధ్యాపకవిద్యార్థులమీద కర్రపెత్తనము చేయుచు వారు పాఠములు చెప్పుచుండు సమయములలో నేను సలహాల నిచ్చుచుండుటయే నా విధాయకకృత్యము. ప్రతిసాయంత్రము, కాలేజీలో, మాప్రిన్సిపాలుగారు మొదలైన వారితో క్రికట్టుఆడి, యింటికి నడచియే వచ్చేవాడను. నాకు మధ్యాహ్నము నా వంటమనిషి, సూరం సుబ్బయ్య ఫలహారము తీసుకొని వచ్చేవాడు. ఇతనికి మొదట నెలకు రు 6లును, తరువాత రు 8లును జీతమిచ్చేవాడను, ఇతను నా ఒక్కనికే గాక, కోమటి బంగాళాలో చదువుకొను నా తెలుగు స్నేహితులకు కూడా కలపి వంటచేసి చాలాసొమ్ము గడించేవాడు. ఇతనికి ఒక ముండకూడా యుండేది. భార్యను నెల్లూరుదగ్గర ఒక కుగ్రామములో వదలివేసి, తానొక్కడే చెన్నపట్టణములో యుండేవాడు, వీరు తుమ్మగుంట ద్రావిళ్లు. కొద్దిసంవత్సరముల క్రిందటనే, బందరువచ్చి, కొంత జమాబంది యీ

వైపులను తనపూర్వపరిచితులనుండి చేసికొని వెళ్లెనుకాని, మిక్కిలి వృద్ధుడగుటచేత చనిపోయి యుండవచ్చును.

1886 వ సంవత్సరములో చిత్రపు వేంకటాచలంగారును బళ్లేపల్లి సూర్యనారాయణాశాస్త్రిగారును, సీనియర్ బి.యల్. క్లాసులో చదివి 1887 వ సంవత్సరము జనేవరిలో బి.యల్. పరీక్షకువెళ్లిరి. మా వెంకటచలం ప్యాసుకాక పోవుటచే నాతో పాటు 1887 వ సంవత్సరములో తిరిగి పరీక్షకు వెళ్లి ప్యాసైనాడు. నేను 1887వ సంవత్సరము మార్చి నెలలోసీనియర్ బి.యల్. క్లాసులో చదువుచు, క్రొత్తగా యల్. టి. (Licentiate of Teaching) అను డిగ్రీని విశ్వవిద్యాలయము వారేర్పరుచుటచే దానికి, మాస్టోనుదొరగారి ప్రోద్బలముచే నేను వెళ్లవలసివచ్చినది. నేను ప్యాసైతినికాని, మాకు గౌనులు మొదలైనవి ఆ సంవత్సరములో యేర్పాటు కాకపోవుటచే, 1888 వ సంవత్సరము మార్చి కాన్వొకేషనులో, బి. యల్. డిగ్రితో పాటు యల్. టి. డిగ్రినికూడ తీసికొంటిని. ఈ మొదటి బాచీలో, నాతో వెళ్లి ప్యాసైనవారు ప్రెసిడెన్సి కాలేజి ప్రొఫెసరు, పి. సుబ్రహ్మణ్య అయ్యరుగారు, పచ్చియప్ప కాలేజి ప్రొఫెసరు, టి. ఆర్. రామనాధయ్యరుగారు, వీరిద్దరు కాలము చేసినారు.

1887 సం॥ జనేవరిలో జరుగు బి. యే పరీక్షకు, నా స్నేహితులలో నొకడగు అడవికొలను కనకరాజుగారు చెన్నపట్టణము వచ్చినారు. ఆయన కప్పటికి అయిదుగురు తమ్ములు వీరిది బహుబీదకుటుంబము. బ్రతికి చెడ్డవారు, కొల్లేరులోని

అడవికొలను అగ్రహారీకులు. నా జీతములో, నా ఖర్చులుపోను ప్రతినెలయు కొంత మిగులుచుండుట బట్టి, యీ మిగిలినది వృథాగా ఖర్చు అగుచుండునేమో యని భయపడి, ఆయనను లా క్లాసులో చేరవలసినదని ప్రోత్సాహపరచి చేర్పించితిని. అతనిభార్యాకూడా కాపురమునకు వచ్చుటవలన, ఒకొ్కక శెషనులో కుటుంబముతో చెన్నపట్టణములోనుండుట తటస్థ పడినపుడు, నాజీతములో ముప్పదిరూపాయీ లాయనకిచ్చి నేను యిరువది రూపాయీలతోనే కాలము గడుపుచుంటిని. శెలవులలో ఆయన యూరికి వెళ్లినపుడు నాకు డబ్బు మిగులు చుండునుగాన, మా యిద్దరికిని లా క్లాసు జీతములు సులభము గానే నీయగలిగియుంటిని. ఒకప్పుడు నాదగ్గర చాలినంతసొమ్ము లేకపోయినయెడల, మా రెంటాల వెంకటసుబ్బారావుగారు నే నడుగగానే బదులిచ్చేవారు. నేను నాజీతములోనుండి త్వరగా తీర్చివేసేవాడను. మా కనకరాజును ప్లీడరీప్యాసు చేయించినయెడల, అతని మూలమున అతని తమ్ములందరు వృద్ధిలోకి వచ్చెదరను కుతూహలముతో యీ సహాయము చేయుటకు కారణమైనది. ఇదిగాక, నేను బీద విద్యార్థుల కష్ట ములను గుర్తెరింగిన వాడనుగాన నా సంపాదన బీద విద్యా ర్థులకు, సాధ్యమైనంతవరకు ఉపయోగింపవలెనని నాతలంపు. ఇదిగాక అప్పటికి నేను ఒంటరివాడను. కుటుంబ జంఝాటనము లేదు. విరాగిని—డబ్బు దాచుకొనవలెననే బుద్ధి పొడము లేదు. డబ్బు మిగులుచు కొనుటకు ప్రయత్నించిన

యెడల, ఆ చెన్నపట్టణములో దానిని దుర్వినియోగము చేయుదునేమోయనియు, అనవసర వస్తువులుకొని నిరాడంబర జీవనము పోగొట్టుకొందునేమోయనియు నా భయము. నేను కోవూరు ఆంధ్రగీర్వాణ పీఠమునకు సహాయముచేయుటకు, రాజమండ్రిలోనున్న యితర స్నేహితులతోపాటు యీాయ ననుకూడ కోరియుంటిని. తనకు నలువదేండ్లక్రిందట చేసిన సహాయమునకు బదులు, తాను, అకస్మాత్తుగా 1928 సంవత్సరము, 24 డిశంబరు తారీఖున నా కిష్టమైన ధర్మమును చేయుమని నా చేతికి రు 500 లు యిచ్చినాడు. నే నిచ్చినది ఋణముకాదు. తాను ధర్మదేవతకు ఋణపడినట్లు యెంచిన యెడల, తానే ధర్మము చేసికొనవలెనుగాని నా యుత్కృష్ట దానమునకు యీానాడు ప్రతిఫలముగ దీనిని అంగీకరించ ననియు నాయింటికి వచ్చినవానిని తిరస్కరించి, ఆ సొమ్ము యిచ్చివేయుట భావ్యముకాదని యెంచి, నాకు కోవూరులో నున్న ఖాళీస్థలములో సత్రముకట్టునపుడు, యితనిసొమ్ము అసలీఫాయిదాలతో యితని పేరనే ఒక గది కట్టెదనన్ని యితనికి ఒక దీర్ఘ యుత్తరము వ్రాసినాను.

1887 వ సంవత్సరము వేసంగులలో, మా టీచర్సు కాలేజి సైదాపేటకు టాన్సుఫరుచేసినారు. అచ్చట, అది వరకు మెసీనియరు దొరగారి యాధిపత్యముక్రింద మంచి హైస్కూలుండేది. యీా కాలేజికి ప్రాక్టిసింగు దానిని స్కూలుగా మార్చెదరని వదంతి పుట్టుటచే, సైదాపేటలోని వారం

దరు తమపిల్లలను చెన్నపట్టణము పంపుటకు ప్రయత్నించుచు న్నారనివిని నన్ను వేసంగిశలవులలోకూడా సైదాపేటలో ఉండవలసినదని డైరక్టరుగారు ఆర్డరువేసినారు. సర్. వి. భాష్యమయ్యరుగారి తమ్ముడైన రాఘవాచార్యులుగారి యింటి యెదుట ఒక వైష్ణవుల యింటిలో ఒక భాగమును అద్దెకు తీసుకొని సైదాపేటలో పదిమాసము లుంటిని. పప్పు శేషమ్మగారు, మద్రాసునుండివచ్చి కుండలు మొదలైనవి కావలసిన వస్తువులుకొని, నాకొక సంసారము నేర్పరచినారు. వంట బ్రాహ్మణుడు పట్టణమునుండి తెల్లవారు ఝామున బయలుదేరి వచ్చి సాయంత్రముకూడా నాకు వంటచేసిపెట్టి తానుతిని తిరిగి పట్టణము, ముండకొరకు వెళ్లుచుండేవాడు. నెలకు రు 8 లు జీతము మాత్రము తీసికొని, తన ముండను వదలలేక, దాని కొరకు ప్రతిదినము 12 మైళ్ళు నడిచేవాడు. శనివారము, ఆదివారములలో, పట్టణములో పప్పు శేషమ్మగారి యింటిలోనే యుండేవాడను. అప్పుడు ఆమె కొమారుడు వెంకటరామయ్య బి. యె. ప్యాసై తానుకూడా నాతో యుండవలెనని యింజనీరింగు క్లాసులో చేరక బి.యల్. క్లాసులోనే చేరినాడు. బుధవారము సాయంత్రము లా క్లాసుకు, జట్కామీద సైదాపేటనుండివచ్చి, మరుచటి దినము ప్రొద్దున మెస్మోరుకు నడచివెళ్ళి రైలుమీద సైదాపేటకు తొమ్మిదిగంటలకే వచ్చేవాడను. ఈ విధముగా వేంకటచలం గారిచ్చిన పుస్తకములనే చదువుకొని, బి.యల్. పరీక్షకు 1888 సం॥రం

జనేవరిలో వెళ్ళితిని. ఒక రోజు రాత్రి 10 గంటలకు జట్కా మీద మా పప్పు వెంకటరామయ్య వచ్చి, నేనున్ను మా వేంకటచలముకూడ పరీక్షలో నుత్తీర్ణుల మైతిమని చెప్పినాడు. ఆ సంవత్సరము మార్చి నెలలో కాన్వొకేషన్‌లో, బి. యల్, యల్.టి. డిగ్రీలను రెంటిని ఒక్కసారే తీసికొంటిని. ముందుగా బి.యల్. ప్యాసైనవారితో కూర్చుని, గౌనుహుడ్డు తగిలించు కొని, తరువాత యల్. టి. ప్యాసైన తక్కిన యిద్దరితో కూర్చుని, పూర్వపు గౌనుమీదనే మరి రెండవ గౌనుహుడ్డు వేసికొంటిని. ఏకకాలమందు రెండు డిగ్రీలు తీసికొనుటకు విధానము అదివర కేర్పడి యుండక పోవుటచే యూనివర్సిటీ రిజస్ట్రారు విల్సనుదొరగారు కొంత కష్టించవలసి వచ్చినది.

ఈ 1888 సంవత్సరములోనే పల్లెటూరి గ్రామస్థులకు లాసంగ్రహము అనే పుస్తకమును తయారుచేయుచు, విరివిగా ప్రకటనచేసి రెంటాల వెంకటసుబ్బారావుగారు అమితధనము సంపాదించుటకు మొదలుపెట్టిరి. ఈ పనిలో తనకు సహాయముగా నుండుటకు తన యిద్దరుచెల్లెంద్ర పెనిమిటులను వారి పిల్లలను రప్పించి తన యింటిలోనే యుంచుకొనెను. నాయందు మూడేండ్లనుండియు అత్యంత ప్రేమవాత్సల్యములు కనుపరుచుచున్నవాడగుటచే, నన్ను మిడిల్‌స్కూలుకు ఒక గణితగ్రంథమును వ్రాసిపెట్టవలసినదనియు, రు 1500 లు నాకు పారితోషిక మిచ్చెదననియు, యిన్ని పరీక్షలు ప్యాసై, గవర్నమెంటుక్రింద యేబదిరూపాయీల జీతముమీద నేమి

సంపాదించుకొనగలననియు, చాలాకాలమునకు గాని పెద్ద యుద్యోగము నాకు లభించదనియు నాకు నచ్చచెప్పిరి. అప్పుడు యింగ్లీషు, గణితము, చరిత్ర, యీ మూడింటిలో యమ్. యే. ప్యాసు చేసెదననియు, నాకు నెలకు రు 100 జీతమైనను తత్క్షణము గవర్నమెంటు కాలేజీలలో యిప్పించగలిగిన యెడల యెప్పటికిని విద్యాశాఖలో నుందునని డైరక్టరు గారితో మనవిచేసితిని. ఆయన మద్రాసు, కుంభకోణము, రాజమండ్రికాలేజీలు మాత్రమే గవర్నమెంటుక్రింద నున్న వనియు నాకంటె ముందుగా పది సంవత్సరములక్రింద పనిలో ప్రవేశించిన మల్లాది వెంకటరత్నంగారికి రు 75 లు మాత్రమే జీతము నిచ్చుచున్నారనియు, ఆ జీతమునకు నన్ను డిప్యూటి యిన్స్పెక్టరుగా పంపెదననియు చెప్పగా నేను దాని కంగీకరించక ఉద్యోగమునకు రాజీపెట్టినాను. ప్రవేశించినపుడు, నేను వ్రాసిన బాండుషరతుల ప్రకారము మూడు సంవత్సరములైనను విద్యాశాఖలో పని చేయనందున నేను పుచ్చుకొన్న స్కాలర్షిప్పు మొత్తము రు 170 లు తిరిగి గవర్నమెంటువారికి దాఖలు చేసికొనవలసివచ్చినది.

అధ్యాయము ౫

రెంటాల వేంకటసుబ్బారావుగారితో సాహచర్యము

(1888—1894)

ఆ 1888 వ సంవత్సరము యేప్రియల్ మెయి మాసములలో, సుబ్బారావుగారి సహాయ సలహాలతోనే, Middle School Airthmetic ను తయారుచేసితిని. దాని మొదటి కూర్పు విక్రియము వలననే ఆయనకు పదివేలరూపాయిాలు, ఖర్చులన్నియు పోగా లాభము వచ్చినది. మేమిద్దరము వీణె నేర్చుకొని రైడింగుస్కూలులోగుర్రపుకవాతు నేర్చుకొంటిమి. ఈ సంవత్సరమంతయు మేమిద్దరము యెల్లపుడు కలిసియుండుటచేత స్వతంత్రజీవనమునందు నాకున్న యిష్టమును కనిపెట్టి, ఆయనచేతిలో పుష్కలముగ ధనముండుటచేత, కోటీశ్వరుల మెట్లగుదుమని అనేకప్లానులు వేసివేసి, తుదకు యింగ్లాండు, అమెరికా మొదలగు పాశ్చాత్యదేశములకు యిండియాకు సంబంధించిన అనేకవిధములైన ఫోటోలను కాపీరైటు చేసి పంపించుచున్న యెడల, అవిలక్షలక్రింద ఖర్చుఅగునని నిశ్చయించితిమి. నాకు యీా వర్తకవ్యవహారజ్ఞానమేమియు తెలియదు. సుబ్బారావుగారు నా ధైర్యముచూచి, ఆయనకే ఆశ్చర్యము కలుగుచుండెడిది. ప్లీడరీ వృత్తియందు, ఆయనకు వలెనే నాకును యిష్టములేనందున, తనతోపాటు నన్ను ధనవం

తునిచేయవలె ననేకుతూహలముతో, నన్ను భాగస్వామిగా చేర్చుకొని ఒక గొప్ప ఫోటో కర్మాగారమును యేర్పరచినారు. తిరువల్లిక్కేణిలో శింగరాచారి వీథిలో తాను అద్దెకుంటూ సమీపముననున్న వేంకటేశనాయకు వీథిలో ఒకగృహమును యేడువేలరూపాయీలకు కొని, దానిని పడగొట్టి ఫోటో కర్మాగారమునకు వీలగునట్లు, అనేకరంగుల అద్దముల కిటికీలు మొదలగు వానితో, చాలామార్పులు చేయించినారు. నన్ను బొంబాయికి పంపించి కావలసిన ఫోటోగ్రాఫు పరికరములను Marion and Co., వారివద్ద కొనవలసినదని, నాతో ఒక ఫోటోగ్రాఫరునుకూడా జతయిచ్చి పంపిరి. 1888 సం॥ డిసెంబరు మాసమంతయు, మేము బొంబాయిలో గడపితిమి. అక్కడివర్తకము అయిశ్వర్యము, మాకు మిక్కిలి ఆశ్చర్యము కలుగ చేసినది.

మా కర్మాగారము 13 డిపార్టుమెంటులుగా విడదీయబడి యేబదిమంది పనివాండ్రకు పనికల్పించెను. Sensitising fixing, toning, washing, mounting, burnishing మొదలగు వివిధశాఖలకు ప్రత్యేకగదులు, వాని వానికి తగినట్లు యేర్పరచబడినవి. దినమునకు వేయి ఫోటోలు తయారు కాబడుచు ప్రపంచమంతలో, పెద్దదైన స్కాట్లండులోని (Valentine and Co.,) తప్ప మా కంపెనివంటిది మరియొకటిలేదు. ఇతరులు, యిక్కడ తమ ఫోటోలను తీయించుకొనుట కెట్టియవకాశము నీయదలుచు కొనలేదు. మేము

తయారుచేసినవి ప్రపంచమంతయు కొనవలెననియే మాయుద్దేశము. ముఖ్యముగా డిసెంబరు మాసములో, యిండియాదేశములోని తెల్లదొరలందరు, మా ఫోటోలను, క్రిష్టమసు కార్డులుగా, తమ యింగ్లాండులోని స్నేహితులకు బంధువులకును పంపించుకొనేవారు. అడ్వర్టైజుమెంటు విరివిగా జరుపుటకును, వచ్చిన ఆర్డర్లను సరఫరాచేయుటకును అరడజన్ క్లార్కులెల్లపుడు నుండేవారు. మమ్ముమనుచూచి, యితరులుకూడా, యిట్టిదానిని స్థాపించెదరేమో యని భయపడి, వారు పోటీకిరాకుండా ఒక్కసారిగానే యింగ్లాండునుండి రావలసిన సామగ్రికంతకును ఆర్డర్లు పంపించితిమి. వాటిబేళ్లు స్టీమర్లమీదవచ్చి, ప్రతివారము పడుచుండెడివి—ఈ దేశములోను, అన్యదేశములలోను, అనేకవిధములైన యిండియాకు సంబంధించిన ఫోటోలు Indian beauties, Bride and Bridegroom, Brahmin Dinner మొదలగు మనసాంఘిక సంబంధమైనవి అమ్మగలుగుచుంటిమి. రెండుసంవత్సరములు, యిట్లువ్యవహారము జరుపగా, యింగ్లాండులో తప్ప, యితరదేశములలో మాకు కాపీరైటు లేకపోవుటవలన, అన్ని దేశములలో వీనిని అతిసులభముగ పునర్ముద్రణచేసి యమ్ముచుండుటచే, మా అమ్మకము తగ్గజొచ్చినది. ఇంగ్లాండులో కూడ రహస్యముగ అనేకమంది ఫోటోగ్రాఫర్లు, మా ఫోటోలను multiply చేయుచుండిరి. నేను యింగ్లాండు అమెరికాకు వెళ్ళి వానిని ఆపి, వర్తకమును వృద్ధిచేసెదనని చెప్పగా, సుబ్బారావుగారు నన్ను ఒక్కనినే,

ఆ దేశములకు పంపుటకు యిష్టపడకపోయిరి. మాకు ఖర్చులు పోగా నెలకు చెరిమూడువందల రూపాయిలు, యీ రెండు సంవత్సరములు ఆర్జించితిని. ఈమాత్రపుసొమ్మునకా, యిద్దరు బి. యే. బియల్లులము యిట్లు కూర్చుని పాటుపడవలసినది? మేము పెట్టిన మొత్తముమీద నూటికి నెలకు రెండణాలైనను వడ్డీరాకపోయెను.

1890 వ సంవత్సరము వేసంగులలో సుబ్బారావుగారి యిద్దరు మేనకోడళ్లకును వివాహములు జరిగినవి. పెద్దపిల్లను, యిప్పుడాంధ్రపత్రికా ప్రొప్రయిటరును లక్షాధికారియునగు కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారికిని, రెండవపిల్లను, యిప్పుడు గుడివాడలో ప్లీడరీచేయుచున్న ఉప్పులూరి మల్లిఖార్జునరావు పంతులుగారికిని యిచ్చి, యేకకాలమందే వివాహములు అతివైభవముతో జరిపిరి. మా నాగేశ్వరరావు గారు అప్పుడు క్రిస్టియన్ కాలేజిలో బి. యే. క్లాసులో చదువుచుండెను. ఆయన లింగధారి యగుటచే ఆయన తల్లిగారు యిష్టపడదేమో యని మేము భయపడగా, తాను ఆమెచేత ఒప్పించగలనని మాకు ధైర్యముచెప్పి వివాహము చేసికొనెను. ఈ వివాహములైన కొలదిమాసములకే, సుబ్బారావుగారి భార్య కాలముచేసినది. ఈ మెతో కుటుంబలక్ష్మి తొలగి పోయినదని చెప్పవచ్చును. ఈమె జబ్బుతో నుండగానే, పై వివాహములు జరిగినవి. మిక్కిలి గుణవంతురాలు ఒక్క కొమారుడును, ఒక్క కొమారిత, అదివరకు పుట్టి చనిపోయిన

వారుగాక, యీమెకుండిరి. వీరిని కనిపెట్టుకొని యుండుటకు, సుబ్బారావుగారి చెల్లెండ్రిద్దరు పట్టణములోనే యీయనవద్ద యుండవలసి వచ్చినది. ఈ భార్యపోయిన తరువాత యీయన యెంత సంపాదించ కలుగుచున్నను చేతిలో ఒకదమ్మిడీ లేకుండ ఖర్చుపడుచు, క్రమక్రమముగ అనేకకష్టముల పాలాయెను. కాని తాను చనిపోయేవరకు దినమునకు కనీసము, తనపుస్తక ముల విక్రయములలో యిరువదిరూపాయిల మణీఆర్డర్లు రాకుం డనుండలేదు. అనేకవిధములైన మందులమీాద కూడ సొమ్ము సంపాదించేవారు. చేతిలో పుష్కలముగ సొమ్ము వచ్చుచునే యుండెను. ఇదియంతయు, అప్పులవాళ్లకే యీయవలసి వచ్చెను. ఈ యప్పు లెట్లయినవో ముందు వ్రాసెదను.

సుబ్బారావుగారు, తనభార్యా చనిపోయిన తరువాత ఫోటోగ్రాపు కర్మాగారమువలన తగిన ఆదాయము రాలేదని దానిని తీసివేసి, కామిరా మొదలైన సామానులను, అక్కడి పనివాండ్రకు బహుమతీక్రింద యిచ్చివేసి, తయారైన ఫోటో లు, కార్డుబోర్డులు, మొదలైనవానిని, దొడ్లో పెద్దగోయితీసి, దానిలో పాతిపెట్టించినారు. ఆ కర్మాగారసంబంధమైన దేది యు, యితరులచేతిలో పడకూడదనియే, ఆయన యిట్లు జరి గించిరి. నా మామూలు త్రోవను నన్ను పోనీయక 1888, 1889, 1890 సంవత్సరములలో తనతో నన్నుకూడ లాగివేసి, నాకు నష్టము కలుగజేసితిని గదా యను విచారముతో నాకు అయిదువేల రూపాయిలిచ్చెదననియు, హైకోర్టు వకీలగు

టకు నన్ను అప్రెంటిసు చేయవలసినదనియు తనభార్యాపో యిన దినములలో నాతో ముచ్చటించెను. కాని, ఆ కష్టకాల ములో, ఆయనను వదలియుండుటకు నిరాకరించితిని. కాని తరువాత కొంతసొమ్మును, చెన్నపట్టణములో నున్న కొందరు ధనవంతులనుచూచి సంపాదించుకొని, ఆయన యిచ్చు మొత్త ముతో బారిష్టరుపరీక్ష చదువుకొనుటకు యింగ్లాండుకు పోవలె నని నిశ్చయించుకొంటిని. మా రాజమండ్రి కాలేజిలో నాకుపా ధ్యాయుడుగా నుండిన డాక్టరు సత్యనాధముగారిని చూచితిని. చల్లపల్లి రాజాగారు, ప్రివికౌన్సిలులో అప్పీలుచేసి యుండుటచే నాతో బి. యల్. ప్యాసైన యెల్లేపెద్ది వెంకటరామశర్మగారి గుండా, రెస్పాండెంటగు చల్లపల్లి చినరాజాగారి తరపున, యింగ్లాండుకు వెళ్లుటకును, వారు పదివేలరూపాయీలు నా చదువు కక్కడ యిచ్చుటకును బేరముపెట్టితిని. హిందూపత్రి కాధిపతియగు జి. సుబ్రహ్మణ్యముగారును, సత్యనాధంగారును యింగ్లాండులోని తమస్నేహితులకు, శిఫారసు ఉత్తరము నిచ్చె దమని వాగ్దానము చేసిరి. ఈ సంగతులన్నియు కనిపెట్టి, సుబ్బారావుగారు, తన భావమరదియైన మల్లాప్రగడ వేంకట రత్నముగారిచేత, నాకు తెలియకుండా, రాజమహేంద్రవర ములో నున్న నా మామగారికి, నేను కిరస్తానులలో కలసి పోయి సీమకు వెళ్లబోవుచున్నాననియు, నా భార్యను, వ్యక్తు రాలు కాకపోయినను, ఆమెను తక్షణము తీసికొనివచ్చి, మద్రా సులో దిగవిడిచి పోవలసినదనియు [illegible] !

నా సీమప్రయాణము ఆగిపోయినపిమ్మట, సుబ్బారావు, వొక టరత్నంగార్లే యీ సంగతి నాకు తెలియచేసిరి. నేను సీమకు వెళ్లుటకు ప్రయాణమగుచుండగా నాకిచ్చెదనన్న సొమ్ము తాసీయచాలనని న్ని, చెన్నపట్టణములో నాకు వాగ్దానము చేసిన పెద్దమనుష్యులు సహాయము చేయకుండ తాను చర్య తీసికొనవలసి వచ్చుననిన్ని తాను, నేనుకూడా కలసి, M. L. పరిక్షచదివి, బారిస్టరుతో తుల్యమైన ఆడ్వకేటుపదవికి, దొర్ల దగ్గర ఉభయులము అప్రెంటిసుచేతమనిన్ని చెప్పి నన్ను ఒప్పించి, నా ప్రయాణమును ఆపుచేసి, యమ్. యల్. పరీక్షకు కావలసిన పుస్తకములన్నియు కొన్నారు. మేముభయులము చదువుటకు ఆరంభించినాము పైకి తానుకూడా శ్రద్ధతో చదువుచున్నట్లు నటించి, నన్ను దగాచేసి, యీ లాయరు జదువులో నన్ను తిరిగి చల్లగా దింపినారు. నాకు నెలకు కావలసినది యిచ్చుచుండేవారు నేను బ్రాహ్మణవంటవానిని తీసివేసి, హోటలులో ప్రవేశించితిని. తాను, యీ ఫోటో కర్మాగారమున్న యింటిలో ప్రవేశించెను. ఇద్దరు చెల్లెండ్రును, తమ అత్తిల్లకు కృష్ణాజిల్లా బొమ్ములూరు, కలవగుంట గ్రామములకు వెళ్లినారు. ఆయన తనపిల్లలకు సంరక్షకురాలుగా వితంతువైన తనభార్యా చెల్లెలను తెచ్చుకున్నారు.

నేను రెండుసంవత్సరములు చదువు చెప్పించిన కనకరాజుగారు, బి.యల్.పరీక్ష ప్యాసుకాకపోవుటచే, నేను సుబ్బారావుగారికి శిఫారసుచేయగా, ఆయనచేత ఒక యిండియన్

జాగ్రఫీషీటును తయారుచేయించి, ఇంగ్లీషువ్రాత బాగుపరచి, చాలా పెట్టుబడిపెట్టి, తుదకు ఆయనచేత (First grade) ప్లీడరీపరీక్ష ప్యాసుచేయించినారు. మేముచేసిన సహాయము వలననే యీ కనకరాజుగారి తమ్ములు, వృద్ధిలోనికి రాగలిగిరి. పెద్దతమ్ముడు భీమేశ్వరరావుగారు, సబుజడ్జీపనిచేసి, పెన్షనుపుచ్చుకొని, పిల్లలచదువు కొరకు మద్రాసులో యిప్పుడున్నారు. రెండవతమ్ముడు వేణుగోపాలరావుగారు యిప్పుడు బందరులో సబుజడ్జీపనిలో నున్నారు. తక్కినవారు ప్లీడరీ, క్లార్కు, స్కూలుమాస్టరు మొదలగు ఉద్యోగములలో నున్నారు. వీరికుటుంబమునందు నా కిప్పటికిని అత్యంతప్రేమ కాని వీరు తెలివితక్కువచేత నా యెడల చూపించిన అపరాధమును ముందు తెలియచేసెదను.

సుబ్బారావుగారివలన, అదివరకువలె నెలనెలకు ముప్పదేసి రూపాయిలు పుచ్చుకొనుట కిష్టములేక, హోటలులోనే ప్రవేశించి, నాస్నేహితుడైన న్యాపతి బాలకృష్ణారావుగారి యింటిలోనే బసచేసికొని యుంటిని. నాకు యే కొద్దిపాటి సొమ్ము కావలసినప్పుడైనను ఆయనయొద్దకు వెళ్లుచుంటిని గాని, యితరసమయములలో ఆయనయింటికి పోవుటమాని వేసితిని. దీనికికారణము ఆయనమీద నాకు గలిగినకోపమే. ఆయనకు నా యందు మిక్కిలి గౌరవభావమే. ఫోటోలు తీసినప్పుడు, సొమ్మిచ్చి, అనేకమంది అప్సరసలగు, భోగమువాండ్రను తెప్పించి, వారి ఫోటోగ్రాపులు తీసికొనేవారము. నేను

బహిరంగముగా, అందరి భోగమువాండ్రింటికి వెళ్లేవాడను వారందరు రోహిణిసకుత్రిము రోజున, రాత్రిళ్లు కలిసికొని, పాటకచ్చేరీలను మమ్మొ నిద్దరను, వారి మిండగాండ్రతో పాటు ఆహ్వానములు పంపించితే, సంగీతమందుండు ఆసచేత నేను తప్పక వెళ్ళేవాడను. మా సుబ్బారావుగారు నా నైతిక ప్రవర్తనను గురించి తెలుసుకొనుటకు అనేకకుట్రలు మాయోపాయములు పన్నుచుండేవాడట! అక్కడ నేనున్న యేడుసంవత్సరములలో నేను యినుపకచ్చడము కట్టుకొన్న నిజమైన మునివలె యుండుటచే నేను నపుంసకుడనని ఆయన బాగుగానమ్మి నాకు దుర్బుద్ధి పుట్టించుమార్గములను వదులుకొన్నాడు. నా సాహసోత్సాహములకు జంకి నన్ను వెనుకకు లాగుటకు అనేక విధముల ప్రయత్నించెను. నాకు వివాహమైయుండని యెడల, అప్పుడు బ్రహ్మచారిగా దేశాంతరములకు పోవలసినదే యుందును. చేతిలో సొమ్ములేదని వెనుక తగ్గియుండకపోదును. ఏదొరకైనను బట్లరుగానో నౌఖరుగానో యుండి యింగ్లాండు అమెరికాలకు పోయి యుందును. ఆయన, నన్ను వంచించి, సమయమునకు సొమ్ము సహాయముచేయక కల్లబొల్లిమాటలు చెప్పి విదేశములకు వెళ్లకుండా చేసెనుగదా యను కోపము తప్ప మరి వేరుకారణములు లేవు. ఆయన సదుద్దేశ్యములోనే, ఒంటరిగానున్న నా మీద వాత్సల్యముచేతనే, దూరమందున్న నా చిన్న భార్యామీద కలిగిన జాలిచేతనే, యిట్టిపని జరిగించెనని నాకు తెలుసును. నేనును, నా విద్యుక్తకార్యము

లను, యితరులయెడల చేయవలసివచ్చినది గనుక, ఆయన సల హాకు తలయొగ్గవలసి వచ్చినది. ఆయనమీద నాకు కోపము వచ్చి యిక చేయగలిగినదేమి? తిరిగి ఉపాధ్యాయుపదవికి పోవుటకు మనస్కరించలేను. మూడుసంవత్సరములు వృథాగా గడపి రాజమహేంద్రవరమునకు తిరుగుదునమ్మా యని యెట్లు పోగలను? పోయినను బి. యల్. పరీక్షప్యాసై, యిన్ని సంవత్స రములకు హైకోర్టు వకీలైతేతప్ప, ప్లీడరీ పట్టాకూడా యీయరు. ఈహైకోర్టువకీలు పట్టాకు ఒకసంవత్సరము అప్రెంటిసుపని మరియొక పెద్ద వకీలువద్దచేసి, ఆయనకు కొన్నివం దల రూపాయిలిచ్చి, మరి యైదువందలు స్టాంపు కట్టవలెను. దీనికంటె సుబ్బారావుగారి సలహా ప్రకారము యమ్. యల్. ప్యాసై $1\frac{1}{2}$ సంవత్సరములు అప్రెంటిసు షిప్పు చేసినయెడల, బారిష్టరు పదవితో సమానమైన అడ్వకేటు బిరుదమునే సంపాదించుకొనవచ్చును కదా యని ఆ సంవత్సరము (1890) రాత్రింబగళ్లు నిద్రాహారములేక కష్టపడి, అన్నిలాపుస్తకము లకు నోట్సువ్రాసికొని, అప్పటివరకు జరిగిన పరీక్షాపత్రములను, విషయముల వారీగా, సుబ్బారావుగారు, తమ గుమాస్తాల చేత వ్రాయించిన ప్రశ్నలన్నిటికిని జవాబులు వ్రాసికొని దిన మునకు కనీసము 16 గంటలు విద్యాభ్యాసంగము చేయు చుంటిని. సెప్టెంబరు మాసములో అప్లికేషన్ ఫీజు రు 100 లు కట్టితిని. అప్పటినుండి నాకు తలపోటు ప్రారంభించినది. ఆ సంవత్సరములో వర్షములు బొత్తిగాలేవు. ఎండ వేడిని

అతి మిక్కుటమైన హోటల్ తిండికూడ సరిపడలేదు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మాసములలో యెంతమంది డాక్టర్ల చేత సుబ్బారావుగారు మందులిప్పించినను క్రమముగా తల నొప్పి హెచ్చి తుదకు నిద్రకూడ పట్టక, సకలబాధలు పడితిని. Hypordermic injections, chloroform, catharidies spanish blister, మొదలగునవి యెన్ని వేసినను తలకొట్టిన కోడిపిట్టవలె కొట్టుకొంటినిగాని, ఒక్కకునుకుకూడ పోలేదు. తుదకు లేవలేనిస్థితికి వచ్చితిని. డాక్టరు స్మైత్తు, వరదప్ప నాయుడు, మెయిల్లెండు మొదలగువారు, నూతనముగా కనిపెట్టిన మందులనన్నియు వాడిచూచిరి. తుదకు డాక్టరు బ్రాన్ఫుట్ గారు, తమ యింగ్లీషుమందులే, యీ జాడ్యము నింతవృద్ధి చేసెననియు, నే నెక్కడ నా చిన్నతనము గడపితినో అక్కడకు తక్షణము వెళ్ళి, వ్యవసాయముతప్ప మరి యొక వృత్తిలోనికి దిగవద్దని సలహాచేసి పంపివేసెను.

ఈ రోజులలో సుబ్బారావుగారికి, ఆలోచనపరులు కనకరాజుగారును, యీయన శిఫార్సువలన, దగ్గరకు చేర్చుకొనబడిన కాకినాడ కాపరస్థుడు, మర్ధ్వాడు భీమసేన రావుగారును ముఖ్యులు. అప్పటికి, దాసు శ్రీరాములుగారి కొమాళ్లు నారాయణరావు, మాధవరావుగార్లు, బి. యే. చదువుటకు అక్కడకు వచ్చియుండిరి. సుబ్బారావుగారు, వీరిలో యెవరి సలహానైతే నేమి, తనకు స్వయముగా తోచుటవలన నేమి, తనకు కొడుకు కుమార్తెయు యున్నను, నా కెంతమాత్రము

తెలుపకుండా, తిరుచనాపల్లిలో, నియోగిపుర్వులకు, దేశస్థులకు సంబంధములు కలసిన ఒక దక్షిణాదిపిల్లను, తిరుచనాపల్లివెళ్ళి వివాహ చేసికొన్నారు. వివాహమునకు నన్ను పిలువలేదు. నన్ను సంప్రదించలేదు. నేను బొత్తిగా అట్టి ముక్కుమొగమెరుగని సంబంధమున కిష్టపడనని ఆయనకు స్పష్టముగా తెలుసును. నా చదువులో నే నుంటిని. నాకును, సుబ్బారావుగారికిని తరుచుగా ఆకాలములో నెమ్మదిగా మాటలాడుకొనుటకు సావకాశములే లేకపోయినవి. వివాహము చేసికొని వచ్చినతరువాత కనకరాజుగారు నన్నొకసారి ఆ పెండ్లికూతురను చూడమని తీసికొనివెళ్ళినాడు. పిల్ల చక్కనిది. మంచి పసుపువన్నెకలది. చూపులకు అందముగానేయున్నది. కాని, అవయవతీరు మొదలగు వానిని జాగ్రతతో అనేకమంది భోగముస్త్రీలను పరీక్షించినవాడను గనుక, ఆమె వారు వర్ణించునంత త్రిలోకసుందరికాదు. ఆ మాత్రపు పిల్లలను మన యాంధ్రదేశములో దొరకక పోయిరాయని నా యభిప్రాయమును సూచించగా దానిని కనకరాజుగారు మా సుబ్బారావుగారికి జారవేసినట్లు యీయన వలననే నాకు తరువాత తెలిసినది. అయినను, తాను వలచినదిరంభ, తాను మునిగినది గంగయను సామెత ప్రకారము, మా సుబ్బారావుగారి కళ్లతో నే నెట్లు చూడగలను? ఈ వివాహమునకు ఆయన తన సర్వస్వమును ధారపోసినారు. అనేకవేల ధనము ఖర్చుపెట్టినారు. పెండ్లివారు, బజారుకువెళ్ళి, యెవరు కోరుకొన్న

చీరెలకు, రవికెలకు, యీయన ఖరీదు లిచ్చివేయుటయేగాని మారుమాట లేదట! ఎంతసొమ్ము తన పుస్తకములనుండి వచ్చినను అదియంతయు ఖర్చుకాగా, అప్పులుకూడా చేయ మొదలిడెను. ఒక్క తెలుగు, అరవ లా సంగ్రహముల ప్రథమ ముద్రణములోనే యీయనకు లక్ష రూపాయీలు నికరాదా యము వచ్చుట నేను స్వయముగా నెరుగుదును. ఫోటో కర్మాగారములో పోయినది పోగా, యిల్లుగాక చాలా ధనము యీయనవద్ద నిలవయుండవలెను. అది యంతయు నెక్కడకు పోయినదోగాని, తనకు స్నేహితుడుగా నటించిన యీ భీమ సేనరావు వలలో తగుల్కొని, గవర్నమెంటు ప్రోనోట్లను లక్షలకొలది కొనుట అమ్ముటయను జూదములో ప్రవేశించెను. ఒక్కొక్కరోజున కొన్నివేలు గెలుపు. మరియొకదినమున కొన్నివేలు ఓటు. ఈ విధముగా జరుగుచున్న కాలములో నేను మంచమెక్కితిని. ఒకరోజు ప్రొద్దున తన కప్పటికి లక్ష రూపాయీలు, యీ జూదములో నష్టము వచ్చినదనియు, బాకీదారులు, ఆ సొమ్ముకు ప్రోనోట్లు వ్రాసియిచ్చినగాని తనతో తిరిగి జూదమాడుటకు నిరాకరించిరనియు, డాక్టర్ల సలహా ప్రకారము నేను నా దేశమునకు వెళ్లవలసినదని చెప్పి, స్టీమరులో రెండవక్లాసు టికెట్టుకొని, నా జేబులో మూడు వందల రూపాయీలు మందు ఖర్చులు వగైరాలకు కరెన్సీ నోట్లువేసి, నన్ను ఆయనస్టీమరెక్కించెను. కాకినాడ సీకస్టమ్సు వారికిని, అక్కడి గుమాస్తాయును, నా స్నేహితుడునగు

నౌకరికి టెలిగ్రాము యిచ్చినాను. ఆ సమయములో ఆయనను విడుచుచున్నానేయని దుఃఖము పట్టజాలకపోతిని. నేను ఆయనకు బలువే మైతినిగాని, ఆయన కెట్టి సహాయము చేయలేక పోతినిగదాయని, నేనును, నన్ను యిట్టివ్యాధితో అత్తవారింటికి పంపుచున్నానే యను విచారముతో ఆయనయు పరిపరి విధముల విచారించితిమి. నాకు ఆయన తప్ప యీ ప్రపంచములో, సోదరుడు, స్నేహితుడేడీ! దేశము విడిచి యేడు సంవత్సరములకు యీ విధముగా, నే నెట్లు వెళ్లుదునని మనస్సు మిక్కిలి పరితపించినది. ఇక నాయండయే పడిపోయి నప్పుడు నేను చేయవలసిన దేమున్నది? తాను తన కాలు చేయి కొంచెము కూడదీసుకొన్న తరువాత, నా శరీరము బాగైనతరువాత, నా భార్యతో రావలసినదని చెప్పి స్టీమరు లంగరెత్తేవరకు ధైర్యముతో ఆయన నాతో మాటలాడుచునే యుండిరి. మే మిద్దరము, అట్లు ఒకరినొకరు విడువవలసి వచ్చినది.

నాతోనున్న డాక్టరు మొదటిరాత్రి, నేను పడిన బాధ చూడలేక రెండవ రాత్రి నాతో చెప్పకుండ నామందులో బ్రాందికలిపి పోసినాడు. నేను కాకినాడలో దిగినపుడు నాకు స్పృహలేదు. నా మేనమామగారి యింటికివచ్చిన తరువాత, బాధ యెక్కువైనది. ఆ కాలములో కాకినాడ నుండి రాజమహేంద్రవరమునకు రైలు లేకపోవుటచే, బోటు మీద, కాకినాడ కాలవను ప్రయాణచేసి, ధవళేశ్వరము

వచ్చి, అక్కడినుండి బండిచేసికొని మా మేనమామయు, నేనున్ను మా మామగారి యింటికి పగలు 1 గంటకు వచ్చితిమి. ఏడు సంవత్సరములనుండి ముఖపరిచయము కలుగని నన్నానవాలు పట్టుదురో లేదో, చూతామని కోర్కెజనించి, మా మేనమామను బండితో వెనుకనుండి నెమ్మదిగా రమ్మనుమని నేను ఒక్కడినే వెళ్లితిని. నేను లోపలకు వెళ్ళిచూడగా మామగారు పాదుకు పందిరి వేయు చున్నారు. అత్తగారు, పిన్నత్తగారు అంట్లు తోముకొను చుండిరి. నాభార్య తన అప్పగారివద్దకు కడియము వెళ్ళినది. నా భావమరిది స్కూలునుండి యింకను రాలేదు. నేను యెవరి నని, యెందుకువచ్చితినని ప్రశ్నింపగా, మా యింటిపేరు పందలపాటి వారనియు, నాపేరు సుబ్బారావనియు, నాకు కొంచెము మంచి తీర్థము కావలెననియు చెప్పితిని. నాకు ఒక చెంబుతో మంచి నీళ్లిచ్చి యెవరి పనివారు చూచుకొను చుండిరి. తనుగట్ట త్రాళ్ళు తా తెచ్చుకొన్నట్లు, నేను నాహాస్య మునకు పశ్చాత్తాపము పడుచుండగా మా మేనమామ బండితోవచ్చి, నేనుచేసిన మోసమునకు వగచి, వచ్చినవాడు తన మేనల్లుడు, వారిఅల్లుడు అనిచెప్పి వేసెను. వారందరు మిక్కిలి ఆశ్చర్యపడి, పట్టణములో బయలుదేరిన విషయ మును తమకు ముందుగా తెలియకపోవుటవలనను, మీసకట్టు రాకమునుపే దేశమునుండి వెళ్ళుటచేత, యిప్పటి 25 సంవత్స రముల మనిషి తమ అల్లుడని గ్రహించ లేకపోవుటవలనను,

తమ రానవాలు పట్టలేకపోవుటకు లజ్జపడి, మమ్ముల్నను స్నానము చేయించి భోజనము పెట్టిరి. నేను భోజనము చేయుచుండగా మా మామగారికి చెన్నపట్టణమునుండి యే టక్కరివైనను నా పేరు పెట్టుకొని, తనకొమార్తెకొరకు, మా మేనమామను కూడా మోసము చేయకూడదాయని సందేహించి, నా సహాధ్యాయిగా బి.యల్. క్లాసులోనుండిన చిత్రపు వేంకటచలం గారిని తీసికొనివచ్చిచూపించి తన సందేహానివర్తి చేసికొనెను.

ఏలూరుసాహేబుచేత యూనానీవైద్యము చేయించి, దానివలన గుణము కనుపడకపోవుటచే కడియములో ఒక నేటివువైద్యునిచేత మందిప్పించిరి. దానివలనను లాభము లేకపోవుటచేత జేగురుపాడులో ఘనవైద్యుడగు బృందావనం వెంకటాచార్యులుగారికి కనుపరచగా, ఆయన తన యింటికి తీసికొనివెళ్ళి మంగలిచేత తల యంతయు నున్నగా గొరిగించి స్నానము చేయించి యేదియో యొక ఆకుకూరతోను, మజ్జిగతోను, భోజనము పెట్టి, తానదివరకు 15 సంవత్సరముల క్రిందట పిఠాపురమహారాజుగారిదగ్గర ఆస్థాన వైద్యుడుగా నుండి వైద్యపాలుగా దాచియుంచిన భృంగామలకతైలమును తలకు మర్దనా చేసి, లోపలకు వసంతకుసుమాకరము, ఆవు వెన్న పంచదారతో యిచ్చి పండుకొనబెట్టెను. నేనప్పుడు పోయినని్రదనుండి 18 ఘంటలతరువాత లేచితిని. ఇట్లు నెల రోజులు ఆయన మందిచ్చి, వ్యాధి నివారింపజేసెను. ఈ రోజువరకు నేను తలనొప్పి యనునది యెరుగను. నా భార్యకు

15 సంవత్సరములు వెళ్ళి 16 వ సంవత్సరము జరుగుచుండగా వ్యక్తురాలు కాగానే నాకు 1892 సం॥ మార్చి యేప్రియల్ నెలలో ఔపోసనము కావించిరి. ఆ సంవత్సరము వేసంగి యంతయు రాజమహేంద్రవరములోనే గడపితిని. నేను కడియములో నుండగానే, మన తిరుపతి వేంకటేశ్వరకవులు, బ్రహ్మయ్యశాస్త్రిలవారియొద్ద చదువుకొనుచు, నాతో ఆత్మానాత్మవిచారణ చేయుచుండేవారు.

సుబ్బారావుగారు నన్ను మరచిపోలేదు. మాకు ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచునే యున్నవి. మాకు వీరే నేర్పు వేంకటేశశాస్త్రిగారిచే రచింపబడిన సంగీతపుస్తకమును, తమచే రచింపబడిన అదృష్టదీపికయను గ్రంథమును పంపుచు, కేరళశాస్త్రమును కాశీనాథుని నాగేశ్వరరావు గారు, భీమసేనరావు సహాయముతో, యెట్లు బయదేరతీసినది వ్రాసినారు. నేను 1892 సంవత్సరము ఆగష్టునెలలో బోట్లమీద బెజవాడ వచ్చి, అక్కడనుండి చెక్కాలబోటుమీద కృష్ణ దాటి నందియాలు, గుంతకల్లుమీదుగా నూతన రైలుమీద ప్రయాణము చేసి రాజా తుమ్మలపల్లి రామారావు గారియొద్ద అప్రెంటిసుషిప్పు ప్రారంభించినాను. నేను వచ్చిన నెలగోజులకు నా మామగారు, నా భార్యాను, నా మేనమామ కొమార్తెయగు రమణమ్మగారిని తీసికొని కాకినాడలో స్టీమరెక్కి చెన్నపట్టణము చేరిరి. తిరువల్లి క్కేణిలో శింగరాచార్యులగారివీథిని ఒక యింటిలో భాగము అద్దెకు

మాట్లాడుకొని అక్కడ 1892 సం॥ డిశెంబరు ఆఖరువర కుంటిమి. నేను రాజమహేంద్రవరమునుండి రాకమును పే సుబ్బారావుగారి రెండవభార్యా గుడివాడతాలూకా బొమ్ము లూరులో ఆయన పెద్ద భావమరదియింట్లో చనిపోయినది. నేను మద్రాసు వచ్చిన కొద్దిరోజులకే ఆయన మొదటి భార్యా విధవచెల్లెలుకూడ చనిపోయినది. అప్పు డాయన తన కొమారుడు, కొమార్తెలతో తిరువల్లిక్కేణిలోని యిల్లు అమ్మివేసి, మైలాపూరులో ప్రవేశించినారు. తెలుగు లా గ్రంథములు, మహారాష్ట్ర గుజరాతీభాషలలో ననువదింపించి సొమ్ము సంపాదించుచున్నను, కొద్దిగా గవర్నమెంటు ప్రోనోట్లు కొనుట, అమ్ముట, ఆపలేదు. భీమసేనరావు ఆయ నను వదలలేదు. ఇత డాయనకు శనిగాడని చెప్పవగును. నేను ముగ్గురు కోర్టు క్లార్కులతో కలసి జట్కాలో హైకోర్టుకు వెళ్లి వచ్చేటప్పుడు సుబ్బారావుగారి ఆఫీసులో ఆయనను కలిసికొని తిరువల్లిక్కేణికి ఆయన రెండుగుఱ్ఱములబండిమీాద వచ్చేవాడను. నన్ను దింపి ఆయన మైలాపూరు వెళ్లుచుండే వాడు. ఈయన speculation లో హైకోర్టువకీలు కల్లే నారాయణరావుగారుకూడా చేరి తమ కుభయులకు వచ్చిన నష్టమును సుబ్బారావుగారి తలమీాదనే కుద్ది తన బంధువు నకు ఆయన Made Easy Seris పుస్తకముల కాపీరైటు సంతయు తాకట్టు పెట్టించెను. తుదకు ఆయన ప్రెస్సుకూడా తాకట్టు పెట్టబడెను.

నేను 1893 సంవత్సరపు వేసంగులలో నా భార్యను పుట్టింటికి కాన్పునకు తీసికొనివెళ్లి తిరిగి హైకోర్టు తీసినపుడు నేను ఒక్కడనే వచ్చి మైలాపూరులో సుబ్బారావు గారితోనే యుంటిని. అప్రెంటిసుషిప్పు పూర్తి చేసి, 1893 సం॥ సెప్టెంబరులో హైకోర్టువకీలు పట్టా తీసికొంటిని. 1894 సం॥ జనేవరిలో యమ్. యల్. పరీక్షకు వెళ్లితినిగాని ఒక్క Constitutional Law లో మార్కులు తగ్గుటచే పరీక్ష తప్పినది. తరువాత నా భార్యను, నా పెద్దపిల్లవానిని మద్రాసు రావించుకొని, మరియొకమారు ఆ పరీక్షకే చదివితినిగాని, యీసారి రెండు గ్రంథములలో మార్కులు తగ్గినవి. ఈ పరీక్షజూదమును ఆపివేసి రాజమహేంద్రవరము, లేక కాకినాడలో ప్రాక్టీసు చేయుటకు నిశ్చయించుకొనగా తాను బందరువాడననిన్ని, మాలోమాకు యెల్లపుడు సంబంధము విడిపోకుండ బందరులోనే మేముంటే తాను వచ్చి చూచుచుందుననిన్ని తనమేనల్లుళ్లు బందరులోనే చదువుకొందురనిన్ని చెప్పి అప్పుడక్కడకు వచ్చియున్న ముచ్చర్ల వెంకయ్య, రామబ్రహ్మంగార్ల సలహాతో నన్ను బందరుకు పంపించినారు. నాకు కావలసిన పాతరసామగ్రి, బల్లలు, కుర్చీలు, లా రిపోర్టులు మొదలగు గ్రంథములు స్టీమరుమీద బందరుకు మొగుమతి చేయించిరి. నేను 1895 వ సంవత్సరములో రాజమండ్రికి వెళ్లి నా భార్యా యిద్దరు మగపిల్లవాండ్రతో మార్చి నెలలో బందరుకు వచ్చితిని. నా అత్తవారికి బందరు వెళ్లుట మొంత

మాత్రము యిష్టములేదు. నిక్షేపమువంటి గోదావరిజిల్లా వదులుకొని, నే నెప్పుడు యెరుగని బందరుపట్నకు వెళ్లుట, అక్కడందరికిని ఆశ్చర్యము వేసినది. కాని నాకు నిజమైన స్నేహితుడును, అన్నగారివంటివాడు నగు వెంకటసుబ్బారావు గారి మాట తీసివేయజాలకపోతిని. నన్ను ఆయన కుబేరుని చేయవలెనని యే ప్రయత్నించెను. నా కిష్టములేని ప్లీడరీవృత్తి కి నన్ను పంపవలసివచ్చెను గదాయని ఆయన మిక్కిలి విచారించెను. దైవఘటన మరియొక విధముగనుండగా, నా యదృష్టమిట్లుండగా, అన్యథా యెట్లు జరుగును?

అధ్యాయము ౯

బందరులో ప్లీడరీవృత్తి.

(1895—1925)

బందరులో దేవరస్సుబ్బారావుగారి యింట్లో వీధి భాగమును, భగవంతురావు పంతులుగారి మేడభాగమును కలిపి నెలకు రు 5 ల అద్దెయిచ్చే పద్ధతితో 13 సంవత్సరము లుంటిని తరువాత దినవహి హనుమంతరావుగారి మేడ నెలకు రు 15 లకు అద్దెకు తీసికొని 17 సంవత్సరములుంటిని మొదట రెంటాల వెంకటసుబ్బారావు పంతులుగారు నెలకు రు 100 లు నా ఖర్చులకు పంపించేవారు. మూడుమాసము లిట్లు పంపిన

తరువాత, యిక నేమాత్రము పంపనక్కరలేదని వ్రాసినాను. నాకు కావలసిన సొమ్ము నేను సంపాదించుకొన గలుగుచుం టిని. నేను బందరువచ్చిన మరుచటి సంవత్సరమే, అనగా 1896 లోనే, యేలూరు సబుకోర్టును బందరుకు మార్చినారు నా స్నేహితులు, యేలూరునుండియు, రాజమహేంద్రవరము నుండియు వచ్చి, నన్ను తమతో రాజమహేంద్రవరము రమ్మ నుమని నిక్కలి బలవంతపెట్టిరిగాని నేను వెళ్లుటకు యిష్టపడ లేదు. 1897 వ సంవత్సరములో వల్లూరు జమీపార్టిషన్ కేజులో యిండ్లు, తోటలు పంచుటకు నన్ను కమీషనరుగా, ఉభయపార్టీల సలహామీద యేర్పాటుచేసిరి. నన్ను రిశీవ రుగా కూడ యేర్పాటుచేసి, జిల్లాజడ్జీగానున్న Munro దొర గారిచేత ఆర్డరు వేయించినను, మరునాడు, తనకు Cardew దొరగారు, పెన్షను తీసికొని యుండిన గుడిపాటి వేంకటరామ య్యగారికి శిఫారసుచేసినారు గనుక, నన్ను రిశీవరుపనిని యే లాగైనను తనకొరకు దయచేసి వదులుకొమ్మని చెప్పగా, నేను దానిని వదులుకొన్నాను. ఈ Munro గారే గోదావరి జడ్జీగా నున్నపుడు, నిడదవోలు జమీపార్టిషన్ దావాలో నన్ను రిశీవరుగా యేర్పాటు చేయదలచినపుడు, నా స్నేహి తుడును, నా వలన, దానిలో నొకపార్టీయగు మీర్జాపురం జమీందారగు నరశింహ్వా అప్పారావుగారి తరఫున వకాలతు పొందినవాడున్ను అయిన ములుకుట్ల అచ్చుతరామయ్యగారు అదివరకు తనకేదియో సంబంధముండి, మా మామగారి

యింటి యెదుటనున్న ఫిల్లీ జగన్నాధరావుగారికి మాడపాటి వేంకటేశ్వరరావుగారితో లాలూచీపడి, ఆ రిశీవరుపని ఆయన కిప్పించెను. సర్భాభమ్యంగారు దానిలో వాదియైన పార్ధసారథి అప్పారావుగారి తరఫున, వకీలుగా నుండి నా కిప్పించవలెనని ప్రయత్నించెనుగాని తక్కిన యిద్దరు పార్టీలు, మరియొకరిని కోరుకొన్నారు గనుక, నాకా పని యీయలేదు. ఈ సంగతి తెలియగానే, మీర్జాపురం జమీందారుగారు, తనమాటకు వ్యతిరేకముగా జరిగించినందుకు, అచ్చుతరామయ్యగారికిచ్చిన వకాలతునామా రద్దుపరచి, మోచర్ల రామచంద్రరావు పంతులుగారికి వకాలతు యిచ్చినారు. ఇట్టి ద్రోహము జరుగని యెడల, యీ ప్లీడరీవృత్తి మానివేసి 13 సంవత్సరములు రిశీవరుగా నుండి యుందును. నేను రాజకీయసాంఘిక విషయములలో, మొదటినుండియు పాల్గొనుచు, జిల్లాసంఘమునకును, కృష్ణాక్లబ్బునకును కొన్ని సంవత్సరములు సెక్రటరీగా యుంటిని. జిల్లాకాన్ఫరెన్సులకు యే యేట పోవుచుంటిని. నోబిల్‌కాలేజిలో ఉపాధ్యాయుడుగా నున్న చోడవరపు జగన్నాధరావు బి. యే. గారు, తన మొదటి భార్యను పోగొట్టుకొని, ఆమె చెల్లెలున్ను, అక్షతయోని యగు వితంతువున్ను 13 సంవత్సరముల యీడుగల పిల్లను తాను పునర్వివాహము చేసికొనుట యుచితము కాదా యని నాతో సంప్రదించినపుడు, నే నతని యుద్దేశమునకు మెచ్చుకొని, నా స్నేహితులగు చెన్నాప్రగడ భానుమూర్తి, కొండా వెంకటప్పయ్యగార్ల సహాయముతో

గ్రామములో యేబదిమంది సంపన్న నియోగి గృహస్థుల దస్కతులతో, జిల్లాయంతయు శుభలేఖ పంపించి దిగ్విజయముగా అయిదురోజులు వల్లూరు రాజాగారి మేడలో వివాహము జరిపించితిని. మమ్ముల నందరిని రెండుసంవత్సరములు అక్కడి వైదికులందరు వెలివేయగా భట్లపెనుమర్రు గ్రామమునుండీ పద్ధతి నియోగులను తెప్పించి, కర్మబాహ్యులము కాకుండ చేసికొంటిమి. తరువాత వైదిక బ్రాహ్మణులు కాళ్ల బేరమునకు వచ్చి కస్తూరి శివశంకరశాస్త్రిగారి అధ్యక్షతక్రింద గొడుగుపేట శివాలయములో బ్రాహ్మణసమావేశము కావించిరి. అక్కడకు నేను స్మృతిప్రమాణముల మీద వాదించి, ధర్మజ్ఞసభ యేర్పడు నంతవరకు, ఒండొరులను అంటుచేయుటకు వలను పడదని తీర్మానము ప్యాసుచేయించితిని. ఆ తీర్పు, నేటికిని బందరులో అమలులో నున్నట్లే యెంచబడుచున్నది.

నా ప్లీడరీ వృత్తిలో, నా నడతను గురించిగాని, నిర్భయమును గురించిగాని, నేను చెప్పుకొనుట యుచితముకాదు. కృష్ణాజిల్లావారందరికిని తెలుసునుగనుక యది యనవసరము. కాని, యీ వృత్తిలో, నే నొకటిరెండుసార్లు ముద్దాయిగా నుంటిని గనుక, వానిని గురించిమాత్రము క్లుప్తముగా వ్రాయ దలచితిని. 1904 వ సంవత్సరములో, బందరులో డిప్యూటి కలెక్టరుగా నుండిన పండిత నాగేశరావుగారితో తగాయిదా పెట్టుకొనుట తటస్థించినది. ఈయనక్రింద అప్పుడు, అవనిగడ్డ, బందరు, గుడివాడ మేజస్ట్రీటు లుండేవారు. వీరు ము

గ్గురు తీసికొను లంచములలో, సగభాగము నాగేశరావుగారి కిచ్చేటట్లున్ను వారి తీర్పులమీద వచ్చు అప్పీళ్లను యీయన ఖాయపరుచునట్లును యేర్పాటుండెనని గొప్పపుకారు, జిల్లా యంతయు బయలుదేరినది. దీనిలో యెంతవరకు సత్యము కలదో నాకు తెలియదుగాని, మిక్కిలి తెలివిగలవాడును, పట్టుదలగలవాడును, నాకు 1895 వ సంవత్సరమునుండి ముఖ్య స్నేహితుడునగు భత్రాజు వేంకటరాయుడుగారు, బాల రామయ్యఅను భూమి ఖామందుతరఫున ప్లీడరుగానుండి, తన క్లయింటుమీద, బందరు మేజస్ట్రీటు వెంకటరమణయ్యగారును యీ డిప్యూటికలెక్టరు పండిత నాగేశరరావుగారు జరుపుచున్న దౌర్జన్యమును సహించలేక, సబుకోర్టులో నేనున్ను కొండా వెంకటప్పయ్యగారున్ను ఉండగా వచ్చి, మమ్ములను డిప్యూటి కలెక్టరుగారివద్దకు తీసికొనివెళ్ళి సదరు బాల రామయ్యను అక్రమముగా అరెస్టుచేయకూడదని పిటీషను పెట్టించినాడు. దానిలో దురుద్దేశముతోను, కార్పణ్యముతోను, అవనిగడ్డ మేజస్ట్రీటుకు ప్రాపకుడవై యిట్టిపని జరిగించితివని ఆ పిటీషనులో స్పష్టముగ వ్రాసితిమి. కాని ఆ పిటీషనుమీద పార్టీదస్కతు పుచ్చుకొనలేదు. బాల రామయ్యవలన అఫిడవిట్టున్ను పుచ్చుకొనలేదు. బహుతొందరగా నాగేశరావుగారి యింటికి వెళ్ళి ఆయనచేతికే యిచ్చినాము. ఆ పిటీషను చేతికీయగానే, అది చదువుకొని, గడగడ వణకి, తరువాత ఆర్డరు వేసెదననియు, బాల రామయ్య, అవనిగడ్డ మేజస్ట్రీటువద్దకు

ఒక నిర్దిష్టమైన తేదీలోగా హాజరయ్యేవరకు, పూచీఖత్తు తనకు యిచ్చి తీరవలెనని చెప్పినారు. అయిదారుదినములు గడచిన తరువాత, దిరిశివల్లి బాచిలో, తాను వాదిగానున్నను నేను ప్రతివాదుల తరఫున పనిచేయుచుండుటచే నా మీాద యీా ర్ష్యవహించిన పబ్లీకు ప్రాసిక్యూటరు శి. రంగాచార్లుగారి సహాయముతో మద్రాసులోనున్న పి. శివస్వామయ్యరుగారికి వ్రాసి సలహా తెచ్చుకొని, నాకును, వెంకటప్పయ్యగారికిని, బాలరామయ్యకును, పీనల్ కోడ్డు 228 శెక్షనుక్రింద నేరము మోపి, యేల మమ్ము్మను క్రిమినల్ కోర్టులో ప్రాసిక్యూటుచేయకూడదో సముజాయిషీ యీాయవలసినదని నాగేశరావుగారు నోటీసులను జారీచేయించిరి. ఈ సంగతులన్నియు, మాకు ముందే చూచాయగా తెలిసి, బాలరామయ్యచేత ప్రమాణపత్రమును తీసికొని క్లబ్బులోనే, మెంబరగు వేమూరి సుబ్బారావుపంతులుగారు, ఆనరెరీ మేజస్ట్రీటుగా నుండుటచే, ఆయన యెదుట ధృవపరపించి, చర్యలో దిగితిమి. మేము హైకోర్టువరకుపోయి తుదకు 1905 సంవత్సరము సెప్టెంబరు మాసములో మేము నిర్దోషులమని యెంచబడి, నాగేశరావుగారికి చీవాట్లు సంభవించినవి. ఈ కేజు మద్రాసు లా రిపోర్టులో కొద్దిగాపడెను. (29 మద్రాసు 110 పేజి.) అయినను మెయిలుపత్రికలో విపులముగా కోర్టులో జరిగినవిషయము అచ్చువేయబడినది గనుక యీా గ్రంథములో చివరను దానిని ముద్రింపించితిని.

1905 వ సంవత్సరములో బందరు సబుకోర్టు యేలూ

రుకు మార్చబడినది. అప్పుడు రెంటాల వేంకటసుబ్బారావు గారు నన్ను మద్రాసులోనే ప్రాక్టీసు చేయవలసినదని చెప్పగా ఒప్పుకొంటినిగాని, యింటికివచ్చి పుస్తకములు ప్యాకేజిచేయుచుండగా మా గుమస్తాభాగవతుల పిచ్చయ్యగారు, నాకు క్లయంట్లువలన, వారిలో ముఖ్యముగా మీర్జాపురం జమీం దారువలన రావలసిన బాకీలు వసూలు కానందున వెళ్లుటకు వీలులేదని నా ప్రయాణము నప్పటికి మానిపించినారు. నా క్లయంటైన మీర్జాపురం జమీందారుగారికి నిడదవోలు రిశీవరుయొద్దనుండి రా వలసిన సుమారు ముప్పదిమూడు వేల రూపాయిల చెక్కుకు అప్లికేషన్ పెట్టితిని. అది నా పేర ఆర్డరైనదిగాని, యింతలో బందరు సబుకోర్టు యేలూరుకు ట్రాన్సుఫరు అగుటవలన అక్కడిప్లీడరు మోచర్ల రామచంద్ర రావుగారికి తాజా వకాలతునామా యిచ్చి సొమ్ముతరాబట్టమని జమీందారుగారికి నేనే వ్రాసినాను. తరువాత నేను నా మేనమామ కొమారుడు పాలపర్తి శివరావుగారి గృహప్రవేశోత్సవమునకు వెళ్లగా యేలూరు సబుకోర్టు శిరస్తాదారగు కస్తూరి కృష్ణానందంగారు, నా పేర చెక్కువ్రాసి శిద్ధముగా నున్నదనియు, నన్ను తీసికొని పోవలసినదనియు చెప్పగా, ఆ చెక్కును పుచ్చుకొని, బందరు ట్రెజరీలో మార్చి యెనిమిది వేల రూపాయిలు మాత్రము నా ఖాతాబాకీ క్రింద యుంచితి ననిన్ని, తక్కినది పంపివేసితిననిన్ని, వారింకను కొంతపంప మంటె మరినాలుగు వేల రూపాయిలు మాత్రము పంపెద

సనిన్ని జమీందారుగారికి వ్రాసితిని. నే నదివరకు నూజవీడు వెళ్ళి యావత్తులెక్క తేల్చుకొని ఆరువేలరూపాయిలకు లెక్క జమాఖర్చు, నా దస్కతుతో వారి కిచ్చియుంటిని. అటులైనను, దానిలో రెండువేలరూపాయిలు బాకీ కనపరచినట్లు వారు జవాబువ్రాయగా, నేను వ్రాసియిచ్చిన లెక్క జాబితాలో కొన్ని అంకెలుదిద్ది ఫోర్జరీచేసి యుండవలెననియు, అసలు కాపీని చూపించినయెడల నిజము తేలుననియు స్పష్టముగా వ్రాసివేసినాను. ఇంతటితో యీ విషయముముగిసినది. దీని తరిమిలాను కూడా, జమీందారుగారి తరఫున వ్యాజ్యములలో పనిచేయుచునే యుంటిని.

ఇట్లుండగా, అకస్మాత్తుగా 1907 సం॥ మెయినెలలో నేను నందిగామజిల్లా కాన్ఫరెన్సుకు ప్రెసిడెంటుగా వెళ్లుటకు ప్రయాణమగుచుండగా, ఆదివారము పగలు 9 గంటలకు పండిత నాగేశరావుగారు నా ఆఫీసులోని కొన్ని కాగితములకు సెర్చివారంటు పంపినారు. నా మీదను మీర్జాపురం జమీందారుగారు, తన సెక్రటరీ పార్థసారథిచేత, యీ డిప్యూటీకలెక్టరుగారియొద్ద సొమ్ముహరించిన నేరమునకు క్రిమినల్ కంప్లెయింటు దాఖలుచేయించెనట! నేను నాప్రయాణమును ఆపక నా గుమాస్తా భాగవతుల పిచ్చయ్యగారిని నా స్నేహితులైన భట్రాజు వేంకటరాయుడుగారిని, సామ్యుయల్ గారిని నా ఆఫీసులో నుంచి, నేను జట్కామీద, పెడనకువెళ్ళి, అక్కడకు నూతనముగా వేయుచుండిన రైలుబండిలో బెజవాడకు వెళ్ళి

తిని. ఆ వెనుకటిదినమే లాలాలజపతిరాయిగారి అక్రమపు అర్రెస్టునుగురించి జరిగిన మీటింగులో మాట్లాడియున్నాను. విక్టోరియా మిమోరియల్ హాలు యొక్క నిబంధన విషయమై పురాణం వెంకటప్పయ్యగారి చర్యను ఖండించుచు మీటింగులు చేయుచుంటిని. ఎల్లెపద్ది జానకిరామయ్యగారు, ఒక వితంతువు ఆస్తిని, ఆమె ప్లీడరుగానుండి, అన్యాయముగా తానుకొని ఆమెను దత్తుచేసికొనకుండా ఆంతులో నుంచగా ఆ యాంతును నిర్లత్ష్యముచేసి ఆమెకు దత్తతచేయించితిని. వెంకటప్పయ్యగారి తండ్రి ఒకసభాపతిగా నుండి మమ్ము నాంతుచేయించినందుకు నేను పబ్లికు మీటింగులుచేసి ఆ యాంతును నిర్మూలన మొనరించితిని. ఈ బృందమువారి సలహాపైని, నా విరోధియగు నాగేశరావుగారి యెదుట ఆ స్వరాజ్యాందోళన దినములల్లో చార్జియిచ్చిన యెడల ఆయన నాకు తప్పక కఠినశిక్షవేయుననియు అప్పీలులో తెల్లదొర ఖాయముచేయక మానడనియు వీరందరు గూడుపుఠాణిచేసి యీ చర్య నా మీద జరిపినారని నేను గట్టిగ నమ్ముచున్నాను. నేను నందిగామ నుండి వచ్చినతరువాత నా కేజు వాయిదా దినముననే యీ నాగేశరావుగారి ప్రాపకుడగు పార్సెన్సుగారు వెళ్ళిపోయి మారిసుదొరగారు డిస్ట్రిక్టు మేజస్ట్రీటుగా వచ్చినందున, ఆయన యెదుట కేజు ట్రాన్సుఫరు చేయవలసినదని పిటీషను పెట్టితిని. అదివరకు మా కిద్దరుకు జరిగిన ప్రొసీడింగ్సు చూపగానే ఆయన కేజును తక్షణము నా కోరికపయిననే బెజవాడ సబు

కలెక్టరు బర్కిట్టుగారివద్దకు ట్రాన్సుఫరు చేసినారు. 1907 వ సంవత్సరము జూలై నుండి డిశెంబరు ఆఖరువరకు ప్రతినెల మొదటివారమున నా ఫీలుకొరకు కేజును కోర్టువారు తీసికొను చుండిరి. ప్రతివాయిదాకు చెన్నపట్టణమునుండి టంగుటూరి ప్రకాశంగారిని, బందరునుండి వేమవరపు రామదాసుగారిని తెప్పించుకొనుచుంటిని. కంప్లియినెంటు రాజుగారు చెన్నపట్ట ణమునుండి దినమునకు రు 250 లు యిచ్చి గవర్నమెంటు ప్లీడరు పవలుదొరగారిని రు 75 లు యిచ్చి వెనుకటి క్రిమినల్ కేజులో నా తరపునయున్న డాక్టరుస్వామినాథంగారిని తెప్పిం చుకొనుచుండిరి. ఆ కాలములో ఒకసంవత్సరమునుండి నాకు డొక్కలో శూలనొప్పి ప్రవేశించినది. నా మీాద చార్జినిలిపి నా యుత్తరసాక్ష్యము తీసికొని నా మీాద చార్జిని కొట్టివేసి నేను నిరపరాధినని బర్కెటుగారు ఒకదీర్ఘమైన తీర్పుయిచ్చి నారు. ఈ కేజులో మా జమీాందారుగారికి పదిహేడువేల రూపాయిలు ఖర్చుఅయినదట! దీనిఫలితమును బట్టియే యీా యన నా మీాద హైకోర్టులో పెట్టిన పిటీషన్ కూడ రద్దు అయి నది.

బర్కిటుదొరగారు డిసెంబరు శలవులలో తీర్పుచెప్పెద మనియు, నేను పూచీకత్తుమీాద నున్నను యిక రానక్కర లేదనియు చెప్పుటచేత నేను, ప్రకాశంగారు, రామదాసు గారు కలసి సూరతుకాంగ్రెసుకు వెళ్లినాము. తిరిగివచ్చే టప్పుడు నాసికాత్రయంబకములకు వెళ్లితిమి. అదివరకు 1905,

1906 సంవత్సరములలో కాశీ, కలకత్తా కాంగ్రెసులకు పోయి, అయోధ్య మొదలగు పుణ్యస్థలములను చూచివచ్చితిని.

మీర్జాపురం జమీందారుగారు నామీద నింకను కార్పణ్యము వహించి రు 12000లును పై వ్యవహారములో నాయొద్ద తన సొమ్ము వడ్డీతో నిలవయున్నదని దావా వేసెను. నేను కూడా నామీద తాను తప్పుడుచార్జి యిచ్చినందుకు రు 10000 లకు దావా తెచ్చితిని. ఈ రెండు దావాలును చాలకాలము బందరు జిల్లాకోర్టులో పెండింగులోనుండి తుదకు యేలూరుకు ట్రాన్సుఫరు చేయబడినవి. అక్కడ నాతరఫున పెద్దాడ సాంబశివరావుగారును, రాజాగారితరఫున మోచర్ల రామచంద్రరావుగారును వకాలతులు తీసికొన్నారు. రాజాగారు చనిపోవుటచే కొమాళ్లు మైనర్లు గాన, యెస్టేటు కోర్టు ఆఫ్ వార్డ్సు చేతిలోనికి వచ్చినది. అప్పుడు కలెక్టరు బ్రెయిడువుడ్డుగారు నన్ను పిలిపించి రాజీగా ఫైసలు చేసికొమ్మని చెప్పగా, ఆయనకు పూర్వపు క్రిమినల్ కోర్టు జడ్జిమెంటు చూపించి, విషయములన్నియు తెలియచేసి, ఉభయుల ప్లీడర్లు ఖాయపరచిన అక్కౌంటు ప్రకారము సొమ్ము యీయవలసినదనియు, నాకు అయిన ఖర్చులు డామేజస్సు తన తీర్పుకు వదలివేయవలసినదనియు చెప్పినారు. నేను ఒప్పుకున్నమీదట నాదగ్గరయున్న రాజాగారి యెనిమిదివేల మొత్తములో నాకీయవలసిన దంతయు పోగా, నేను రు 700 లు మాత్రము తిరిగి వాపసుచేయవలసివచ్చినది.

ఈ పండిత నాగేశరావుగారు యిప్పటికిని బందరులో పెన్షను పుచ్చుకొనుచూ జీవించియేయున్నారు. నాకీయన మీాద కోపమేమియు లేక, త్రోవలో కనుపడినపుడు పలుకరించుచుందును. ఈయనమీాద బాలరామయ్య వేసిన డామేజస్సు వ్యాజ్యములో నేను తప్ప మరియెవ్వరును ప్లీడరుగా నుండక, నిరాకరించుటచేత నా స్నేహితుడు వెంకటరాయుడుగారు యేకారణముచేత నై తేనేమి తన పట్టుదల వీడి, యెవరి ఖర్చులు వారు భరించి, వ్యాజ్యము యెత్తివేసికొనేటట్లు తనకును నాకును క్లయంటైన బాలరామయ్యచేత ఒప్పించినాడు. ఈ నాగేశరావుగారితో తప్ప యీా ముప్పది సంవత్సరములలో కోర్టులలో యెంత నిర్భయముగ వాగ్వాదము జరుపుచుండినను యేడిప్యూటి కలెక్టరు, కలెక్టరు, జిల్లాజడ్జి, సబుజడ్జి, మునసబుతోగాని నేను జగడము పెట్టుకొనలేదు. నాలో యెంత రాజస తామసగుణములున్నను, అధికారులయెదుట మర్యాద తప్పి యెన్నడు ప్రవర్తించలేదు. వారందరు నాయందు భక్తి, భయము, విశ్వాసము, గౌరవము నుంచేవారు. మాలో లోపము లేనివారు యెవరునులేరు గనుక యెంత వాగ్వాదములు జరుగుచున్నను,అన్యోన్యహృదయములు నిర్మలముతో కూడుకొన్నపుడు యెట్టి చిక్కు సంభవించలేదు. ఈయుద్యోగస్థులలో కొంతమంది లంచగొండ్లున్నపుడు వారిండ్లకువెళ్లి రహస్యముగా యిది తగదనియు, జనులు విడ్డూరముగా చెప్పుకొనుటకు అవకాశమీాయవలదనియు మందలించుచుంటిని.

నే నెవరికిని వంగి వంగి సలాములు చేసి యెరుగను. నేను గవర్న మెంటు వారిచ్చు బిరుదులను, గౌరవపదములను కోరకపోగా, వారి పరిపాలనతో సంబంధించిన మునిసిఫల్, లోకల్ బోర్డు లలో ప్రజల తరఫున యెన్నుకొనబడుటకుకూడ నిరాకరించి, వానితోకూడ యెట్టి సంబంధము పెట్టుకొనలేదు.

ఈ ప్లీడరీవృత్తిని 1920 వ సంవత్సరములో గాంధిమహాత్మునకు బందరువచ్చి చేసిన ప్రోత్సాహమువలన నాస్వలాభము మానుకొని, ఆయన కిష్టము లేకపోయినను, ధర్మాదాయ దేవాదాయ సంరక్షణకొరకు, నేటివరకును, యీవృత్తిని వదలక, కోర్టులలో ఉచితముగా పని చేసిపెట్టుటకు వెళ్లుచున్నాను. ఈయుద్యమచరిత్రను యిటుతరువాత వచ్చు అధ్యాయములో విపులముగ వ్రాయుచున్నాను.

అధ్యాయము ౭.

దేవాదాయధర్మాదాయరక్షణ.

(1913–1931.)

ఆ 1911 వ సంవత్సరములో మద్రాసుకు మాపెద్దపిల్లవానిని చెన్నపట్టణము ప్రెసిడెన్సి కాలేజిలో చేరుటకు ఒక్కడినే పంపినప్పుడు నాస్నేహితులు కొందరు మద్రాసులోనే ప్రాక్టీసు మొదలుపెట్టుట మంచిదని సలహా నొసంగిరి. కాని,

నేను ద్రవ్యమును ఎక్కువగ సంపాదించకపోవుటచే నేను పట్టణములో అనవసరచిక్కులకు లోబడుదు నేమో యని నా స్నేహితుడైన వేమవరపు రామదాసుపంతులుగారిని వెళ్లమని పురికొల్పి పంపితిని. నేను వెళ్లినయెడల తాను బందరులోనే నిలచిపోదునని ఆయన చెప్పగా ఆయన నాకంటె చాలా చిన్నవాడును, తెలివైనవాడును, ఆస్తిపరుడును అగుటబట్టి నేను ఆయనకు అప్పీళ్లు పంపుచుండవచ్చుననియు ఆయన హైకోర్టు జడ్జీ కావచ్చుననియు మెంచి, నాప్రయాణమును విరమించుకొంటిని. ఆయన చెన్నపట్టణము వెళ్లినందుకు మెట్టి పశ్చాత్తాపము పొందనక్కరలేకుండ యిండ్లు, భూములు గాక రొఖఆస్తిని రెండులక్షల రూపాయిాల పైగా సంపాదించుకొని తన కుటుంబముతో సుఖముగా చెన్నపట్టణములో కాలము గడపుచున్నారు. ఈయన హైకోర్టు జడ్జీ కాకపోవుటకు రాజకీయాందోళనములో తగుల్కొనుటయే ముఖ్యకారణము. ఇప్పుడు సహకారోద్యమములో చాలా కష్టపడి పనిచేయుచున్నారు. ఈయన మంచివక్తయు, లేఖరియునగుటబట్టి ప్రజోపయోగకరమైన యుద్యమము లన్నిటిలో పాల్గొనుటకు సమర్థుడుగ నుండి తనశక్తివంచన లేకుండ పాటుపడుచున్నారు.

ఈయన చెన్నపట్టణము వెళ్లేటప్పుడు కృష్ణా కలెక్టరుగారి సాంక్షను నిమిత్తము యిందుపల్లి దేవస్థానమును గురించి పిటిషను పెట్టియున్నారు. సాంక్షను యియ్యబడినతరువాత

నేను బందరు సబుకోర్టులో O. S. 12 of 13 గా సబుజడ్జి త్యాగరాజయ్యరుగారి వద్ద ప్లయింటు దాఖలు చేసినాను. ఇదియే నాప్రథమస్కీము వ్యాజ్యము. దీనిని కొంతపట్టుదలతో నేను నడపితిని. నిత్యనైవేద్య ధూపదీపారాధనలకని యీ నామము స్టేటుమెంటులలో అర్చకులు వ్రాసికొన్నమాటలకు అర్థము చేయవలసివచ్చినది. సబుజడ్జీగారు పూర్ణముగా విచారించి యీనాములు స్వామివారికే యీయబడినవనియు, వాని మీద వచ్చు అయివజు స్వామివారికి కావలసిన కార్యముల కన్నిటికిని వినియోగించవలెననియు, అయివజునంతయు అర్చకులే తినకూడదనియు, దానిలో తగుమాత్రము వారిజీవనోపాధికి ఖర్చు చేయవలెననియు, యీఅర్చకులే మేనేజర్లుగా నుండుటకంటె వేరుగ ట్రస్టీలు యేర్పడుట మంచిదనియు తీర్పు చేసిరి. ఈతీర్పుమీద హైకోర్టుకు అప్పీలుచేయగా త్యాగరాజయ్యరుగారి తీర్పు మెచ్చుకొనుచు ముఖ్యన్యాయాధిపతి యగు ట్రాటరుగారు దానిని ఖాయపరచిరి. రెండవన్యాయాధిపతి కే. శ్రీనివాసయ్యంగారు కూడ ఆమోదించిరి. (31 మ. లా. జ. 202 పేజి) ఈ తీర్పు ఆధారముగా చేసికొని కె. కృష్ణమాచార్యులవారియొద్ద పెదముత్తేవి దేవాలయమునకు స్కీము వ్యాజ్యమువేసితిని. (O. S. 7 of 1915) ఇదికూడా హైకోర్టు వరకువెళ్లి స్కీము యేర్పరచబడినది. క్రమక్రమముగా 1925 సంవత్సరమువరకు జిల్లాలో నుండే పెద్దదేవాలయము లన్నిటికి ఆయాగ్రామస్థులు వచ్చి నాచేత ననేకవ్యా

జ్యములు వేయించి స్కీముల నేర్పాటు చేయించుకొను చుండిరి. ఇట్టి వ్యాజ్యములు గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలో హెచ్చినవిగాని, యీ పనికి ఉచితముగా ప్లీడర్లు తోడ్పడినగాని గ్రామస్థులకు ఉత్సాహము పుట్టదనియు, పని బాగుగా సాగనేరదనియు నేను కనుగొంటిని. ఒక్క కృష్ణా జిల్లాలోనే అనేక దేవాలయములకు స్కీముల నేర్పాటు చేయ వలసి వచ్చినది. నేను మామూలు ప్రాక్టీసు చేసికొన్నంతె కాలము యీ దేవస్థాన సంరక్షణకు తగినంత కృషి చేయజాల నని తోచినది. ధర్మరక్షకసభను చెన్నపట్టణములో సర్ సుబ్రహ్మణ్యయ్యరుగారు స్థాపించినట్లే స్థాపించవలెనని ప్రయ త్నించితినిగాని, నాకు యే ప్లీడరును తోడ్పడకపోయెను. ఇంతలో గాంధిమహాత్మకు బందరు వచ్చి కోర్టులను బహి ష్కరించవలయునని న్యాయవాదులకు బోధించగా వేమూరి రామచంద్రరావుగా రొక్కరుమాత్రము తనప్లీడరీ వృత్తిని మానివేసిరి. ఇంటివద్ద పంచాయితీకోర్టు పెట్టుకొని కొద్దిగా సంపాదించుకొనేవారు. నేను మొదటినుంచి రాజకీయవిషయ ములలో పాల్గొనుచున్నను, మహాత్ముని విధానమునం దంతగా నమ్మకము కుదరలేదు. అయినను రాజకీయస్వాతంత్ర్యము నకు కాకపోయినను, ఆత్మస్వాతంత్ర్యమునకైనను అది మా ర్గము చూపుచున్నదని యెంచి, ద్రవ్యార్జనను విరమించి, కోర్టు లలో ఉచితముగ దేవాదాయధర్మాదాయ సంరక్షణకు పని చేయనిశ్చయించి ప్రయివేటు పార్టీలతరఫున కేజులు పట్టనని

1921 సంవత్సరములో వార్తాపత్రికలలో ప్రచురించితిని. అప్పటినుండియు స్వరాజ్యవాదులు శాసననిర్మాణసభల నెట్లు బహిష్కరించక వానిలోకిపోయి వానిని భగ్నముచేయుట కెట్లు ప్రయత్నించిరో ఆవిధముగనే కోర్టులద్వారానే స్కీముల నేర్పాటుచేసి మన దేవాదాయధర్మాదాయములను మతవిద్య, జాతీయవిద్యల కుపయోగపడునట్లు చేయవలెననియు, కోర్టులకు వచ్చు పార్టీలను పంచాయతీసభలకు పంపుచుండవలెననియు నేను సంకల్పించితిని.

అనేకమంది మేధావంతులున్న బందరు పట్టణములో కోర్టులలో నిలవయున్న వ్యాజ్యములను మధ్యవర్తులగుండా గ్రామస్థులు పరిష్కారము చేసికొందురేమో యని ఒకపంచాయితీ కోర్టుబల్లను మా యింటిగోడకు రెండు సంవత్సరములు తగిలించి నేను నా దేవాదాయధర్మాదాయపని నిమిత్తము కోర్టునకు వెళ్లినప్పుడెల్లను పార్టీలను రమ్మనుమని బోధ చేయుచుంటిని. ఒక్క కేజులో మాత్రము యీ రెండుసంవత్సరములలో నాకును, మరియిద్దరు హైకోర్టు వకీళ్ళకును ఉభయ పార్టీలు పంచాయితీఖరారునామా వ్రాసియిచ్చిరి. మేము విచారించి, తీర్పుయిచ్చి ఉభయపార్టీలకు చదివి వినిపించిన తరువాత వారిలో కొంచముగా ఓడిపోయిన ఒకపార్టీ మమ్మును తీర్పుచెప్పక నిలుపుదల చేయవలెననియు, ఆర్బిట్రేషన్ వదులుకొంటిననియు మా ముగ్గురుమధ్య వర్తుల పేరను రిజస్టర్డు నోటీసుపంపించెను. తుదకు కోర్టులో మా తీర్పునుగురించి

వ్యాజ్యముజరిగి మా సాక్ష్యముమీద డిక్రియయినది. ఈ పంచాయితీదార్లు పక్షపాతమువహించిరని, కోర్టులో వ్యాజ్య ములు వేయుటయు, వారు తమ నడతనుగురించి కోర్టులో సాక్ష్యమిచ్చుటయు సంభవించుచుండుట తప్ప, యెట్టిలాభము కలుగలేదని యెంచి మా యింటికి కట్టుకొన్నబల్లను బ్రద్దలు గొట్టి తీసిపారవేసితిని. అహంకారపూరితులై, స్వార్థపరులై, ఒక్కవాళ్ళను హైకోర్టువరకు యీ జూదములో లాగి అన్యా యముగ విత్తమార్జనచేయుటకు గ్రామపెద్దలే సిద్ధముగా నున్న పుడు వీరు పంచాయితీల తీర్మానములకు ఒప్పుకొందురను మాట ఒట్టి కల్లయని ధ్రువపడినది. కాబట్టి కోర్టులకుపోయి దేవాలయములు, సత్రములు మొదలగు పబ్లీకుసంస్థాపన లయి నను మంచిపునాదుల మీదనుంచుటకు ప్రయత్నించి, నేను బందరులో 1924 వ సంవత్సరము ఆఖరువరకు, దావాలువేసి రిశీవర్లనుగాని ట్రస్టీలనుగాని నియమింపజేసినవి కొన్నిటిని ఈ క్రింద పొందుపరచుచున్నాను.

సంవత్సరము	సాక్ష్యము నంబరు	గ్రామము	సంస్థాపనము	సాలువారీ అయివజు
1913	12	ఇందుపల్లి	విష్ణాలయము	3000
1915	7	పెదముక్తేవి	శ్రీలక్ష్మీపతిస్వామివారు	4500
1917	20	కరఅగ్రహారము	శ్రీసోమేశ్వరస్వామి	1000
1917	11, 12	మచిలీపట్టణము గొడుగుపేట	శ్రీగోపాలస్వామివారు	4000
1918	2	గురుజాడ	శివాలయము	1500
1918	3	గురుజాడ	విష్ణాలయము	1500
1918	40	మచిలీపట్నం బచ్చుపేట	శ్రీవేంకటేశ్వరస్వామివారు	8000
1918	56	కొతరం	శ్రీగాతమేశ్వరస్వామివారు	1000

సంవత్సరము	నాస్త్రాన్ము నంబరు	గ్రామము	సంస్థాపనము	సాలువారీ అయివజు
1918	57	కొతరం	విద్యాలయము	1000
1919	14	గుడివాడ	బ్రాహ్మణసత్రము	1600
1919	78	గుడివాడ	శ్రీ భీమేశ్వరస్వామి వారు	2500
1920	7	గురుజ	శ్రీ మదనగోపాలస్వామి వారు	2000
1920	37	గుడివాడ	శ్రీ ఆంజనేయస్వామి	1000
1920	24	మచిలీపట్టణము రాబర్టుసన్ పేట	శ్రీ రామలింగేశ్వరస్వామి వారు	1500
1920	66	చేతవోలు	విద్యాలయము	1500
1921	60	పుయ్యూరు, బెజవాడ వగైరా గ్రామాదులు	మాడపాటి వేంకటేశ్వరరావుగారి ధర్మసంస్థాపనము	10000

1921	48	మచిలీపట్టణము ఖొజ్జిల్లి పేట	శ్రీ నాగేశ్వరస్వామివారు	1700
1921	48	గూడూరు	శ్రీ రామలింగేశ్వరస్వామివారు	2000
1921 1922	29 12	వడాలి	శ్రీ జగన్నాథస్వామిరువారు	
1921	51	నండివాడ	విష్ణాలయము	800
1922	80	దండిగానివూడి	ధర్మచెరువు	400
1922	50	మచిలీపట్టణము రాబర్టుసన్ పేట	శ్రీ రంగనాయకస్వామివారు	2000
1922	23	అంగలూరు	శ్రీఅమరేశ్వరస్వామివారు	1500
1922	83	మోటూరు	శివాలయము	1000
1923	32	దండిగానివూడి	మరియొక ధర్మచెరువు	400
1923	12	శాయపురం	శివాలయము	800
1923	34	కలిదిండి	విష్ణాలయము	1200
1924	20	మండవల్లి	విష్ణాలయము	1000
1924	23	మచిలీపట్ణం,గొడుగుపేట	శ్రీవేంకటేశ్వరస్వామివారు	1500

సంవత్సరము	దస్త్రము నంబరు	గ్రామము	సంస్థాపనము	సాలువారీ అయివజు
1924	3	కాటూరు	విష్ణాలయము	800
1924	25	ఆకులమన్నాడు	విష్ణాలయము	1200
1924	68	మెలమర్రు	శివాలయము	1500
1924	69	మెలమర్రు	విష్ణాలయము	1200
1924	41	గొల్లపల్లి	విష్ణాలయము	4000
1924	20	పమిడిముక్కల	శివాలయము	1500
1924	41	విన్నకోట	విష్ణాలయము	3000
1924	27	వెంట్రప్రగడ	శివాలయము	1000
1925	1	ద్వారకా తిరుమల	శ్రీ వేంకటేశ్వరస్వామి	25000
1925	51	కాటూరు	విష్ణాలయము	1000
1925	7	గుడివాడ	శ్రీ గోపాలస్వామివారు	3000
1926	105	శింగరాయపాలెం	విష్ణాలయము	4000

కృష్ణాజిల్లాలోని దేవాలయములకేగాక, గుంటూరు నెల్లూరు, గోదావరి జిల్లాలవారికి సలహా లనుదినమును యిచ్చుచు, వీరినిగురించి వ్యాసములు వార్తాపత్రికలకు వ్రాయుచు, కలెక్టర్లకు పెర్మిషన్‌పిటీషనులు, ప్లయింటు కాపీలు ఆన్సర్లు వ్రాసిపెట్టుచుంటిని. నేను మచిలీపట్టణము కోర్టుల జూరిసుడిక్షనులోని కేజులను స్వయముగా నడుపుచు యితరకోర్టులలో యిట్టి కేజులలో ఉచితముగా నావలెనే పని చేసిపెట్టుమని ప్లీడర్లను ప్రార్థించినాను. గుంటూరులో గోవిందరాజుల శ్రీనివాసరావుగారిని, బాపట్లలో కొండా కోటయ్యగారిని, బెజవాడలో పెద్దిభొట్ల వీరయ్యగారిని, యేలూరులో వల్లూరి కోదండరామయ్యగారిని, నరసాపురములో వల్లూరి వెంకటరావుగారిని, రాజమహేంద్రవరములో వీరఘంట లక్ష్మీనృశింహ్వాంగారిని, కాకినాడలో లక్కరాజు సుబ్బారావుగారిని నే నేర్పరుచుకొంటిని. కేజులలో, కోర్టువారిచ్చు ఫీజులను వారే తీసికొనవచ్చుననియు, విచారణరోజులలో నేను రావలసియుంటె, వచ్చెదననియు వారికి వ్రాయుచుంటిని. గొప్ప దేవాలయములకుతప్ప తక్కినవాని కన్నిటికిని కలెక్టర్ల సాంక్షనులు తీసికొనుచుంటిని. నా పెద్దకొమారుడు కృష్ణమోహన్ యమ్. యె., బి. యల్. గారును, ఆయన మామగారు వేమవరపు రామదాసుగారును, చెన్నపట్టణములో ప్రాక్టీసు చేయుచుండుటచే, వారిసహాయము నాకు తరుచుగా అప్పీళ్లలో కావలసివచ్చుచుండెను. రామదాసుగారు మాటి

మాటికి గ్రామాంతరములకు కేజులమీదనే పోవుచుండుట చేత పార్టీలకు యిబ్బంది తటస్థపడుచుండుటవలన పి.ఆర్. గణపతయ్యరుగారిని మా పిల్లవానితో జత చేయవలసివచ్చెను.

1925 వ సంవత్సరములో దేవాలయపుబిల్లు ప్యాసైనది. అధిక జీతములు తీసికొను కమీషనర్లకు పై సూపర్వైజన్ తప్ప యెట్టి యధికారమును చట్టమునుబట్టి లేకపోవుటచే, వారు దేవాలయపరిపాలనలో అసమర్థులగుచున్నారు. ఇది సాకు చూచుకొని అర్చకులు, దేవాలయపుభూములు తమవే యనియు, లేక అవి తమ సర్వీసుమాన్యములనియు, వాదనచేసి భూములను స్వాధీనపడనీయకుండ నున్నారు. బోర్డువారు స్కీములను కాకితములమీద వ్రాసి, తమ రేర్పరచిన ట్రస్టీల కిచ్చి వారిని కోర్టులలో పెట్టుబడిపెట్టి అర్చకుల నుండి భూములను స్వాధీనపరుచుకొండని చెప్పుచున్నారు. వారి సాంక్షను యిస్తేనేగాని, నేను స్కీముదావాలు యీ యాక్టుక్రింద వేయకూడదు. తమకు అందువలన పరువునష్టమని తమరే స్కీములను ప్యాసు చేసి, ట్రస్టీలను కోర్టులో స్వాధీనమునిమిత్తము పిటీషన్ పెట్టమని చెప్పెదరు. అట్లు పిటీషను పెట్టగా, అర్చకులు భూములు తమవేయని నిర్ధారణ చేయుటకు డిక్లరేటరీదావాలు యింజక్షనులు చేయుచుందురు. ఇప్పుడివి వందలకొలది రాజమండ్రి, యేలూరు, గుంటూరు జిల్లాకోర్టులలో పెండింగులో నున్నవి. వీరికిని, వీరి తాబేదార్లకును, యెస్టాబ్లిషుమెంటుకును, ప్రయాణపు ఖర్చులకును,

సొమ్ముచాలక గవర్నమెంటువారివలన లక్షలకొలది ఋణము చేసి,దానిని వాపసు చేయవలసినదని కోరుచు తమకును, తమ కమిటీలకును సులభముగా కమీషన్ రాబట్టుకొనుటకై దేవాలయఆస్తిని అమ్మించుటకు అధికార మీయవలసినదని యిప్పుడొక సవరణబిల్లును శాసనసభలో తెప్పించుకొని యున్నారు. ఇది యీ రోజుననే ఆక్టుగా ప్యాసైనది. ఈ కారణముచే నాకు దేవాలయములనుగురించి కోర్టులకు తరుచుగా పోవుట తప్పినది. సత్రములకు, వనంతోటలకు, మామూలు స్కీము లేర్పాటుచేయుటకు కోర్టులకు పోక తప్పదు. ఈ యాక్టుకనూలంకషముగ మార్చినగాని దేవాలయములు తప్పక దుస్థితిలోకి వచ్చును. ఇదివరకే ప్రజలలో దైవభక్తిలేక, గ్రామములు పంచమహాపాతకపట్టణములై సగుణోపాసనను నిరసించి, విద్యావిహీనులైన పూజాదులచే మేనేజి చేయబడు దేవాలయములును దర్శించక, శూన్యగృహములుగ చేయుచున్నారు. అర్చకులకుకూడ నోట మన్నుగొట్టి, పలుకుబడిరహితులే దేవాలయముల యీనాముల మీద వచ్చు అయివజును మిర్రింగివేయుచు, దానివిషయమయే గ్రామములో పార్టీలు యేర్పడుచున్నవి. దీనికితోడు చిల్లరఆఫీసర్లు స్వల్పజీతములకు బోర్డువారిక్రింద పనిచేయుచు, చేయి జాపి, ట్రస్టీలను పీడించుటకు తప్పక మొదలిడుదురు. వీనిని కోర్టుక్రింద చేర్చినయెడల ట్రస్టీలు, ఆనరెరీమెంబర్లు గల కమిటీల అదుపాజ్ఞలలోనుంటూ యీ కోర్టులకు వారి

పిచ్చియార్డర్లమీద అప్పీలు చేసికొనుటకు తగిన యేర్పాటు లుండును. ప్రతి దేవాలయములోను దేవుని కల్యాణము మొదలగువానికి ఖర్చులు తగ్గించి, తగిన పండితుల నేర్పరచి, హైందవజ్ఞానవిజ్ఞానమును యీ దేవాలయములో ప్రజలలో వెదజల్లుచుండుటకు వీలగును. ఈ దేవాలయపరిపాలనను దేశ కాలానుసారముగ మార్చక, క్రమముగా అవి శిథిల మగు నట్లు యీ బోర్డును, కమిటీలును చేయుచున్నారని వీరి నడత వలన సూచింపబడుచున్నది. ఈ కరువుకాలములోకూడ వీరి కింతంత జీతము లెందుకో, జీతములకు తగినపని వీ రేమిచేయ గలిగిరో దైవమునకే యెరుక. తమకు కమీషన్ యెంత సులభముగా వసూలుచేయవచ్చునా, గవర్నమెంటువద్ద అప్పు చేయకుండా, తమ జీతముల నెట్లు సంపాదించుకొనెదమా యను కోరికతప్ప వీరికి మరియొక యాలోచన యున్నట్లు కనుపడదు.

అధ్యాయము ౮

జాతీయ విద్యాసంస్థాపనల పోషణము

బంగాళా దేశ విభజనవలన కలిగిన ప్రజాందోళన సమయములో 1905 వ సంవత్సరములో కాశీకాంగ్రెసునకును 1906 లో కలకత్తాకాంగ్రెసుకును, 1907 లో సూరతుకాంగ్రెసు

కును వెళ్లియుంటిని. జాతీయపాఠశాలలను ప్రతిచోటను నెల కొల్పవలెనని కాంగ్రెసువారు తీర్మానము చేసిరి. బంగాళా దేశములోను, యిండియా యితరప్రాంతములలోను అట్టివి స్థాపించబడుచుండెను. మచిలీపట్టణములో మా కందరకును ముఖ్యస్నేహితుడును, మంచి ఆదర్శములుగల మేధావంతుడును, త్యాగమూర్తియు నగుకోపల్లె హనుమంతరావు యమ్. యే. బి. యల్. గారు తన గవర్నమెంటు ఉద్యోగమును, తరువాత తన ప్లీడరీవృత్తినికూడ వదులుకొని ఆంధ్ర జాతీయకళాశాల స్థాపనకు దేశాటనము చేయమొదలిడిరి. ఆయనకు తోడు ఆయన ప్రాణమిత్రుడు భోగరాజు పట్టాభి శీతారామయ్య బి. యే. యం. బి. సి. యమ్. గారు ఉన్నపుడు కార్య మేల నెరవేరదు? నేనుకూడ ఉడతాభక్తితో నా ప్లీడరీవృత్తిలో సావకాశము చూచుకొని, ధనమునుగాని, భూమినిగాని కొంచము కొంచము సంపాదించగలిగితిని కాని మొత్తముమీద రాజధానిలో నుండుపెద్దమనుష్యు లందరి యొద్దకు బోయి ధనము సంపాదించుభారము హనుమంత రావుగారిమీదనే పడినది. పాఠశాలవరిపాలనలో పట్టాభి శీతారామయ్యగారు మిక్కిలి పాటుపడుటయేగాక, చాణుక్యునివంటి గడుసుపిండ మగుటచే హనుమంతరావుగారు 1922 సంవత్సరములో అకాలమృత్యువువాత బడినను యీరోజు వరకు ఎన్నికష్టపరంపరలు వచ్చినను దానిని నిర్వహించుకొని వచ్చెను. వీ రిద్దరు నాలుగులక్షల రూపాయీల ఆస్తిని సంపా

దించగలిగిరి. ప్రాతిపదికలో మేము వెయ్యేసిరూపాయీలు వేసికొంటిమి. హనుమంతరావుగారు చనిపోయినతరువాత ఆయన స్మారకనిధికి రు 1116 లు యిచ్చితిని. మా పట్టాభి శీతారామయ్యగారు ఆనిధికి తా నొక్కఁడు నలువదివేలరూపా యీలు సంపాదించి స్థిరాస్తి కొన్నారు. పిచ్చి కుదిరినగాని, పెండ్లి కుదరదు. పెండ్లి కుదిరినగాని పిచ్చి కుదరదన్నట్లు కళాశాల నడపుచుండినగాని ధనము చేకూరదు; ధనమున్న గాని కళాశాలజనుల నాకర్షించునట్లు చేయలేము. మేము మొదట వేసికొన్న సొమ్మంతయు కళాశాలస్థాపనకే సరి పోదాయెను. తరువాత దాని పాలనలో కొంత ఋణము చేసినపుడు హనుమంతరావుగారు ఆనీబెజంటుదొరసానిగారి నుండి పదిహేనువేలరూపాయీలు తెచ్చినారు. తిరిగి ఋణ మైనపుడు పట్టాభి శీతారామయ్యగారు మహాత్మ, గాంధి గారిని, బజాజుగారిని పట్టుకొని తిలకుఫండునుండి యిరువది యైదువేల రూపాయీలను తీసికొని రాగలిగెను. దీనికి కార ణము ఆంధ్రదేశములో తిలకుఫండు సంపాదనలో యితరజిల్లా లలోకంటె కృష్ణాజిల్లాయే అగ్రస్థానము వహించుట. ఆ ఫండుకు నేను రు 1600 లు యిచ్చి, నా క్లయంటైన గురజ కాపరస్తుడు ఉప్పలపాటి బ్రహ్మయ్యగారివలన మరియొక రు 1500 లు వేయించితిని. ఈ కళాశాశాలకు హనుమంత రావుగారు 1903 సంవత్సరము మొదలు 1922 సంవత్సరము పిబ్రేవరివరకు రాత్రింబగళ్లు కష్టపడి, తన ప్రాణములను సమ

ర్పించెను. ఈయన పసితనములో గొప్ప మేధావంతుడై యుండియు, ద్రవ్యార్జనను తృణీకరించి దేశసేవకు ప్రాణముల నర్పించిన ధీరుడు. ఈయనయెడల నాకు గలభక్తిని చూపుటలో నాకు యింకను తృప్తి చాలదు. నేను యిప్పటికిని ఆ పాఠశాల పరిపాలకవర్గములో నొకడను.

ఎట్టి యాదర్శములతో దానిని మొదట స్థాపించితిమో వానిని మామూలుస్కూళ్ళలోకూడ యిప్పుడు ఆచరణలో పెట్టబడుచుండుటచే మేము మూడు సంవత్సరములనుండి యీమధ్య వచ్చిన పాలకవర్గముతో పోరాడి, మా యనుభవలబ్ధమైన విధానమును 1931 సం॥ ఆగష్టునుండి దీనిలో నెలకొల్పగలిగితిమి. ఇంతటినుండి యిది జాతీయసేవకులను తయారుచేయగల విద్యాలయమై మెడకు గుదిగ్రగానున్న యింజనీరుశాఖను మచిలీపట్టణము మునిసిపాలిటీవారిపరము చేయబడినది. ఇచ్చట, హిందీ, ఖద్దరువస్త్రములు నేయుట, వడకుట, తివాచీనేత, చిత్రలేఖనము, డ్రాయింగుతో పాటు నానాదేశచరిత్రలు, ఆర్థిక సాంఘిక రాజకీయ, సారస్వతాది విషయములను నేర్పుటకు, నెలకు కనీసము వచ్చు నాలుగువందలరూపాయీలకుతగినట్లు ఉపాధ్యాయగణము నేర్పరచితిమి.

నా వియ్యంకుడు వేమవరపు రామదాసుగారు, బెజవాడదగ్గర రాయనపాడుగ్రామములో తనకు కొంతవల్లపు భూమియుండగా దానికి సమీపమున నూరుయెకరముల మెట్టభూమి అమ్మకమునకురాగా సగము తనకును, సగమునాకును,

ఘంటసాలకమ్మవారు నా క్లయింట్లగు తాడేపల్లివారి కుటుం బము నొద్దచేసిన ఋణమును తీర్పుపద్ధతిమీద దానిని కొం టిని. నా భాగము సుమారు 57 యకరములకు నేను రు 4500 లు యిచ్చినాను. మొదట సంవత్సరము ఒక్కంటికి రు 350 వచ్చినదికాని యీ భూములు యితరభాగస్థుల వాటాలతో కలసి, పంపిణీకాబడనందున ఆదాయమును సరిగా రయితు లిచ్చుట జరుగలేదు. అప్పుడు తక్కినభాగస్థులు, మేమును, యెవరిభూములు వారు విడగొట్టుకొంటిమి. నేను ప్లీడరీవృ త్తిని మానివేసి బందరునుండి సంసారములేవనెత్తుకొని ముందు తెలియజేయబోవు కారణములవలన కోవూరుకు వచ్చిన తరు వాత యీ భూమిని శాశ్వతముగా ప్రజోపయోగకరమున కుపయోగించవలెనని యెంచి అప్పటికి బెజవాడలో రామ మోహన్ ఆయుర్వేదధర్మవైద్యశాలయు, కళాశాలయు, ఒకరిజస్టర్డు కమిటీవారి పరిపాలనలో నుండుటచే దాని పోష ణకు యిచ్చివేయదలచితిని. బెజవాడ, ఆంధ్రదేశమునకు వచ్చు అనేకరైళ్లకుకూడలి స్థానమై మధ్యగానుండుటచేతను, బీదలు అనేకదేశములనుండి కృష్ణాస్నానమునకు వచ్చి దుర్గామల్లిఖా ర్జునుల దర్శనమునకు వచ్చుచుండుటచేతను, వైద్యసౌకర్య ములు వారికుచితముగా కలుగజేయుట ముఖ్యావసరము ఇది గాక, నాకు బెజవాడమీద ప్రీతిమెండు. నా మీద మీర్జాపు రముజమీందారు క్రిమినల్ చర్యలను తీసికొన్నపుడు నాస్వస్థల మగు బందరులో కంటె వేయిమడుంగులు నా యెడల అక్క-

డస్నేహితులు మెక్కువసానుభూతిని కనుపరచిరి. దానిని నే నెప్పుడును మరువను. నాజీవితకాలములో గొప్పరోగములు—రక్తవిరేచనములు, తలనొప్పి, శూలనొప్పి—యీ మూడు మాత్రమే వచ్చినవి. ఈ మూటినికూడ ఆంగ్లేయఘనవైద్యులు కుదర్చలేనపుడు, ఆయుర్వేదవైద్యమువలననే నివారింపబడినవిగాన, నేను యీ రాయనపాడు, జక్కంపూడి గ్రామములలో బెజవాడ కతిసమీపముగ ఒక్కచోటనే యున్నందున దాని నంతయు ది 8-8-1925 తారీఖున రిజస్టర్డు ట్రస్టు దస్తావేజుద్వారా శ్రీరామమోహన్ ఆయుర్వేదధర్మవైద్యకళాశాలసంఘమువారి పరముచేసితిని. దీనిమీద సాలుకు కనీసము రు 500 వచ్చుచున్నది. ఇకముందు యింకను మెక్కువరాగలదు. సదరు దస్తావేజును ఈ క్రింద పొందుపరచుచున్నాను.

(1) రు 5000-0-0 అయిదువేలరూపాయల కిమ్మతుగల స్థిరాస్థికి డిక్లరేషన్ ఆఫ్ ట్రస్టుదస్తావేజు.

(2) 1925 సం॥రం 8 దవ ఆగస్టుతారీఖున,

(3) వ్రాసియిచ్చినది—పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు కాపురస్థులు, బ్రాహ్మణులు, హైకోర్టువకీలు. వల్లూరు వెంకటకృష్ణయ్యపంతులుగారి కుమార్డు సూర్యనారాయణరావు.

(4) వ్రాయించుకున్నది. సొసైటీసు రిజష్ట్రేషన్ ఆక్టు XXI of 1860 ప్రకారం రిజష్టరీకాబడి బెజవాడ సబుడిస్ట్రిక్టు యిలాకా బెజవాడ గ్రామంలో స్థాపించబడిన శ్రీరామమోహ

నాయుర్వేదధర్మవైద్యశాల సంఘముయొక్క అధ్యక్షుడు గారు.

(5) దస్తావేజువివరం—బెజవాడ బకింగుహాంపేటలో సొసైటీసు ఆక్టుప్రకారం నెం 5 రు ఆఫ్. 1920-1921. Dated 12-10-1920. గా రిజష్టరుకాబడిన శ్రీ రామమోహన ఆయుర్వేదధర్మవైద్యశాలసంఘమునకును, దరిమిలా ఈ సంఘమువారు స్థాపించిన ఆయుర్వేదకళాశాలకును యీ క్రింద ఉదహరించిన షెడ్యూలుదాఖలా నాస్వార్జితమగు భూములను యిందుమూలముగా డెడికేటుచేయడమయినది. యీ భూములమీద వచ్చు నికరాదాయమంతయు కొద్దిగానుండినను, గొప్పగానుండినను, పై రెండుసంస్థాపనములకు సమానముగాను శాశ్వితముగాను ఖర్చుపెట్టుచుండవలెనుగాని సదరు ఆస్తిని ఎన్నటికిని ఎట్టిసందర్భములలోకూడా ఏ విషయమైన అన్యాక్రాంతము చేయకూడదు. అయిదు సంవత్సరములకంటె ఎక్కువకాలమునకు కౌళ్లకియ్యకూడదు. యీ పైధర్మముల పరిపాలకవర్గమువారిలో ఎట్టిమార్పులు జరుగుచున్నను యీ ధర్మసంస్థాపనములు జరుగుచున్నంతకాలము షెడ్యూలు దాఖలాఆస్థి సదరు సంస్థాపనములకు జరుగుచుండవలెను. యీ సంస్థాపనములలో ఆయుర్వేదకళాశాల ఎప్పుడైనను కాలకర్మవశముచేత నశించినయెడల యిందునిమిత్తం వ్రయ

పరచవలసిన సగము ఆదాయమును మరియొక ఆయుర్వే దకళాశాలయందు విద్య నభ్యసించు విద్యార్థులకు వేతనముల (Stipends) నిమిత్తం వినియోగపరుచు చుండవలెను.

స్థిరాస్థి షెడ్యూలు. బెజవాడ సబుడివిజను యిలాకా రాయనపాడు గ్రామములో.

(1)	డి. నెం 261 రు య. 31-94 శెంట్లలో	య. శెం.
	తూర్పువైపు శేరీమెరక	2—45
(2)	డిటో నెంబరులో దక్షిణపువైపు శేరీమెరక	7—70
(3)	డి. నెం 262 A రు య. 11-18 శెంట్ల లో ఉత్తరపువైపు శేరీమెరక	8—70
(4)	డి. నెం 247 రు లోని య. 14-77 శెంట్లలో పడమరఖండం శేరీమెరక	7—0
	వెరశి	25 — 85

డిటో సబుడివిజను యిలాకా జక్కంపూడి గ్రామములో డి. నెం 107/1 రులో య. 28-2 శెంట్లు శేరీమెరక జుమలా రాయనపాడు జక్కంపూడి గ్రామములలో య. 53-87 శెంట్ల శేరీమెరక భూమిపైన ఉదహరించిన య. 53-87 శెంట్ల భూములమీద వచ్చుఅయివజును మాత్రము పైన చెప్పిన ధర్మములకు ఆ చంద్రార్కముగా వినియోగపడవలెను. ఈ ఆస్థిని యిదివరకే సదరు సంఘమునకు స్వాధీనపరచడమైనది గనుక సదరు సంఘమువారు సదరుభూములను అమరకపరుచు

కోవలెను. యింతటనుండి సదరు సంఘము పేరు సర్కారులెఖ లలో చేర్పించుకుని సదరు భూములమీాద సర్కారువారికి సాలియానా చెల్లించవలసిన అమాం బాపతు పన్నులను యిచ్చుకొనుచూ సరిగా మేనేజి చేసుకుని ధర్మమును శాశ్వి తముగా జరుపవలసినది. యిది నా మనస్ఫూర్తిగా వ్రాయించి యిచ్చిన డిక్లరేషన్ ఆఫ్ ట్రస్టు దస్తావేజు.

యిందుకు సాక్షులు.

1. బలభద్రపాత్రుని వెంకట్రామయ్యవ్రాలు
2. శంకర వెంకట్రామయ్యవ్రాలు

వల్లూరి సూర్యనారాయణరావు

దస్తూరి బొడ్డపాటి వెంకటప్పయ్య

నాకు గన్నవరం తాలూకా పెదమద్దాలి గ్రామములో పూర్వార్జితము బాపతు య. 1-75 శెంట్లు మెట్ట సర్వదుంబా లాయీనామును సుమారు 350 గజముల నివేశనస్థలమును కలదు. ఈ భూమిమీాద సాలుకు రు 15 ల కంటె నికరాదా యము నా కెన్నడునురాలేదు. ఇది పల్లపుహెడ్డుక్రింద త్వర లోరాగలదని గ్రామస్థులు చెప్పుటచే, 1925 వ సంవత్సర ములో దీనిని ఆ గ్రామశివాలయ విష్ణాలయములకు సమాన ముగా చెందునట్లు రిజస్టర్డుట్రస్టు దస్తావేజువ్రాసి మా వల్లూరి వారినే ట్రస్టీలుగా యేర్పరచితిని. నా నివేశనస్థలముకూడా సదరు దానపట్టాలోచేర్చి స్వాముల ఉపయోగమునిమి త్తము పుష్పవనము, తులశివనము, మారేడుచెట్లు మొదలగునవి పెంచి, మా వంశీకుల పేరుమీాద నిత్యపూజ చేయుచుండు

లాగున యేర్పరచితిని. సదరు దస్తావేజును యీక్రింద పొందు పరచుచున్నాను.

రు 1000-0-0 పదివందల రూపాయిల కిమ్మతుగల స్థిరాస్తి శెటిలుమెంటు దస్తావేజు. ఆన 1925 సం॥ ది 23 సెప్టెంబరు తారీఖున కృష్ణాడిస్ట్రిక్టు పామరు సబ్ రిజిష్ట్రారు యిలాకా పెదమద్దాలిగ్రామములో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వరస్వామి శ్రీ వుద్దండ్రాయస్వామి వార్లకు తూర్పుగోదావరిజిల్లా యర్నగూడెం తాలూకా కొవ్వూరు కాపురస్తులు బ్రాహ్మణులు హైకోర్టు వకీలు 60 సంవత్సరములు వయస్సుగల వల్లూరు వెంకటకృష్ణయ్యగారి కుమారుడు సూర్యనారాయణరావు వ్రాయించి యిచ్చిన శెటిలుమెంటు దస్తావేజు—

కృష్ణాడిస్ట్రిక్టు పామరు సబ్ రిజిష్ట్రారుయిలాకా పెదమద్దాలిగ్రామంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వరస్వామి, శ్రీ వుద్దండ్రాయస్వామివార్ల దేవాలయములలో నా పేరను నా కుటుంబమువారిపేరను శాశ్వతముగా సంవత్సరమునకు ఒకసారిఅయిననూ సేవ జరిగించుటకు నా పితురార్జితమగు యీ క్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలాఆస్తిని నేను యిందుమూలముగా శ్రీ స్వామివార్లకు సమర్పించుకున్నాను. యీ ఆస్తిమీద ప్రతిసంవత్సరమువచ్చు అయివేజును సదరు యిద్దరు స్వామివార్ల సేవలకు చెరిసఖముగా యిచ్చుటకున్నూ సదరు ఆస్థిని సరిగా మేనేజిచేయుటకున్ను పెదమద్దాలిగ్రామ

కాపురస్తులున్ను, బల్లిపఱ్ఱు గ్రామకర్ణంగారున్ను అయ్ని వల్లూరు కామేశ్వర్రావుగారిని ప్రధమ ట్రస్టీగా మూడు సంవత్సరములవరకు నియమించడమయినది. యీ గడువు కాలము ముగిసినతరువాతగాని లేక యీ లోపలనే యే కారణమువల్లనయిననూ ట్రస్టీపదవి కాళీఅయినప్పుడుగాని యీ పెదమద్దాలి గ్రామంలో కాపురముచేయుచున్న మా వల్లూరి వారి కుటుంబములలో చేరి ఆ యింటిపేరుగల అవిభక్త కుటుంబములలోని వారుగాని విభక్తకుటుంబములలోనివారు గాని మేజర్లుఅయ్ని పురుషులు అందరుకలసి వారిలో మెజార్టీ వారి తీరుమానం ప్రకారం మూడేసిసంవత్సరముల కొకసారి ఒక్కట్రస్టీనిమాత్రమే అప్పాయింటు చేసుకొని ఆయనచేత యీ ట్రస్టుఆస్తిని మేనేజిమెంటు చేయించుచు ఆయనవలన లెక్కలు పుచ్చుకొనుచుండవలెను.

యీ ఆస్థిమీద యెంత కొద్దిఅయివేజు వచ్చిననూ దీనిని యెన్నటికిని విక్రయించకూడదు. తాకట్టు పెట్టకూడదు. అయిదుసంవత్సరములకంటె యెక్కువకాలమునకు కవుళ్లను యివ్వకూడదు. యీ ఆస్తియంతయు పైన పేర్కొనబడిన మొదట ట్రస్టీగారు స్వాధీనపరుచుకొని అమలు జరుపుచుండవలెను.—యీ క్రింద వుదహరించిన షెడ్యూలులోని నివేశ్న స్థలములలో వుభయస్వాములకు పుష్పములు, మారేడుదళములు, తులసిదళములు మొదలగునవి కావలెనుగనుక యీ స్థలముకుచుట్టూ ప్రహారీగోడలుపెట్టించి పుష్పవనం తోటవే

యించవలెను. వీలువున్నయెడల కొంతభాగములో సత్రము కట్టించవలెను. దేవుళ్లు వేంచేయుటకున్ను బాటసారులు దిగుటకున్ను యీ సత్రం ఉపయోగపడుచుండవలెను. యీ ధర్మము ఆ చంద్రార్కముగా జరుగుచుండవలెను. యిది నా మనస్ఫూర్తిగా వ్రాయించిన శెటిలుమెంటుదస్తావేజు—

షెడ్యూలు.

(1) కృష్ణాడిస్ట్రిక్టు పామర్రుసబ్ రిజిష్ట్రారు యిలాకా పెదమద్దాలిగ్రామంలో తూర్పున మద్దాలి శేషమ్మ వృద్ధండార్రియుడుగార్ల యీనాంభూమి, దక్షిణం వల్లూరి రామారావుగారి యీనాంభూమి, పడమర చల్లా పున్నమ్మ వల్లూరు లక్ష్మీపతివగైరాలభూమి, వుత్తరం లోకల్ ఫండు రోడ్డు యీ హద్దులమధ్యస్తమైన రీసర్వే నెం 167 రు య. 3-70 శెంట్లలో నాపెదతండ్రి మనుమల సఖభాగం వుత్తరమునగాక నా సఖభాగం దక్షిణవైపు య. 1-85 ఒక యకరం యనభయిఅయిదు శెంట్ల సర్వదుంబాల మెర్క యీనాం భూమిన్ని—

(2) సదరు పెదమద్దాలిగ్రామంలో కాలీస్థలముకు హద్దులు—

తూర్పు నూతక్కి బసవయ్యగారిస్థలం, దక్షిణం రాజవీధి, పడమర దాసరి అప్పయ్య నూతక్కి తాతయ్యవగైరాల స్థలం, వుత్తరం రాజవీధి యీ హద్దులమధ్యస్తమైన పాటినివేశ్నస్థలములో నాపెదతండ్రి మనుమల పడమర సఖభాగం గాక మిగతా నా సఖంవంతు తూర్పుభాగం షుమారు 350

మూడునందల యాభై చతురపుగజముల నివేశ్న స్థలమున్న—
యిందుకు సాక్షులు.

ఎల్లూరి సూర్యనారాయణరావు అని వున్నది.

1. నందివాడ వెంకటసుబ్బారావు అనివున్నది.
2. ముత్తేలి వెంకటరంగయ్య సాక్షి(వ్రాలు అని వున్నది

దస్తూరీ ఎల్లూరు కామేశ్వర(రావు అని వున్నది.

పైన తెలియచేసిన రామమోహన్ వైద్యశాలకు, లేటు మాడపాటి వేంకటేశ్వరరావుగారి ఉయిలు(ప్రకారము (ప్రతిసాలుకు రాబోవు రు 2500 లు సం(క్రమించి పోవునేమోయని (శ్రీ వేంకటేశ్వరాయుర్వేదవైద్యశాల కళాశాలని నామకరణముచేసి, వేంకటేశ్వర(రావుగారి స్థలములోనే మరియొకవైద్యులగు నోరి రామశాస్త్రిగారు స్థాపించి దానికికూడ రిజస్టరుకమిటీ(క్రింద యుంచి జా(గతగాను బాగుగాను నడపుచుండిరి. ఈ ధర్మమును మరికొన్ని సదరు వేంకటేశ్వరరావుగారు చేసిన ధర్మములను గురించి, శృంగేరి పీఠాధిపతుల తరపున నేను O. S. 60 of 21 గా, బందరు సబుకోర్టులో దావా చేసి యీ ధర్మములను నిలబెట్టితిని. (ప్రతివాదులు, ఆ తీర్పుమీద హైకోర్టులో అప్పీలుచేసియున్నారు. ఒకమాసము దినములలో హియరింగుకు రాబోవుచున్నది గనుక ఒక్క(గామములో రెండు ఆయుర్వేద పాఠశాల లుండుట అనుచితమేగాక, రెండును ధనములేక కృశించిపోవుననియు యీ కమిటీలు ఒండొరులమీద స్పర్థవహించుచున్నట్లు హైకోర్టువారికి తోచిన యెడల యీ రెంటికిని ఆ ధర్మము నిచ్చుటకు నిరాకరించెద

రేమో యనియు నేను ఆరెండుకమిటీలను కలుపుటకు ప్రయ త్నించుచున్నాను. త్వరలోనే యీ యుభయకమిటీ పెద్దలు, కలియుదురని నేను భావించుచున్నాను.

నేనిప్పుడు స్థిరనివాసముగ నేర్పరుచుకొన్న యీ కొవ్వూరులోని యాంధ్రగీర్వాణవిద్యాపీఠమును ఒకసంస్థాప నను నిర్మించి, తనరెక్కలమీదనే, దానికి యేబదివేలరూపా యీల ఆస్తిని సంపాదించిన ధీరుడు, స్వార్థత్యాగి, కవి, గ్రం థకర్త, తల్లాప్రగడ సూర్యనారాయణరావు, 1911 వ సంవ త్సరమునుండి నేను బందరు ఆంధ్రజాతీయకళాశాలకై సొమ్ము సంపాదించుటకు పోయిన నందిగామ, గంపలగూడెము మొద లగుచోటుల నెల్లను, యాచకపహోదాతో నాకు కనుపడుచునే యుండెను. ఈయన, బాగుగా సంపాదించుకొనుచు కూడ తనప్లీడరీవృత్తిని, యీ సంస్థాపనకొరకు మానుకొని తనశరీ రారోగ్యమునుకూడ చెడగొట్టుకొని, యూరూరతిరిగి అయిదు పదిరూపాయీల చొప్పున స్వల్పమొత్తములు ప్రోగుచేసి, తానుకూడ సుమారు అయిదువేల రూపాయీలు స్వంత ద్రవ్యము ఖర్చుపెట్టి యీ గోదావరితీరమున యీ గోష్పద క్షేత్రమునందు యీ విద్యాలయమును దీనిలో శివాలయ విష్ణాలయములను యేర్పాటుచేసి ది 6-3-1926 తారీఖున స్వర్గస్థులైరి. ఈయన ప్రోద్బలమువలననే నా మిగతస్వల్ప జీవితకాలమును యీ విద్యాపీఠమునొద్ద గడపుటకు నిశ్చయిం చుకొని, రాజమహేంద్రవరములో బదులు యిక్కడనే ఒక

బంగాళాకట్టుకొని నివసించుచున్నాను. ఆయన కార్యవిధాన ములో కొన్నిలోపములున్నవని కనుగొని ఆయనకు స్వతస్సి ద్ధమగు నిరంకుశత్వమును, ఆగ్రహమును చంపుకొనునట్లు కొం తవరకు చేయగలిగితిని. నూతననిబంధనలతో ఒక పాలకవర్గ కమిటీని ది 4-3-1926 వ తారీఖున ఆయనతో సంప్రదించి యే రిజిస్టరు చేయించితిని. కాని తరువాత రెండురోజులకే నేను బందరువెళ్లి యుండగా ది 6-3-1926 వ తారీఖున మా యందరి దురదృష్టవశమున ఆయన పరమపదించిరి. నా కుడిరెక్క పడిపోయినది. ఆయన సంపాదించి తెస్తే నేను పెద్దవాడనుగనుక యిక్కడనేయుండి, సంస్థాపనను మేనేజి చేయవచ్చు ననుకొంటిని. ఇప్పుడు భారమంతయు నాపైననే పడినది. తక్కిన కమిటీమెంబర్లు కెంతమాత్రము పట్టలేదు. ఒకసంవత్సరమైనను ఆయనజీవించి పనిచేసినయెడల యీవిద్యా పీఠమునకు చేసినఋణములు తీరిపోయి కొంతశాశ్వతనిధిని ప్రోగుచేసి యుండెడువాడు. కాని దేశమున కది ప్రాప్తించ లేదు. ఆయన మాటకారి. మతము నాధారముచేసికొని, తన పాండిత్యమును వినియోగించి ధనవంతుల యిళ్ళదగ్గర ధరణాగా కూర్చుని ద్రవ్యమును సమకూర్చగల శక్తివంతుడు. ఆశక్తులు నాకు గాని మా కమిటీలో యే మెంబరుకుగాని లేవు. ఆయన యుత్కృష్టాదర్శములను ఆ చరణలో పెట్టుటకు అట్టి ధీమంతుడును స్వార్థత్యాగి బయలుదేరిననే తప్ప యీ యుద్యమము సరిగా నెరవేరునట్లు కనుపడలేదు. ముందుగా

కొంతభూమిని అమ్మివేసి ఋణములను తీర్చివేసితిమి. ఉన్న అయివజుతో ఒకడజను విద్యార్థులకుభోజనముపెట్టి, నలుగురు పండితుల నేర్పాటుచేసి ఆంధ్రవిశ్వవిద్యాలయములోని ఉభయభాషాప్రవీణ, విద్యాప్రవీణపరీక్షలకు విద్యార్థులను తయారుచేసి పంపగలుగుచుంటిమి. సాలుకు ఖర్చు రు 3500 లు అగుచుండగా వచ్చేరాబడి రు 2500 లు మాత్రమే యగుటచే సాలుకు వేయిరూపాయీల లోటును తీర్చుటకు యీ సంవత్సరము మార్చినెలలో ఒక పతకము నేర్పాటుచేయగలిగితిని.

రాజమహేంద్రవరములో వాడ్రేవు జోగాయమ్మ జమీందారిణీగారు, యిరువదివేలరూపాయీలు వేదమువగైరా చదువుకొను బీదబ్రాహ్మణవిద్యార్థుల భృతులకు ఉయిలు వ్రాసి చనిపోయిరి. ఈ ట్రస్టుఫండుకు, ఆమె చెల్లెలపెనిమిటియైన చోరగుడి వేంకటకృష్ణారావు బి.యే. బి.యల్. గారిని, ఆమె గుమాస్తాగారగు మానాప్రగడ నారాయణమూర్తిగారిని, ఆమె మైనరు దత్తకుమారుని (మేజరైనతరువాత) ట్రస్టీలుగా నుండునట్లు యేర్పాటుచేసినారు. వీరందరు నాకు బంధువులు, స్నేహితులగుటవలన వీరికి నచ్చజెప్పి యీ విద్యాపీఠముతో ననుబంధముగా నున్న యీ కళాశాలకంటె మరియొక సంస్థాపనసమీపములో లేదనియు దీనిని వాడ్రేవు జోగాయమ్మగారి వేదకళాశాలయని పేరుపెట్టవలెననియు, ఆ ఫండును వారే మేనేజిచేయుచు, యీ కళాశాల కమిటీలోనే మెంబర్లుగానుండి, ఆ ఫండుమీాద వచ్చువడ్డీని

మాత్రము యిచ్చుట వేదము చదువుకొనుచు ఓరియంటల్ డిగ్రీలకుపోవు బ్రాహ్మణవిద్యార్థుల విద్యాపోషణకు ఖర్చు చేయవలయుననియు రిజస్టర్డు అగ్రిమెంటును ది 5—4—1931 తారీఖున వారున్ను, అందరున్ను విడిచివెళ్లగా నిలచియున్న కమిటీమెంబరునైన నేనున్ను వ్రాసికొంటిమి. ఈ సాలుకు మాత్రము ఆర్థికదుస్థితులను బట్టి తమకిచ్చు మామూలు జీతములోనుండి తాము నెలకు రు 25 లు మాత్రము తీసికొని తక్కినది కళాశాలకిచ్చెదమని, పండితులందరు వాగ్దానము చేయుటచేత, కళాశాలను నడపుచున్నాము.

కాని, లేటు తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారి యొక్కయు, నా యొక్కయు ఆదర్శము వేరు. ఈ యుభయ భాషాప్రవీణ విద్యాప్రవీణుల నిడిమిడిజ్ఞానము వారిజీవనోపాధికి కొంత ఉపచరించవచ్చునుగాని దేశమున కెట్టిలాభము కలిగించదని మా దృఢాభిప్రాయము. విశ్వవిద్యాలయముతోగాని విదేశప్రభుత్వముతోగాని యెట్టిసంబంధము లేకుండ మనహైందవజ్ఞానవిజ్ఞానములను పెంపొందించుట ఆయాశాస్త్రములు చదివిన గొప్పపండితులను రావించి ఆధునికజ్ఞానమునుకూడ పూర్వులజ్ఞానముతో సంపుటీకరణముచేయుచు సమస్తశాస్త్రములు సాధ్యమైనంతవరకు ఆంధ్రములో సామాన్యప్రజాప్రబోధనకు యితరభాషలనుండి అనువదించవలెననియు పూర్వసంస్కృతపండితుల కూలంకషజ్ఞానము అంతరించకుండ వారిసహాయముతో ప్రతిశాస్త్రమును ఆంధ్రభాషలో

సులభశైలిని వ్రాయించుటయే గాక ఆ పునాదులమీద యా
ధునిక జ్ఞానమునంతయు దేశీయపరిభాషాపదములతోనే భా
షాంతరము చేయించుట మా యుభయుల ముఖ్యోద్దేశ్యము.
ప్రపంచములో మన హైందవజాతీయ ప్రత్యేకతను వెల్లడించ
వలెనన్న మనపూర్వుల జ్ఞానవిజ్ఞానములను మనము ముందుగా
తెలిసికొని వానిలోని లోపములను సవరించుటయు వాని నభి
వృద్ధి చేయుటయు మనముఖ్యవిధి. ఇది చేయకున్నచో మనము
నేలవిడిచి సాముచేయుటకు ప్రయత్నించుటయే—

"నీ వారీ మరచేవ్రా, నీ మాట మరిచేవ్రా
నీకేమీ లాభమే చిలుకా
ఏవారు మెచ్చినా, యెంగిలీగింజలే
యేమీానికిత్తూరే చిలూకా."

అనునట్లు మనపూర్వులు సంపాదించిపెట్టిన దేదియో
అదియెంతయో తెలియక మనము పాశ్చాత్త్యులవిజ్ఞానమునే
గ్రహించుచుండి నంతవరకు మనజాతీయతాభివృద్ధి భాషాభి
వృద్ధి విమర్శనాకౌశలము మొదలగునవి కలుగవు. పాశ్చాత్త్య
భాషలగుండా సంపాదించినజ్ఞానము మన రక్తనాళములలో
కలియక మనము వానిని జీర్ణించుకొనలేక ఉభయభ్రష్టుల
మగుదుము. లోకములో ననుదినము నభివృద్ధిపొందుచున్న
భౌతికవిషయికజ్ఞానము నంతయు మనదేశభాషలలోకి తెచ్చు
కొన్నప్పుడే అది మనస్వంతయాస్తి యగును. దానిని బాలుర
పఠనీయగ్రంథములు ఉద్గ్రంథములగుండా ప్రజలలో వెదజల్ల

వచ్చును. వేదాంతము మానసికశాస్త్రము మొదలగునవి కూడా అన్యదేశీయుల వానితో పోల్చి గ్రంథములను వ్రాయ వచ్చును. దీనికంతకును సంస్కృతాంధ్రభాషాజ్ఞానమును పూర్వ శాస్త్రజ్ఞానమునుకూడ మిక్కిలి యవసరము. మామూలు దిన చర్యలలోనే వీని యుపయోగము వెల్లడియగును. ఖగోళశా స్త్రజ్యోతిషశాస్త్రములు పరస్పరసంబంధము పూర్వప్రస్తుత కర్మకాండల వ్యత్యాసము పూర్వమీమాంస ఉత్తరమీ మాంసల తారతమ్యము సగుణనిర్గుణోపాసనల యుచితాను చితములు సమస్తదేశీయాచారములు మతముల పరిణామము, యీ మొదలగు ననేకముఖ్యవిషయములు తెలిసికొనుట మిక్కిలి యవసరము. పూర్వాచారపరాయణులకును, నవనా గరికులకును, కర్మకాండ నంతయు తేటతెలుగున చెప్పుట యెంతలాభమో నేను వేరుగ వక్కాణింపనక్కరలేదు. సంఘ సంస్కరణకు యీకర్మకాండవిమర్శన మంతముఖ్యముకాబట్టి యీ తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారి విద్యాపీఠము పేరు ఆంధ్రదేశములో చిరస్థాయియగునట్లు చేయవలెనన్న యెడల, ఉద్దండపండితులను, తగినజీతముల నిచ్చి రప్పించవల యును. అప్పుడు విద్యార్థులు, ఆంధ్రజిల్లాలనుండి వచ్చి, యీ పరిశోధనాలయములో చేరుట కిచ్చగింతురు. సంస్కృతమును చదువుకొనుచు ఆంధ్రభాషను రెండవభాషగా నభ్యసించిన మన విశ్వవిద్యాలయపు గ్రాడ్యుయేట్లు కొంతకాల మిక్కడ నుండి ఒక్కొక్క శాస్త్రమును కూలంకషముగ పఠించి పాశ్చా

త్యవిజ్ఞానముతో పోల్చి యుద్గ్రంథములను వ్రాయవచ్చును. పూర్వపద్ధతులమీద చదువుకొన్న పూర్వపండితుల సహాయముతోడనే, యేశాస్త్రజ్ఞానముగాని అభివృద్ధి నొందనేరదు. ఈవిద్యాపీఠమున కనుబంధమైన యీ సంస్కృతకళాశాలలో చదువుకొను విద్యార్థులకు, పాశ్చాత్యవిమర్శనజ్ఞానముకూడ తోడైనగాని, మనోవికాస మభివృద్ధినొంది, విశాలదృష్టి కలుగదు.

కాబట్టి, యీపనికి నేనే మొదట మార్గదర్శకుడుగా నుండవలెనని ధనవంతుడను కాకపోయినను లేటు తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారి పేరున యీ విద్యాపీఠముఆ చంద్రతారార్కముగ నుండవలెనని ఉడుతాభక్తితో ప్రస్తుతము నాకు సాలుకు రు 840 లు నికరాదాయము వచ్చుచున్న ఆల మూరు కో ఆపరేటివు మార్గేజబ్యాంకులోనున్న రు 12000ల డిబెంచర్లను యీ క్రింది డిక్లరేషన్ ఆఫు ట్రస్టు దస్తావేజు ద్వారాదీనిని రిజష్టర్డుసంఘమువారికి సమర్పించుకొంటిని.

రు 12000 లకు డిక్లరేషన్ ఆఫు ట్రస్టుదస్తావేజు.

ఆ 1931 సం॥ మేప్రియల్ 9 వ తారీఖున, పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు రిజస్ట్రేషన్ సబుడిస్ట్రిక్టు, కొవ్వూరు గ్రామ కాపరస్తులు బ్రాహ్మణులు, హైకోర్టు అడ్వకేటున్ను లేటు వల్లూరి వెంకటకృష్ణయ్యగారి కొమారుడున్ను నగు వల్లూరి సూర్యనారాయణరావు వ్రాసిన డిక్లరేషన్ ఆఫు ట్రస్టుదస్తావేజు.

1. నా చిరకాలపు స్నేహితుడును, నిర్మలస్వార్థ త్యాగముతో చిన్నతనములోనే తన న్యాయవాదవృత్తిని వదలుకొని, సుమారు 15 సంవత్సరములు కష్టించి తనధనమును, ఆరోగ్యమును తుదకు తన ప్రాణములనుకూడ

Deed of Declaration of Trust executed by Valluri Suryanarayana Rao B.A., B.L., L.T., High Court Advocate, son of Venkatakrishnaiah garu, Brahmin, residing at Kovvur, West Godavari District.

I. Late Tallapragada Suryanarayana Rao garu an old friend of mine, gave up his lucrative practice at the Bar, while still young and with a rare sacrifice of his wealth, health and at last his life itself worked incessantly

నర్పించి, కొవ్వూరుగ్రామములో యేబదివేల రూపాయీల స్థిరాస్థితో "ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమను" నొక సంస్థాపనను నిర్మించిన వాడగు లేటు తల్లాప్రగడ సూర్యనారాయణ రావు గారు ది 6—3—26 తారీఖున శివసాన్నిధ్యమును చేరినారు. ఆయననామము ఆ చంద్రార్కస్థాయిగ నుండునట్లు తోడ్పడుట నా విధాయక కృత్యమనియెంచి, నా స్వార్జిత మగు తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా ఆలమూరు కోఆపరేటివ్ ల్యాండు మార్టిగేజి బ్యాంకులోనున్న నెం 31 to 42 నెం బర్లుగల పండ్రెండువేల రూపాయీల డిబెంచర్లను యీ క్రిందషరతులతో యీ క్రింద వివరింపబోవు విషయములను నెరవేర్చుటకు

for 15 years, established a public charitable Educational Institution called Andhra Girvana Vidyapitham having immovable properties worth about Rs. 50000 and died on 6th March 1926. I feel it my bounden duty to perpetuate his name for ever in the Andhra Desa, as far as it lies in my power and I therefore hereby endow my twelve thousand rupees worth of Debentures Nos. 31 to 42 both inclusive, now in the Co-operative Land Mortgage Bank at Alamuru, Ramachandrapur Taluk, East Godavari District, as a public trust for the following objects, subject to the following conditions.

కోవూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ పాలకసంఘమువారిని ట్రస్టీలుగాయేర్పరచి యీడిక్లరేషన్ఆఫు ట్రస్టుదస్తావేజును వ్రాయుచున్నాను.

2. పైన ఉదహరించిన డిబెంచర్లమీాద ప్రతి ఆరుమాసములకు వచ్చువడ్డీని మాత్రమే కోవూరు విద్యాపీఠ పాలకసంఘము ఖర్చు చేయుచుండవలెగాని, అసలు మొత్తము శాశ్వతమూలనిధిగా యెల్ల కాలముండవలెను. ఈ డిబెంచర్ల గడువానంతరముకూడ వీనిమీాదవచ్చువడ్డి తగ్గినను, హెచ్చినను కోఆపరేటివు ల్యాండుమార్గేజిబ్యాంకులోనే యీ అసలు మొత్తము వేయుచుండవలెను. గాని భూములు, యిల్లు మొదలగు స్థిరాస్తులను కొనకూడదు.

II. The above Debentures should be kept as a permanent fund and the interest alone thereon accruing every six months utilised from time to time. At the expiry of the 20 years period of deposit the corpus should be invested in the Co-operative Land Mortgage Banks alone, whatever be the rate of interest payable but not in the purchase of lands, houses or any other kind of immovable property.

ఆ 3 శ్రీ ం సూర్యనారాయణరావు

3. నేనున్ను, నా యిద్దరు కొమాళ్లు కృష్ణమోహన్ M. A. B. L. Advocate మద్రాసున్ను, జగన్మోహన్ B. A L.E.E. Electrical Engineer బొంబాయిన్ని కోవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠపాలక సంఘములో జీవితకాలపు మెంబర్లుగా నుండవలెను. ఈ ముగ్గురులో యెవరైనను అన్యగ్రామములలో నున్నపుడు సదరు విద్యాపీఠపాలకసంఘ కార్య నిర్వాహకసంఘ సమావేశములలో పాల్గొని వోట్లు వేయుటకును, ఉద్యోగీయులుగా నుండుటకును, వారి యిష్టమువచ్చినవారిని, మరి యొక్కొక్కరిని రాజమహేంద్రవరము, కోవ్వూరు గ్రామస్థులలోనుండి మెంబరుగా నామినేటుచేసి, పాలకసంఘ సెక్రటరీకి ముందు

III. Myself and my two sons Krishna Mohan, M.A., B.L. Advocate, Madras and Jagan Mohan, B. A. L. E. E., Electrical Engineer, Bombay, should be permanent members for their lives in the Governing body of the Vidyapitham and during their absence from Kovvur, should have each of them the power to nominate a resident of Rajahmundry or Kovvur to act in their stead both in the General Body's and its executive committee's meetings of the Vidyapitham for the purpose of voting and also acting as office bearers too, if necessary after giving previous intimation to the Secretary or the President of the General Body.

గా తెలియచేసి, తగినయేర్పాట్లు చేసికొనుటకు అధికారము కలిగియుందురు.

4. పై నడుదవహరించిన ట్రస్టుఫండుమీద రాగలవడ్డీలోనుంచి నెలకు ఇరువది (రు 20) రూపాయల చొ॥ కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమున కనుబంధముగా నెలకొల్పబడిన శ్రీ వాడ్రేవు జోగాయమ్మ బహద్దరు జమీందారుగారి కళాశాలాధ్యక్షుని (principal) గౌరవభృతిక్రింద నిచ్చుచుండవలెను. ఒకవేళ యీ స్వల్ప మొత్తమును తన ఖర్చులకు స్వీకరించుటకు ఆయన యిష్టపడని యెడల సదరు కళాశాలలో పరిశోధనకును (research.) అధ్యాపకమునకును (teaching) సమర్థుడగు ఒక పండితుని జీతముక్రింద నీయవలయును.

IV. Out of the interest on the above trust fund, a monthly sum of Twenty Rupees should be paid as honorarium to the Principal of Vadrevu Jogayamma Bahadur zamindar garu's Kalasala established as an adjunct to the Andhra Girvana Vidyapitham at Kovvur and in case of his non-acceptance, for any reasons of his own, to such Pandi therein as is found useful both for the research work in the Vidyapitham, and also for the teaching work in the Kalasala.

5. పై మొత్తము పోగా మిగిలిన వడ్డీని ఆంధ్రభాషలో సులభశైలిని పండిత పామరులకు బోధపడునట్లు చిన్న చిన్న గ్రంథములను యీ క్రింద సుదహరించిన విషయములలో విద్యాధికుల చేత కొద్దిపారితోషిక మిచ్చిగాని, ఉచితముగగాని, వ్రాయించి అచ్చొత్తించి ఆంధ్ర దేశములోని ముఖ్యమైన గ్రంథాలయములకు ఉచితముగ పంచిపెట్టుటకును, వ్యక్తులకు స్వల్పఖరీదుకు విక్రయించుటకును, విద్యాపీఠ పాలకసంఘమువారు వినియోగించుచుండవలెను.

(ఏ) వేదకాలము నాటినుండి హైందవుల ఆర్యమతములోని శ్రౌతస్మార్త కర్మకాండల జ్ఞానకాండల పరిణామము, ప్రస్తు

V. The rest of the income should be utilised in getting small books written in easy colloquial Telugu on the following subjects for the enlightenment of the masses printed, and distributed gratis among all the important libraries in the Andhra Desa and also sold to individuals for small prices.

(a) Critrical examination on rationalistic lines of thought of the various religious and social movements in India andof the various customs, beliefs and

తము వారిలోనున్న సాంఘికాచారములు, విశ్వాసములు, సాంప్రదాయములు, పట్టింపులు, వర్ణములు, వివాహములు, స్త్రీలవిద్యా స్వాతంత్ర్యములు, జ్యోతిషములు, మంత్ర తంత్రములు, దేవతలు, దయ్యములు, వర్జములు, లగ్నములు, శకునములు, గ్రహణములు, మంచి చెడుదినములు, అశుచి, ప్రాయశ్చిత్త ఆచారకాండలు, తద్దినములు, దృష్టిదోష, సంక్తిదోష, అంటుదోష, వాయుదోషములు, సాముద్రికము, రసవాదము మొదలగువానిని గురించి మూఢవిశ్వాసములను సప్రమాణముగ ఖండించి విమర్శించుట.

(బి) షోడశకర్మలను గురించి ఆంధ్ర టీకా తాత్పర్యములతో గ్రంథములను వ్రా

sentiments prevalent among the common people such as the present petrified caste system, unnatural and artificial relations between the sexes, dogmatic rituals, creeds and ceremonies irrational conventions based on creeds and colours etc. opposed to be common sense and reason, unnecessary rules of purity and pollution,grotesque forms of idol worship astrology, palmistry, alchemy manthra thanthrams demonology, supernaturalism etc., untouchability, unapproachability, ancestor worship, good and bad days for every daily act etc.

(b) A study of comparative mythology sociology and ethics now in vogue among the various races of mankind

యించి అనవసరమని తోచినకర్మకాండ విభాగములను సంకుచితపరచి వేదలక్షణ నేర్చుకొని తగువిమర్శనజ్ఞానమును తెలిపియు గల పురోహితులను దేవాలయార్చకులను అన్ని వర్ణములలోను బయలు దేరునట్లుచేయుట ప్రపంచములో తక్కినజాతుల మతములు, సాంఘికాచారములు, నీతి, వీనిపరిణామములు మొదలగునవి తెలియజేయుట.

(సి) ఆర్యమతమునుండి బయల్వెడలిన బౌద్ధ, జైన, బ్రహ్మసమాజ ఆర్యసమాజమతములు మొదలగు వాని లోని సూత్రములను, తెలియజేసి విమర్శించుట, ప్రపంచములో వ్యాప్తినొందియున్న యితరమతములతో ఆర్యమతమును పోల్చి వానిని గురించి ప్రజలకు బోధించుట.

and of the evolution of modern Hindu, customs. theological doctrines and supernatural beliefs, dogmatic rituals etc. and the turning out enlightened priesthood in every caste and sect by imparting a true and correct knowledge of the karmakanda and the Gnanakanda.

(c) A critical examination of the offshoots of Aryan religion such as Jainism, Budhism Brahmo samaj Arya samaj etc. and a comparative study of the other important religious movements in the world.

(డి) మనపూర్వులు రచించిన మానసిక భౌతికశాస్త్రములు కళలు అధునిక పరిశోధనలనుబట్టి విమర్శించి వానిలో అవసరమగు మార్పులనుజేసి మనదేశీయ పారిభాషికపదములతో ఆంధ్రములో గ్రంథములను వ్రాయించుట.

(ఇ) గాంధిమహాత్ములవారి సత్యాగ్రహతత్వములు, వానిలో నిమిడియున్న వేదాంతము నానారాష్ట్రపరిపాలనా విధానములు, ప్రపంచములో యిదివరకు జరిగిన, యిప్పుడు జరుగుచున్న సమస్తసాంఘిక రాజకీయార్థిక విప్లవములు, ఉద్యమములు, గ్రామపునర్నిర్మాణము, సహకార, అసహకారోద్యమములు, నానావిధసమిష్టి వాదములు,

(d) The bringing out an up-to-date knowledge imbedded in the ancient works on material sciences and arts and psychic researches, by getting small text books written in easy Telugu with the old and the newly coined Sanskrit nomenclature.

(e) Diffusion of knowledge of spirtualised politics of Mahatma Gandhi, and of the Gandhian philosophy, of the political, social and economic revolutions and movements of the world past and present and of the modern systems of political Government such as the various forms of socialism, co-operative republicanism, social and ethical reconstruction, trade unionism, fascism

మొదలగు వానిని గురించి గ్రంథములను ప్రచురించుట.

6. పైన వ్రాసిన విషయములను నిర్భయముగను, నిష్పాక్షికముగను, నిర్మొగమాటముగను, సత్యముతప్పకుండ సప్రమాణముగ సంపూర్ణ మనోస్వాతంత్ర్యములతో, (Free thought) ఆంధ్రులయెదుట వారిభాషలో పెట్టుచుండవలెను. ఏ గ్రంథముగాని రూపాయకంటె హెచ్చువెలను కలిగియుండకూడదు. నా జీవిత కాలములో నే సంగీకరించిన గ్రంథములనే ప్రచురించవలెను. నా జీవితానంతరము విద్యాపీఠపాలక సంఘమువారు యిప్పుడేర్పరచు పండితబృందము (Academic Council) చే నంగీకరింపబడిన పిమ్మట ఆ

syndicalism, communism, Bolshevism etc.

VI. The Books on the above subjects should be written impartially, fearlessly with citations of authorities, without the slightest deviation from truth and no book should be priced at more than one rupee. These books should be approved of by me before publication and after my death by the Academic Council of the Vidyapitham, now to be established and also by the majority of the permanent members of the Vidyapitham.

సంఘమువారి శాశ్వతసభ్యుల మెజారటీవారి యామోదమును బడయనిదే నే గ్రంథము గాని వెలువడకూడదు.

(7) నాపై యుద్దేశములను నెరవేర్చుటకు యితర దాతలనేకమంది ట్రస్టుఫండుకు సహాయపడుదురని నేను నమ్ముచున్నాను. అప్పటి దేశకాల పరిస్థితులనుబట్టి పైననేను తెలియజేసిన విషయములలో దేనికైనను యీ నిధిమీద వచ్చువడ్డీని అంతగాని కొంత గాని వీలుకొలది ప్రజోపయోగమునకు వినియోగించవచ్చును. సాలుకు ఒకచిన్న గ్రంథము వెలువడినను నా యాత్మ తృప్తినొందకలదు.

(8) నే నిదివరకు ది 16—5—1928 తేదీని కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠము

VII. I hope that many philanthropists that sympathise with the above objects may contribute their mite to this nucleus and thus render this Vidypitham a unique and progressive Institution in the Andhra Desa. Any how, I consider myself amply rewarded and my soul will rest in peace even if one book be published in an year, on any of the above mentioned subjects in para V *Supra* according to the necessities of the times'

VIII. On 16—5—1928 I created by a registered deed a charge on my house at Kovvur for payment of Rs 10 per month

నకు కొవ్వూరులో నా యింటిమీద రిజిస్టర్డు డీడ్డుద్వారా యేర్పరచిన రు 120 లు వార్షికము యీ ట్రస్టుడీడ్డు మొత్తములోనేచేరి యున్నం దున సదరు చార్జిరద్దు అయినట్లు భావించు కొని యీ ట్రస్టును ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ పాలకసంఘమువారు అంగీకరించవలెను.

towards the salary of the teaching staff in the Vidyapitham, but as that amount is included in that of this trust deed, the Vidyapitham authorities should elect to give up their rights there-under if they accept this trust deed and to free my house from the above charge.

(9) ఏకారణమువలన నయినను నాపై యుద్దేశములను కొవ్వూరు, ఆంధ్రగీర్వాణ విద్యాపీఠపరిపాలక సంఘమునారు సరిగా నెరవేర్చజాలనిచో ఆంధ్రవిశ్వవిద్యాలయాధి కారులు శివిల్‌కోర్టుగుండా యీ ట్రస్టుఫం డును స్వాధీనము చేసుకొని దీనిలో నునహ రించిన కార్యవర్గములను సక్రమముగ యీ

IX. If for any reason the Governing Body of the Vidyapitham be unable to discharge its functions properly the Andhra University authorities are here by authorised to get the above trust fund into its own hands through Civil Courts and manage this trust by using only the annual income thereon for the above mentioned objects at Kovvur alone.

కోవ్వూరు విద్యాపీఠములోనే నెరవేర్పుచుండవలెను.

ఇది నా సమ్మతిని నా స్వదస్తూరీని వ్రాసియిచ్చిన డిక్లరేషన్ ఆఫ్ ట్రస్టుదస్తావేజు.

అడ్వకేటు వల్లూరి సూర్యనారాయణరావు.

శెక్రటరీ

ఆంధ్రగీర్వాణ విద్యాపీఠము,

కోవ్వూరు

పశ్చిమగోదావరి జిల్లా.

9—4—31

I executed this deed of Declaration of Trust with my free will and consent, on the 9th April 1931, in my own hand writing.

VALLURI SURYAVARAYANA RAO,

ADVOCATE, HIGH COURT

and

Secretary

ANDHRA GIRVANA VIDYAPITHAM,

KOVVUR.

(West Godavari District)

వల్లూరి సూర్యనారాయణరావు

ఇట్లు జరిగించగానే ధవళేశ్వరములో హెడ్మాస్టర్ మేను గారగు ద్రోణంరాజు వేంకటాచలముగారు తనపాలక తండ్రి గారి సంస్కృతభాండాగారము నంతయున్ను, దానిని నూతన గ్రంథములతో వృద్ధిచేయుటకు సాలుకు కనీసము రు 100 లు అయివజూనచ్చు అయిదుయకరముల పల్లపుభూమిని, తణుకు తాలూకా కొయ్యేటిపాడుది రిజస్టర్డు దస్తావేజుద్వారా యీ విద్యాపీఠమునకు యీ క్రిందివిధముగ సంక్రమింపఁజేసిరి.

1. రు 2000/ లు రెండువేల రూపాయిలు కిమ్మతు గల స్థిరాస్థికి డిక్లరేషన్ ఆఫ్ ట్రస్టుదస్తావేజు.

2. ది 21-4-1931 సం॥ తేదీని తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రితాలూకా ధవిళేశ్వరం గ్రామకాపురస్తులు బ్రాహ్మణులు, ఉద్యోగస్థులు ద్రోణంరాజు లక్ష్మీనరశింహంగారి జౌరసపుత్రుడున్ను, యీ వెంకటాచలపతిశర్మగారి పాలకపుత్రుడున్ను, అగు వెంకటాచలము వ్రాసియిచ్చిన డిక్లరేషన్ ఆఫ్ ట్రస్టుదస్తావేజు.

3. కీర్తిశేషులైన మాపాలకతల్లిగారగు ద్రోణంరాజు లచ్చమాంబగారు సంస్కృతవిద్యాభివృద్ధికై పరిస్తుతము 27½ బస్తాలధాన్యము (సుమారు రు 100/ లు కిమ్మతు) అమరకము వచ్చు యీ దిగువ షెడ్యూలులో వివరింపబడిన భూవసతిని ధర్మముచేసి మా పాలకతండ్రిగారినే ధర్మకర్తగా నియమించి ది 20-4-1912 సం॥ తేదీగల రిజస్టర్డు దస్తావేజు వ్రాయించి యిచ్చినారు. ఆ భూమిమీద అప్పటిలోవచ్చు ఆదాయము

ఉపాధ్యాయవేతనాది వ్యయములకే చాలనందున కొంత తామే భరించుచు విద్యార్థులకు వీలయినంతవరకు ఉచితభోజనసదుపాయములను చేయించి "శ్రీలచ్చమాంబ సంస్కృతపాఠశాల" నొకదానిని మా పాలకతండ్రిగారే కొంత కాలము నిర్వహించిరి. వారి యనంతరమున యీ పాఠశాల అప్పటప్పట నిర్వహింపబడుచు వచ్చినదిగాని, మొత్తముమీద విద్యార్థుల సంఖ్యగాని సంస్కృతవిద్యయందు వారికిగల ఆసక్తిగాని అంతవుత్సాహజనకముగా నుండకపోవుటయేగాక క్రమేణ క్షీణదశకువచ్చి పాఠశాలా నిర్వహణము దుస్తరమయినది.

4. మా పాలకతండ్రిగారు చనిపోయినతరువాత నాకును, నా సోదరునికిని జరిగినవిభజనములో యీ ధర్మపరిపాలనము నా వంతుకు వచ్చినది. మా తండ్రిగారు బాల్యమునుండియు అవసరమగునప్పుడెల్ల సేకరించుచు వచ్చిన గ్రంథములలో సంస్కృతవిద్యాభివృద్ధి కనువగు గ్రంథములు స్వల్పముగానుండి ఒక స్వతంత్ర పుస్తకభాండాగారముగా నేర్పడుటకు మిక్కిలి కొరవడియున్నవి. వారి యవసానకాలమున నీ గ్రంథచయము విద్యాభిమానులగు సుజనులకెల్లరకు ధర్మపఠనమునకై వినియోగింప బడవలెనను యాశయమును సూచించిరి. వూళ్ళ ఒక కుగ్రామమగుటచేతను మా పాలకతల్లిగారి "సంస్కృతాంగ్ల పాఠశాల" నిర్వహణమునకువలెనే మా పాలకతండ్రిగారి గ్రంథముల ధర్మపఠనమునకును వలయు సౌకర్యములు లేకుండెను.

5. ఈ హేతువుల మూలమునను, నేను గ్రామాంతరములందు ఉద్యోగినై యుండుటచేతను, పూళ్ళకు రెండుగంటల ప్రయాణములోనున్న కొవ్వూరులో "ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ" మొకటి నెలకొల్పబడియుండి ప్రకృతమున బాగుగా నిర్వహింపబడుచుండు కారణమునను, మా పాలకతండ్రిగారి గ్రంథములను, వారిరువురియాదర్శముల కనుగుణ్యముగ యీ క్రింది నిబంధనల ననుసరించి శాశ్వతముగా ధర్మపరిపాలనము జరుగుకొరకు, ఇందుమూలముగా కొవ్వూరు "ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ" పాలకసంఘమువారికి స్వాధీనము చేయడమైనది.

(i) గ్రంథాలయము మా పాలకతండ్రిగారి పేర "శ్రీ పండిత దోర్బిణంరాజు వేంకటాచలపతిశర్మగారి గ్రంథాలయము" అని శాశ్వతముగా వ్యవహరింపబడుచు, విద్యాసక్తిగల సుజనులకెల్లరకు అందు ముఖ్యముగా ఆంధ్రగీర్వాణవిద్యాపీఠమునందలి పండితవర్గమునకును ఉపకరింపబడవలెను. సదరు గ్రంథములు యిదివరకే సదరు విద్యాపీఠమునకు సమర్పింపబడి వారి స్వాధీనము చేయడమైనది.

(ii) సంస్కృత విద్యాభిమానము జనసామాన్యమునందు పెంపొందించుటయే మా పాలకతల్లిగారి భూదానముల పరమోద్దేశమై యుండెను. గనుక తద్విద్యాభివృద్ధి కరములగు నుత్తమ గ్రంథములను దెప్పించి మా పాలక తండ్రిగారి గ్రంథములకు చేర్చుచు తద్గ్రంథచయమును సరియైనస్థితిలో నుంచుటకును, సర్వవిధముల తదభివృద్ధిచేయు నిమిత్తమున్నూ

ఇంతటనుంచి పెడుత్యాలు దాఖలా భూమిమీద వచ్చునాదా యమును మూడు వంతులలో ఒకవంతుకు మించకుండా అవ సరమగుపుస్తకముల బైండింగు, బీరువాలు, కొనుట మున్నగు దానికిన్ని రెండువంతులకు తగ్గకుండా నూతన గ్రంథములను తెప్పించుటకున్నూ, శాశ్వతముగా వినియోగపరచు చుండ వలెను.

(iii) శ్రీమంతులును, ఉదారస్వభావులునగు విద్యాభి మానులు చేయుధర్మముల నెల్ల చేర్చుకొనుచు తద్విద్యాపీఠ పాలకవర్గము వారు ఈ గ్రంథసముదాయమును వృద్ధిజేయుట కెల్లవిధముల శక్త్యానుసారము తోడ్పడుచుండవలెను.

(iv) ముఖ్యముగా నీ గ్రంథాలయాభివృద్ధిని గమనిం చుచుండుటకును, మరి యితర విషయములలో పాల్గొనుట కును తద్విద్యాపీఠ పాలక సంఘములోనే నొకశాశ్వత సభ్యు డుగా పరిగణింప బడవలెను.

(v) ఎప్పుడైనను యేకారణము చేతనైనను తద్విద్యా పీఠపాలక సంఘమువారిచే యీ గ్రంథాలయము, యిందలి యేర్పాటులకు భిన్నముగాకుండ తగుమార్గమున నిర్వహింప బడనిచో మాపాలక తల్లిదండ్రుల యాదర్శముల కనుగుణ ముగా విద్యాసక్తిగల సుజనుల కెల్లరకు గ్రంథములు ధర్మ పఠనమున నుపకరించు పద్ధతిని ధర్మపరిపాలనము జరుగుకొ రకు నీ గ్రంథాలయమును, తదభివృద్ధికై యిందుమూలముగా నేర్పాటుచేయబడిన భూవసతియు, ఆంధ్రవిశ్వవిద్యాలయము

వారు కోర్టుద్వారా స్వాధీన పరచుకోవలెను.

(vi) ఆస్తి షెడ్యూలు—పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా పెనుగొండ సబుడివిజన్‌లో చేరిన కొయ్యేటిపాడు గ్రామం తాలూకు జిరాయితీ పల్లం భూమి వివరం.

	ప్రాతిసర్వే	రివిజనుసర్వే	పరిమితం య. సెం.
నెం	49/5	23/2	0_73
,,	111/3	38/4	0_84
,,	81/5	81/5	2_75
,,	73/7	91/1	0_80
		వెరసి	5_12

ఈ విద్యాపీఠములో ఆంగ్లేయసంస్కృతపండితులను తగిన వేతనములిచ్చి విమర్శనగ్రంథములను వ్రాయించుటకును విద్యార్థులకు పరిశోధనాశక్తి యలవడజేయుటకును, జమీందారులు ధనవంతులు, ఉదారపురుషులు, తోడ్పడుదురని నమ్ముచున్నాను.

అధ్యాయము ౭౯

నా సాంఘిక రాజకీయాభిప్రాయములు.

ఆ 1878 సం॥లో నేను రాజమహేంద్రివరము గవర్నమెంటుకాలేజిలో, నాల్గవఫారములో చేరినప్పటినుండియు కందుకూరి వీరేశలింగం పంతులుగారు మా కుపాధ్యాయులుగానుండి ఒక్క తెలుగే గాక మరికొన్ని గ్రంథములలో కూడ పాఠములను చెప్పుచుండిరి. ఈయన మెట్రిక్యులేషన్ ప్యాసై ధవళేశ్వరము స్కూలులో హెడ్డుమాస్టరుగానుండి కాలేజికి ఉపాధ్యాయుడుగా అప్పుడేవచ్చిరి. ఈయన యలవాటునుబట్టియు మేము పాఠములను సరిగా వర్లించకపోబట్టియు క్లాసులో యేవియో లోకాభిరామాయణములలో దింపేవారము మా కోమలమనస్సునకు నాటునట్లు మాకు ఉగ్గుపాలతో సంఘసంస్కరణలను గురించియు, సాంఘిక మూఢవిశ్వాసములను గురించియు చిత్రవిచిత్రముగ ఉపదేశించుచుండిరి. పూర్వపురాతిబొమ్మల నన్నిటిని బద్దలకొట్టుటే యీయన పరమావధి. ఆంధ్రకవుల అతిశయోక్తులు అలంకారములు యీయన తలకెక్కవు. వాని నెల్లపుడు యీసడించేవారు. సంస్కృత నాటకములను యాంధ్రీకరణముచేసి మాకు వినిపించేవారు. స్వకపోలకల్పితములగు ప్లీడరు నాటకము మొదలైనవి మా చేత ఆడించేవారు. ఈయన కలమునకు అడ్డుతగిలేవారు లేక పోయిరి. ప్రతివారము, వివేకవర్ధనిలో నిరాఘాటముగ సాంఘి

కాచారములను పరిహాసనముల మూలమున విమర్శించేవాడు. ఆ 1881 సం॥లో వితంతువివాహములు శాస్త్రసమ్మతము కావని అనేక గొప్పపండితులు, యీ నిరుపమాన యాంధ్ర పండితుని యందుండు గౌరవముచేతనే యీయనను ఒప్పించుటకు, విజయనగరం మహారాజావారి బాలికాపాఠశాలలో సమావేశమై యీయనతో ప్రతివారము బహిరంగసభలలో చర్చలుజరిపిరి.తుదకు,వీరివాదలనువిని,వీనినిఖండించుచు యీశ్వరచంద్రవిద్యాసాగరులవారి యభిప్రాయములే సరియని త్రికరణశుద్ధిగ నమ్మి 1882 వ సంవత్సరములో ప్రథమవితంతువివాహమును మిక్కిలి వైభవముతో లక్షాధికారియగు పైడా రామకృష్ణయ్యగారిచ్చిన ద్రవ్యముతో జరిపిరి. మా కాలేజి బాలురందరము, వివాహమునకు వెళ్ళితిమి. వివాహముజరిపిన పురోహితుడు, మా మండపేట కాపస్థుడే. ఆరాత్రి మా యింటివద్దనే పండుకొని, మరునాడు యెవరికి కనుపడకుండ వెళ్ళిపోయినాడు. మా పంతులుగారిమాట కెన్నటికిని అడ్డుచెప్పక ఆకాలములోనున్న మేము 500 మంది విద్యార్థులము ప్రతివీధిలోను, సందులోను, ఆయన కెట్టిహానియు కలుగకుండ లాటీకర్రలతో జాగరణచేసితిమి. మే మాపునర్వివాహదినములలో అక్కడ భోజనముచేసినను తాంబూలము పుచ్చుకొన్నను మమ్ము్మను వెలివేయుటకు సాధ్యపడకపోవుటచే, పెద్దలుచేయునదేమియు లేక మిన్నకుండిరి. కొందరు పెద్దలు మొదట ఆయనతో చేరిరిగాని ఒక్క బసవరాజు గవ్వరాజు

గారు తప్ప తక్కినవారు ప్రాయశ్చిత్తము చేయించుకొనిరి. మాలో కొందరము కాలేజిలో రోడ్డుప్రక్కనున్న చెట్లకొమ్మలకు మా యజ్ఞోపవీతములను తగిలించి మార్గస్థులను వృథాగా కవ్వించుచు మా సంఘసంస్కరణాభిలాషను ప్రకటించుకొనుచుంటిమి కాని యింగితజ్ఞానముతో శాస్త్రపరిశోధన చేసి కాదు. మా చిన్నతనపు ఊహలకును చేష్టలకును మా కిప్పుడు నవ్వు వచ్చుచుండును. మాలపల్లెలో కాపురముండుటకు ప్రయత్నించితిమి. పండితశివనాథశాస్త్రిగారు వర్ణములనుగురించి తన వాగ్జాలమును కురిపించగా, యిండ్లలో యెవ్వరితోను చెప్పక కలకత్తాకు ఆయనతో ప్రయాణముకాగా ఆయనే మమ్మును వారించెను. శంకరస్వాములవారు 1882 వ సంవత్సరములో మా రాజమహేంద్రవరము వచ్చినపుడు ఆయన శిష్యులలో కొందరు అవి నీతిపనులు చేయగా గోదావరినదిలో వారిని మొత్తగా దంచితిమి. అప్పుడు స్వాములవారు యిక యీ గ్రామమునకు రానని ఒట్టుపెట్టుకొని వెళ్లిపోయిరి. తిరిగి యెన్నడు రాలేదు.

ఆ 1884 సంవత్సర మాఖరువరకు మేము కాలేజిలో లొల్ల రామశాస్త్రిగారి యొద్ద యాంధ్రము నేర్చుకొనుచుండినను మా వీరేశలింగంపంతులుగారి వెంటనంటియే యుండి, ఆయన యాంధ్రీకరించిన నాటకములు, సంధివిగ్రహములు, అచ్చ తెలుగు భారతము మొదలగుకావ్యములు, మే మందరము ప్రతిదినము చూచుచున్నవారిని సత్యముగా చిత్రించి

వ్రాసిన ప్రహసనములు, వివేకవర్ధనిలోని ఆయన నిరుపమాన మైన వ్యాసములు, మాకనుదినము అమితానందమును కూర్చు చునే యుండెను. మే మందరము అనుష్ఠానములో కొంతవరకు టచే సంఘము వదలకుండ సంస్కరణలను ప్రవేశపెట్టవలయు నని యభిప్రాయపడజొచ్చితిమి. నేను చెన్నపట్టణము వెళ్లిన తరువాత పంతులుగారు బ్రాహ్మోమతమును పుచ్చుకొని యజ్ఞోపవీతములను హైందవకర్మకాండను త్యజించి తమ్మును గురుభావతో పూజించుచున్న పునర్వివాహసంఘమువారి నందరిని త్రోసిపుచ్చుట మాలో బహుమంది సంఘసంస్క రణవాదులకు వెగటుగ తోచినమాట వాస్తవము. గురుపీఠాధి కారి అన్యమతమును స్వీకరించుటవలన యీ పునర్వివాహదంప తులు చెట్టులేని పక్షులవలె యెవ్వరియిష్టము వచ్చినట్లు వారు ప్రవర్తింపవలసి వచ్చెను. తమ పూర్వపు సంఘములో వీరికిస్థాన ములేకపోయెను. నూతనసంఘమును హైందవయంగాకృతిలో యేర్పడఁ జేసికొనలేకపోయిరి. కర్మను పట్టుకొని పీకులాడు వారు కొందరు, కర్మను విసర్జించి వేసెదమని కొందరు, త్రిశంకు స్వర్గములో కొందరు నుండిరి. వీరికి ఒకసాంఘికవిధానమును కలుగఁజేసినవారు లేకపోయిరి. కాని రాను రాను, ఆయనవిధా నమే, మనస్సాక్షి కనుగుణ్యముగ నుండవలె ననుకొన్నవాడు అనుసరించవలసిన దనియు, నాలుగు అయిదు వేలేండ్లక్రింద లిఖించిన గ్రంథములు నేటివరకును సాంఘికవిషయములలో పరమప్రమాణములుగ నంగీకరించుట పాడికాదనియు, నేను

అభిప్రాయపడితిని. నేను భోగముమేళములకు వెళ్లనని అది వరకే ఆయనయొద్ద ప్రమాణము చేసియుంటిని గనుక, నేను చెన్నపట్టణము వెళ్లినతరువాత సార్థసారథి కోవెలలో జరుగు అవినీతికరములగు పనులను గురించి టీచర్సు కాలేజీలో నున్నపుడు, కోమలేశ్వరన్ పేట మొదలగుస్థలములలో ఉపన్యాసములిచ్చుచుంటిని. వీనిని "స్టాండర్డు" అను ఆంగ్లేయపత్రికలో ప్రచురించుచుండిరి. దివాన్ బహద్దరు రఘునాధరావుగారు, ఆచరణలో కొఱవడెనని నేను మెయిలుపత్రికకు 1888 సంవత్సరములో వ్యాసములు పంపగా, వానిని సంపాదకుడు కోపముతో తిరుగగొట్టినాడు. వీరేశలింగం పంతులుగారి స్నేహితుడగు మన్నవ బుచ్చయ్యపంతులుగారు అనేక స్మృతులను ఆంధ్రములో ననువదించగా, వానిని కొన్ని చదివి ఉపన్యాసము లిచ్చుచు వ్యాసములు వ్రాయుచుంటిని. మా రెంటాల సుబ్బారావుగారు, నేను వెళ్లినంతదూరము పోవుటకు సందేహించినను మొత్తమువిూద నాతో నేకీభవించి పచ్చియప్ప కాలేజిలో ఒక మహోపన్యాసమును కావించెను. ఆయన రాజకీయవిషయములలో నార్టను మొదలగు యోధానుయోధు లుండగా ఒక్కసారియే ఉపన్యసించిరి. దానిని విన్నవారు యీదినమువరకు యెవ్వరును మరువరు. తన ఘనమగు వక్తృత్వమును సమయము వచ్చినప్పుడు చూపగలననే విషయము చాటించుటకు మాత్రమే ఆమహోపన్యాసమును నిరరళధారతో కావించిరి. మహావక్తలందరు ఆంగ్లేయభాషలో

ప్రజల మనస్సుల నిట్లు నుత్తూత్త లూగించగలశక్తి యెవరికిని కలుగదని ఒప్పుకొనిరి.

నేను బందరు వచ్చినతరువాత జరిగిన చోడవరపు జగన్నాథరావుగారివితంతూద్వాహమునుగురించియిదివరకే వ్రాసితిని. వీరేశలింగంపంతులుగారి బ్రాహ్మమతములోని యేకేశ్వరోపాసనకూడ అనవసరమని నాకు తోచినది. స్వామి దయానంద సరస్వతులవారి సత్యార్థప్రకాశికను సొంతముగా చదివితిని. ఆయనయొక్క ఆర్యసామాజికసూత్రములు చాలాభాగము హేతుపూర్వకములై యున్నను, వీరు వేదములను మాత్రము అపౌరుషేయములనియు, ప్రామాణికములనియు వాదించుటకూడ నాకు నచ్చలేదు. ప్రపంచములో యేవ్యక్తి కాని, యేగ్రంథముకాని పరమప్రమాణముగ నెంచక స్వానుభవమునకు సహేతుకరమైనదానినే మన యాచరణకు పునాది యని నేను నమ్ముచున్నాను. ప్రతి నైతికసూత్రము, సంఘపరిణామమువలనను, లోకానుభవమువలనను నేటివరకు నిలబడుచున్నదిగాని దానిని యీశ్వరుడొకడు మన మనఃఫలకములమీద వ్రాయలేదని నాకు మొదటినుండియు అభిప్రాయము. నేను బి. యే. లో గణితశాస్త్రముతోపాటు మానసికశాస్త్రము, కొంత వేదాంతము చదువవలసి యుండెను. అనృతములు, ఊహలు, వెర్రినమ్మకములమీద, అహింసా సత్యములు మొదలగు ధర్మసూత్రముల నాధారపరుపక ప్రపంచములో వాని యుత్పత్తి పరిణామములకు సహేతువుల

నన్వేషించునపుడే వీని స్థూలసూక్ష్మములు గోచరించును. మన మనోబుద్ధుల కగోచరములై ఊహాప్రపంచము నాధారము చేసికొని యితరులు చెప్పు పోడిమాటలయందు నాకు సమ్మకము పోయినది. కాని సంఘమును జొత్తిగా వీడినయెడల నాకు మరియొకసంఘము దొరకదనియు, నేను చెప్పుమాటలు ముక్కు కోసికొన్నవాని పలుకులవలె నాసోదరులు పెడచెవిని పెట్టెదరనియు, ఉన్నసంఘములోనే యుండి దానిలోని అంతశ్శుచి, బాహ్యశుచులతో సంబంధించిన విషయములను గ్రహించుచు తక్కిన కర్మకాండను సంఘము సహించినంత వరకు వదలివేసితిని. దైవమును ప్రార్థించినంతమాత్రమున మనము తరించమని నమ్మితిని. కొంతకాలము పితరులకు తద్దినములుపెట్టి, నేనే మంత్రములను చదువుకొని, నేతిబీరకాయ బ్రాహ్మణులకు అర్పించి, తుదకు చటకము (అగ్నిహోత్రము) లో పిండములను వ్రేల్చి, ప్రాణము విసిగి యివి యన్నియు నిరుపయోగములనియు నాపితరులుచనిపోయి యేబదిసంవత్సరములైనను నేనిచ్చిన అన్నము మెతుకులు, నీళ్లు స్వీకరించుట అబద్ధమని యెంచి, ఛీదాగా యీ తద్దినములను వదలివేసితిని. ఇక మిగిలిన శ్రౌతస్మార్తకర్మకాండ లేవియు నాకు లేవు. సనాతనధర్మవాదుల శృతిస్మృత్యాది యాయుధములతోడనే మన ప్రస్తుతాచారములు సృష్ట్యాదినుండియు యున్నవను వారి పెడవాదనను ఖండించుచు వర్ణాశ్రమధర్మ పరిణామ మను ఒక చిన్న గ్రంథమును వ్రాసితిని.

ఇకముందు నేను జీవించు కొద్దికాలములో యీమాదిరి గ్రంథములనే అచ్చువేయించ దలచుకొన్నాను. సంపూర్ణ స్వాతంత్ర్యవాదులందరు (Free Thinkers) నాకుతోడ్పడు దురు గాక.

ఇక రాజకీయవిషయములలో, మన వైస్రాయి రిపన్ గారు, మనకు స్థానికప్రభుత్వము నిచ్చిరని వారు యీ దేశము నుండి పోవునపుడు రాజమహేంద్రవరములో గొప్ప యుత్సవము జరిపితిమి. తరువాత చెన్నపట్టణములో బి. యల్. క్లాసులో చదువుచున్నపుడు 1887 వ సంవత్సరములో మూడవకాంగ్రెసు జరిగినది. ప్రతిదినము, గ్రాడ్యుయేట్లకు ఉచితముగా టికెట్లు యిచ్చిరిగనుక కాంగ్రెసు చూచుటకు వెళ్లుచుంటిమి. బద్రుడ్డీన్ తయ్యాబ్జి, ఉమేషచంద్ర బానర్జి, డాక్టరు త్రైలోక్యనాధమిత్తరు, కాళీచరన్ బానర్జి, సురేంద్రనాద్ బానర్జి, చంద్రావర్కరు మొదలగు పెద్దలును, బిపిన్ చంద్ర పాల్, మదన్మోహన్ మాలవ్య మొదలగు చిన్నలుచేసిన ఉపన్యాసములు వింటె, మాకు ఒడలు కంపరమెత్తుకు పోయినవి. సుమారు మావయస్సులోనున్న బిపిన్ చంద్రపాల్ గారి ఆయుధధారణస్వాతంత్ర్యముమీాది యుపన్యాసమును, మదన్మోహన్ మాలవ్యగారి శాసనసభాస్వాతంత్ర్యము మీాదను కాంగ్రెసులో యిచ్చిన యుపన్యాసములు, అప్పుడు విన్నవారి కింకను చెవులలో గింగురుమన్నట్లే యుండును. కాంగ్రెసు హాలు విడిచిన తరువాత కూడ వారివెంట నంటుచుంటిము.

వారి ననుకరించుటకు, ప్రియత్నించుచుంటిని. మాకోమటి బంగాళాలో ఒకసంఘమును స్థాపించి, అక్కడకు వచ్చిన కొద్దిమందియే కాంగ్రెసు అనుకొని, గోడలకేసి చూచుచు, సురేంద్రనాద్ బానర్జిలాగున గొప్ప గొంతుకతో అరచేవా రము. మాకేమియు సిగ్గు జంకు లేదు. తిండి తినకుండా యిదియే పని. వార్తాపత్రికలలో వారి యుపన్యాసములు చదివి, కంఠ స్థముచేసి, చేతులు వారివలెనే త్రిప్పుచు, గట్టిగా అరచుచు వారిని అనుకరించేవారము. మాలో నేనొక మొనగాడను, బందరు వచ్చినతరువాత యీజోరంతయుచచ్చినది. జిల్లాకాన్ఫ రెన్సులకు పోయి ఆంధ్రములో ఉపన్యసించుట మొదలిడితిని. కాశీ, కలకత్తా, సూరతు కాంగ్రెసులైన తరువాత మితవా దులతో చేరక, తిలకుమహారాజు శిష్యుడనై యుంటిని. నేను కోరకుండానే, బెర్లిను నుండి, మా జాతీయవాదులకు తళ్వారు పత్రిక యుచితముగానే రా మొదలిడినది. నన్నెక్కడ పట్టు కొందురో యని, అది సాంతముగ చదివి తగులబెట్టుచుంటిని. 1905 వ సంవత్సరమునుండియే, విదేశిగుడ్డను మానివేసి, స్వదేశపుమిల్లు బట్టలను ధరించుట మొదలిడితిని. బంగాళా విభజన కాలమునుండియే, స్వదేశవస్త్రావలంబనము, జాతీయ విద్య, స్వరాజ్యసంస్థాపనము, విదేశవస్తుబహిష్కారము నను నాలుగు విషయములలో ఆందోళనము బయలుదేరినది. ప్రార్థనాపూర్వకమగు తీర్మానములు ఆమూడు కాంగ్రెసుల లోను, తరువాతయే యేటజరుగుచుండినజిల్లాకాన్ఫరెన్సులలోను,

ప్రభువులకుపంపుట మానివేయబడినవి. తరువాత తిరిగి తిలకు మహారాజు పరివాసమునుండి వచ్చిన తరువాత, అమృతసరు కాంగ్రెసునకును, ఆయన చనిపోయి, అది మహాత్మగాంధిగారి చేతులలోకి వచ్చిన అహమ్మదాబాదు కాంగ్రెసునకును, పోయి యుంటిని. పై యిద్దరు నాయకుల యభిప్రాయములు, అహింససూత్రావలంబనము గురించి, అమృతసరు కాంగ్రెసులో సంఘట్టన జరిగినది గాని, పరశురాముడు శ్రీరామునికి లోబడినట్లు తిలకుమహారాజు గాంధిగారి విధానమునకు తల యొగ్గెను. అటుపైన యేకాంగ్రెసుకును పోజాలక మహాత్ముల వారిని నాశక్తికొలది అనుసరించుటకు మొదలిడి, ఖద్దరుబట్టలనే ధరించుచు, ప్లీడరీవృత్తిని మానివేసితిని. మహాత్ముల వారిని మొదట నెల్లూరు ప్రొవిన్షల్ కాన్ఫరెన్సు 1911 వ సంవత్సరములలో జరిగి నపుడు కలిసి కొంటిని. అంతకు పూర్వము నిడదవోలులో జరిగిన కృష్ణాడిస్ట్రిక్టు కాన్ఫరెన్సులో, బంగాళావిభజనము రద్దై, ఒరిస్సా బేహారురాష్ట్రములను గవర్నమెంటువారు కలిపినపుడు నేను తూర్పుజిల్లాలను మధ్యరాష్ట్రములలో కలపి, ద్రావిడులతో సంబంధము లేకుండ చేయవలెనని తీర్మానము పెట్టితిని. అప్పుడు కొందరు యువకులు, దత్తమండలముతో చేరి, మన యాంధ్రుల మందరము ఒకే రాష్ట్రముగ చేయుటకు, ఆందోళనముచేసిన బాగుండుననియు, క్రమక్రమముగా, నిజాముతాష్ట్రములో తూర్పు అయిదు తెలుగు జిల్లాలను, మధ్యపరగణాలలో తెలుగు జిల్లా

లను మనము కలుపుకొనుటకు సావకాశము లేర్పడునసియు చెప్పుటచేత, నేను దీని నంగీకరించి, మనకును అరవలకును జరుగుచుండిన నెల్లూరు ప్రావిన్షల్ కాన్ఫరెన్సుయొక్క విషయ నిర్ధారణసభలో ఆంధ్రరాష్ట్రనిర్మాణావశ్యకతను గురించి ఒక తీర్మానము ప్రవేశపెట్టితిని. బులుసు సాంబమూర్తిగారును, మట్నూరి కృష్ణారావుగారును, దానిని బలపరిచిరి. కాని, న్యాపతి సుబ్బారావుపంతులుగారును, మోచర్ల రామచంద్ర రావుగారును, దాక్షిణాత్యులతో కలసి రెండుమూడు వోట్ల భేదముతో, నా తీర్మానమును త్రోసివేసినారు. అరవలలో మంచివా రనేకమంది యున్నను, నాకు మొదటినుంచి వారి భాషయన్నను వారన్నను బొత్తిగా కిట్టదు. మొత్తముమీద వారి పిసినారితనము, స్వార్థగుణము, టక్కరితనము. పిరికి తనము అశుభ్రత, కొన్ని వెకిలిఆచారములు నాకు రోషవగింపు కలుగజేయు చుండినవి. గాంధిగారితో వీరి చర్యలను, నేను, సాంబమూర్తిగారును, కృష్ణారావుగారును వెళ్లి చెప్పుకొనగా, ఆయన దేశమును భాషలను బట్టి విభజించుటవలన, పరిపాల నము దేశభాషలలోనే సులభముగ ప్రజలచేత జరిపించబడవచ్చు ననియు తన సూత్రముల నవలంబించిన, యేగవర్నమెంటు అక్కరనే లేదనియు, ఉద్యోగములకు తంటాలు పడు యీపెద్ద లకు యీరాష్ట్రవిభజనమును గురించి ఉపదేశించుటకంటె, తెలుగువారము, అరవము నేర్చుకొని అరవజిల్లాలలో వారికి ప్రత్యేకరాష్ట్ర ముండుట మంచిదియని ఆందోళనము చేసిన

యెడల, వారుదినిలోనున్న సదుపాయములు తెలుసుకొని యీ యరవనాయకులకు వారే వ్రాసి రాజు చెప్పెదరనియు సలహా యిచ్చిరి. ఆయన దక్షిణఆఫ్రికాలో రెండుమూడు భాష లలో తమ అప్పీళ్లను ప్రచురించుచుండిరట. ఆదినమునుండి మేము ద్రావిడులకు విడియాకు లిచ్చి వచ్చితిమి. అప్పుడు నూతనముగా రాజకీయరంగములో ప్రవేశింపదలచిన యస్. శ్రీనివాసయ్యంగారును, నేను తలపడితిమి. వీరును, వీరి అరవ సోదర్లును, మన నెల్లూరు వచ్చి తెలుగు తెలియక ఆంగ్లేయ ములో మాట్లాడుట హాస్యాస్పదముగా నున్నదని అప్పుడు హాజరుగా నుండిన ఆనీబెజంటుగారి న్యూ యిండియాకు వ్యాసము నేను పంపితే యీ విషయముతప్ప ఆంధ్రరాష్ట్రి నిర్మాణావశ్యకతనుగురించి వ్రాసిన తక్కిన భాగమును మాత్రము ప్రచురించినది. తక్షణము మేము అరవలతో విడి పోయి ప్రత్యేక ఆంధ్రా కాన్ఫరెన్సు 1913 సంవత్సరము మెయిమాసములో బాపట్లలో జరిపితిమి. నేను నానా దేశ రాజ్యాంగచరిత్రమును వ్రాసి అచ్చు వేయించితిని. అంతకు పూర్వమే కృష్ణా విశాఖపట్టణముడిస్ట్రిక్టు కాన్ఫరెన్సులలో యీ యాంధ్రరాష్ట్రి నిర్మాణావశ్యకత వాంఛనీయమని తీర్మానములు చేయబడెను. నేను, ముట్నూరి కృష్ణారావు గారు, కౌతా శ్రీరామశాస్త్రి మొదలగువారు దత్తమండ లమును నెల్లూరు, అనంతపురంజిల్లాలలో ముఖ్యపట్టణము లలో యీ విషయమునుగురించి ఉపన్యాసము లిచ్చుచు

ప్రచారము కావించితిమి. తరువాత బెజవాడ, కాకినాడ, విశాఖపట్టణముల ఆంధ్ర ప్రొవిన్షల్ కాన్ఫరెన్సులలో క్రమ క్రమముగా యీ తీర్మానమునకు యెక్కువబలము చేకూరి ఆచరణలో పెట్టుటకు గొప్ప యాందోళనము జరిగినది. 1914 లో యూరపుమహాసంగ్రామము మొదలుపెట్టగానే ప్రజలకొరకు అంతర్జాతీయ ధర్మశాస్త్రమును వ్రాసితిని. 1920 వ సంవత్సరములో మహాత్ముల వారి సత్యాగ్రహోద్యమము బయలుదేరగానే ఆంధ్రోద్యమము కొంతకాల మడుగంటినది. ఆయన బందరుకు వచ్చి యుద్బోధ కావించగానే ప్లీడరీవృత్తిని మానుకొని, తిలకునిధికి గుడివాడ, దివిసీమలలో తిరిగితినిగాని, మా డాక్టరు పట్టాభి సీతారామయ్యగారికి గలిగిన యుత్సాహము నాకు లేక, నేను వెనుకంజవేయుచునే యుంటిని. పారల్లెల్ గవర్నమెంటు వచ్చునని నా కెంత మాత్రము ఆశలేదు. గాంధివిధానమం దంతకును నాకు నమ్మకము పుట్టలేదు. ఈ విధానము స్వతస్సిద్ధముగా మంచిదే. నిరాడంబరజీవనము, ఉత్కృష్టాదర్శములు కలిగించునుగాని, రాజకీయమోక్షమునకు యీ మార్గము సహకారి కాదని మొదటినుండియు నే నభిప్రాయపడితిని. ప్రస్తుత పరిస్థితులలో యిదితప్ప వేరుమార్గ మెవరును చూపించజాలక పోబట్టియే, తిలకుమహారాజుగారును, వారి యనుచరులమైన అతివాదు లందరము యీ నిరాకరణసూత్రము నవలంబించ వలసివచ్చినది. ఒక్క మహాత్ముడుదక్క యితర నాయకు

లెవరును దీనిని మతసూత్రముగ నవలంబించినట్లు కనుపడ లేదు. రాజకీయస్వాతంత్ర్యములకు గాంధిగారిని మన నాయకు లందరు ఉపయోగించజూచుకొనుచుండిరని నేను గట్టిగ నమ్మి యుంటిని. మనోవాక్కాయకర్మలయందు అహింసా సత్య సూత్రముల నవలంబించుట, అప్పటి వీలుకొరకుతప్ప మత ధర్మముగా యీ కలియుగములో సామాన్యప్రజలచే నవలం బింపజేయుట సాధ్యము కాదని నాకు తోచినది. తిలకుగారి శిష్యుడనై యుండి, ఆయన గీతారహస్యము నంతయు రెండు మూడుసార్లు పఠించినవెనుక పై యభిప్రాయమే బలపడినది. నిరాయుధులైన ప్రజలు నిరాశచేత అరాజకు లగుదురుగాని, స్వార్థత్యాగ మవలంబించి ఒక్కుమ్మడిగ మొండిపట్టుకు గడంగి పన్నుల నీయకుండ సర్కారువారు పెట్టుబాధలకు లోనగుటకు శిద్ధపడజాలరని నేననుకొంటిని. దీనికి నిదర్శన ముగా మహాత్ముడు అహమ్మదాబాదుకాంగ్రెసులో కొండా వెంకటప్పయ్యగారు, గొల్లపూడి శ్రీరామశాస్త్రిగారు మొద లగువారు గుంటూరులో శాసనధిక్కారము ప్రయోగించెద మని చెప్పినపుడు తాను ఒక్క బార్డోలీతాలూకాలో దానిని ప్రవేశపెట్టి చూచెదననియు, తరువాత యట్టి పరిస్థితులున్న చోటుల నవలంబించవచ్చుననియు నెంత చెప్పినప్పటికి గుంటూరుజిల్లా మొదలగు ప్రదేశములలో దానిని ప్రవేశ పెట్టిరి. బలవంతముగా కరిణీకములను మాన్పించుట నేను స్వయముగా నెరుగుదును. తుదకు మహాత్ముడు ఒక్క

జిల్లాలోనైనను యీసూత్రమును జయప్రదముగ అమలులో పెట్ట కుండ చేయుటకు మనమే కారకుల మైతిమి. దేశ మంత్రియు ఓపిక పట్టలేకపోయినది. మన వాలంటర్లే ఆగ్రహముతో జీవించి యున్నవారిని అగ్నిహోత్రములో పడవేసి చౌరీచౌరాలో ఘోరమైన హత్యలు కావించిరని ఆయన కొమారుడే తంతి వార్త నంపగా తనపన్నుల నిరాకరణసూత్రమును అమలులో పెట్టక ఆపుచేసి దేశములో జరిగిన హత్య లన్నిటికిని తానే జవాబుదారునని చెప్పుకొని జయిలుకుపోయెను. నేను తిలకు మహారాజులవారి చతురోపాయములలో దండోపాయము లిప్పటి పరిస్థితులలో పనికిరాదని ఆంధ్రపత్రికకు వ్యాసము వ్రాయగా యీ విషయము నాతో సదా చర్చించుచు, బి. యే. లో చరిత్రను చదువుచుండిన నా రెండవ కుమారుడు రామమోహన్ నాకు తెలియకుండా ప్రపంచములో అది వరకు విప్లవములు అనేకము జరిగి స్వాతంత్ర్యము సంపాదించు కొన్న ప్రజలు రక్తపాతము లేకుండ తమ కార్యములు నిర్వ హించలేనట్లు ప్రపంచానుభవ ముండగా దానికి వ్యతిరేకముగ నడపు గాంధిగారి విధాన మెన్నటికి జయప్రదము గాదని, ఆ సంచికలోనే మరియొక వ్యాసము వ్రాసెను. ఈ రెండు వ్యాసములును కాకతాళీయముగ ఒక్కసారే ఆపత్రికలో పడ గానే మా నాగేశ్వరావుగారికి ముందుగా వారంటును గవర్నమెంటువారు జారీ చేసినట్లు నాకు చెన్నపట్టణము నుండి తంతి వచ్చినది. మే మిద్దరము దస్కతులు చేసినవే

గనుక, అసెమ్బ్లీను, సెర్చి జరుగుటకు ప్రారంభించకముందే పోలీసువారిచేతకు పత్రికాసంపాదకు లిచ్చివేసిరి. నేను రామదాసుగారికి వ్రాసి, కార్యనిర్వాహకసభ్యులైన సి. పి. రామస్వామిఅయ్యరుగారితో మాట్లాడి కుర్రవాడు చిన్నతనముచే వ్రాసెననియు, అతనికి మూర్ఛగుణ ముండుటచే మనోతీవ్రత వలన అట్టి వ్యాసమును వ్రాసెనుగాన క్షమించవలసిన దనియు చెప్పమంటిని. అవసరమైతే నేను వచ్చెదనంటిని. మా నాగేశ్వరరావుగారు పిల్లవాని వ్యాసమంతయు, వివిధరాజకీయ మార్గముల చర్చయేగాన, దౌర్జన్యము ప్రస్తుతము జరిగించ వలసినదని పురికొల్ప ప్రయత్నించ లేదనియు, తాను క్షమాపణ యీయుననియు పట్టుబట్టెను కాని, యింతలోనే, ప్రాసిక్యూషన్ ఆర్డరులో తేదీ పొరబాటున తప్పు పడుటవలన, తిరిగి కార్యనిర్వాహకసంఘములో నూతనశాంక్షను చర్చకు వచ్చినపుడు, జస్టీసుమంత్రి వర్గమువారే కొద్దిగా పత్రికలో, సదరు పిల్లవాని వ్యాసము పొరబాటుగా ముద్రింపబడినదని వ్రాయునట్లును, ప్రాసిక్యూషన్ తీసివేయ బడునట్లును తీర్మానము కావించిరి.

మహాత్ములవారు ప్రవాసశిక్ష కొంతకాల మనుభవించిన పిమ్మట విడుదల చేయబడిరి. అప్పటినుండి 1930 వ సంవత్సరమువరకు దేశములో నంతయు నిర్మాణకార్యక్రమమును ప్రవేశపెట్టి పనిచేయును, తానే స్వయముగా లవణశాసనోల్లంఘనము కావించుటకు ది 12-3-1930 వ తారీఖున సబ

ర్మతీ యాశ్రమమునుండి సముద్రముఒడ్డున నున్న దర్శన గ్రామమునకు డెబ్బదిమంది యనుచరులతో బయలుదేరెను. నేను కాళ్లనొప్పులు మంటలను కుదుర్చుకొనుటకు, అంతకు పూర్వమే కోవూరునుండి బయలుదేరి ది 14-3-30 తారీఖున కూనూరులో ప్రవేశించితిని. లవణసత్యాగ్రహము ముమ్మరమై చెన్నపట్టణములో మా నాగేశ్వరరావు ప్రకాశంగార్లను అరెస్టు చేయగానే, నేను పట్టణమునకు గాని, లేక సరాసరి బందరకు గాని ప్రయాణముకట్టగా, డాక్టరు అడ్డుతగిలినాడు. ఆగష్టువరకు నేను కొచ్చిన్‌మహారాజుగారి హాస్పటలులో చప్పిడిపథ్యముతో, ఉండవలసి వచ్చి, సత్యాగ్రహోద్యమములో, నాసోదర్లు పట్టాభి కృష్ణారావుగార్లతో, పాల్గొని జయిలుకు పోవుట నోచుకొనక పోతినిగదా యని మిక్కిలి పరితాపము నొందితిని. నాముఖ్యబంధువులు, స్నేహితులు జయిళ్లకు పోవుచుండగా నేను బయటనుండి చూచుచు వ్యర్థుడనై మహాత్ముని యనుచరులలో నొకడనై యుండియు పుణ్యమును సంపాదించుకొనుటకు దేశసేవ చేయలేకపోతిని గదా యను దుఃఖము యిప్పటికిని కలుగుచున్నది. గాంధి యిర్విను పాక్టు రాబోవు రౌండుటేబిల్ కాన్ఫరెన్సులో వమ్మైనను యెడల, తిరిగి సౌమ్యయుద్ధములో ప్రవేశించవచ్చును గదా యను గంపెడాశతో నుండగా నాకు నూతనముగా Double hernia ఒకటి సంభవించి నడవజాలకున్నాను. నేనిక యుద్ధరంగములో సేనాముఖమున నుండుటకు అసమ

ర్ధుడ నైతిని. జయిలుకు వెళ్లి బ్రతుకజాలనని తోచుచున్నది. దూరమందుండి, ఉద్యమమును ఆశీర్వదించుటతో తృప్తి నొందవలసి వచ్చునట్లు కనుపడుచున్నది. ముందు దైవము నన్ను యెట్లు నడిపించునో తెలియదు.

నా కిప్పుడు రషియా దేశములోని సమిష్టివాదులమీద యెక్కువ మక్కువ కలుగుచున్నది. అమెరికాలోని ధనవంతుల గొప్ప పెట్టుబడి వ్యాపారమునకును, రషియాలోని సమిష్టివాదపరిపాలకుల జాయంటువ్యాపారమునకును గొప్పసంఘట్టనము బయలుదేరినది. రషియాలో ప్రభుత్వమువారే, వ్యవసాయము, వాణిజ్యము, పణ్యనిర్మాణస్థానము లన్నిటిని తమ చేతులలో నుంచుకొని, ప్రతి వస్తువును, లాభము వేసికొనకుండకనే అతి చౌకధరలతో ప్రపంచము నంతయు అయిదు సంవత్సరములలో ముంచదలచిరి. వారి రాజకీయ విధానమును, అక్కడి ప్రజలు మిక్కిలి స్వార్థత్యాగముతో నవలంబించుటకు వారి పరిపాలకులకు తోడ్పడుచున్నారు. ప్రభువులు తమ బలము నుపయోగించికూడ మూర్ఖులను తమ దారికి తీసికొనివచ్చుచున్నారు. స్వంత ఆస్తి యనునదిలేకుండ చేయుచు, అందరును కష్టించి పని చేసినందుకు వారికి తగిన భోజనవసతులను కల్పించుచున్నారు. 18 సంవత్సరములోపు బాలురును, 60 సంవత్సరములు దాటిన వృద్ధులును, పనిచేయ కూడదు. మొదటివారికి ఉచితముగ అన్నవస్త్రము లిచ్చి విద్య చెప్పించుటకును, రెండవవారికి పెన్షనల నిచ్చుటకును

కావలసిన యేర్పాట్లు చేయబడుచున్నవి. ప్రతివాడును, తన కేపూట కాపూటకు కావలసినది సావయట్లు సప్లయి చేయుచున్నపుడు, స్వార్థము, అసూయ, ఆగ్రహములు యెక్కడ నుండును? నేరముల కవకాశమేది? ప్రతివాడును సంతృప్తితో సౌఖ్యము ననుభవించును. ఈ స్థితికి దేశమంతయు వచ్చుటకు నిరంకుశత్వము, దౌర్జన్యము అక్కడి పరిపాలకు లుపయోగించకతప్పినదికాదు. అమెరికావారును, రష్యావారును, యంత్రసామగ్రితోనే పోటీ చేయుచున్నారు. ఈ యుభయుల విధానము భౌతిక శాస్త్రపరిశోధనలమీదనే యాధారపడియున్నది. ఈ రెంటికిని వ్యతిరేకముగ మన మహాత్మగాంధిగారి ఆధ్యాత్మికవిధానము బయలుదేరినది. నిరాడంబరజీవనము ఉత్కృష్టాదర్శములు కలిగి, అహింసాసత్యములమీదనే సమస్త ఉద్యమములను ఆధారపరచుకొని, మానవకళ్యాణమునకు తోడ్పడవలసినదని మనలను మహాత్ములవారు హెచ్చరించుచున్నారు. మొత్తముమీద ఈయన రష్యాదేశస్థులగు టాల్స్టాయి, లెనిన్‌గార్ల యాదర్శముల నొప్పుకొందురుగాని, రెండవవారి రాజకీయవిధానమును ఖండించును. నవనాగరికతకు మహాత్ముడు విరోధియని యెన్నటికిని నమ్మరాదు. సమస్త యంత్రసామగ్రియు, భౌతికజ్ఞానమును మానవకళ్యాణమునకే ఉపయోగింపచేయుటయే యీయన సంకల్పము. వానికిమాత్రము మనము దాసులము కాకూడదు. ఈయన సత్యాగ్రహవిధానములో గొప్ప సాధకుడు, అనుభవజ్ఞుడు,

స్థితప్రజ్ఞుడు, సంకల్పసిద్ధుడు. ఈ యంత్రసామగ్రిని దాని యజమానులకును, పనివాండ్రకును సమానహక్కులతో నడపవలెనుగాని, వానివలన కలుగు లాభమంతయు పెట్టుబడిదార్లకును, కూలిమాత్రము కష్టించి పనిచేయువాండ్రకును పంచి యిచ్చుట దేశమునకు అనర్థదాయకమని యీాయన తలంపు. అనేక సాంఘికవిప్లవములు బయలుదేరినగాని, యీా స్థితి ప్రపంచ మంతలో పాదుకొనదు. నే నిప్పుడు ప్రస్తుతము ప్రపంచములో నడచుచున్న రాజకీయార్థిక మతసాంఘిక విప్లవములనుగురించి జనసామాన్యమునకు బోధించు చిన్న చిన్న గ్రంథములను వ్రాయించుటయే నాకు మిగిలియున్న స్వల్పజీవితకాలముయొక్క పరమావధిగ పెట్టుకొని, యీా కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమును ఒక విమర్శన సంస్థాపనగ చేయదలచితిని.

అధ్యాయము ౧౦

సంసారబాధలు, వానప్రస్థము

నేను, నా భార్యా యిద్దరుకొమాళ్లతో 1895 లో బందరు ప్రవేశించితిమి. వారితరువాత ఒక కొమారుడును, ముగ్గురు కుమార్తెలును కలిగిరి. నేను ప్లీడరీవృత్తిలో ప్రవేశించేటప్పటికి యెట్టి ఆస్తియు నాకు లేనందున జీవితము ఋణ

భంగురముగాన, భార్యాబిడ్డలు, నా యనంతరము అన్న వస్త్రములకు యిబ్బంది పడుదురని, నా జీవితమును Oriental Insurance Co. లో అయిదువేలరూపాయీలకు భీమా చేయించుకొంటిని. నెలకు పది రూపాయీలు ప్రీమియమ్ కట్టలేనని యిన్షూరెన్సు యేజెంటుగారగు వారణాశి యజ్ఞేశ్వరుడుగారు ఆరేసిమాసములకు తానే ముందుగా కట్టి, నెలవాయిదాలమీద సదరు మొత్తమును వసూలు పరుచుకొనేవారు. ఇట్టి సహాయము నాకు కొంతకాలము ఆయన చేసినందుకు ఆయనయెడల యెల్లపుడు కృతజ్ఞుడనై యుందును. నేను మొదటి అయిదారుసంవత్సరములలో నిల్వ చేసికొన్న సుమారు మూడువేల రూపాయీలు మా రెంటాల వేంకటసుబ్బారావుగారికి తాను గొప్ప ఆర్థికచిక్కులలో నుంటినని వ్రాయగా పంపితిని. నా భార్య మిక్కిలి అనుకూలవతి యగుటచే నా యార్థికవిషయములనుగురించిగాని, నా ఖర్చులనుగురించిగాని, తనకు నగలు, నా సొమ్ములుగురించిగాని యెప్పుడు నన్ను బాధించలేదు. నా సౌఖ్యమును, పిల్లల సౌఖ్యమును విచారించుకొనుటతప్ప, ఆమె యేమియు జోక్యము కలిగించుకొనలేదు. నాకు చిన్నప్పటినుండియు పొదుపుగా నుండుటయు, చుట్ట, పొడుము, తాంబూలములు మొదలగు అభ్యాసములు లేవు. తేయాకు, కాఫీ, పుట్టిన నాటనుండి యీరోజువరకు యెట్లుండునో నాకు తెలియదు. కోర్టుకు మధ్యాహ్నము వెళ్లేటప్పుడుమాత్రము త్రోవపుడు

బండియో, బైసికిలో, జట్కాబండియో ఉపయోగించి తిరిగి వచ్చేటప్పుడు కాలినడకయే. అందరితోపాటు అప్పుడప్పుడు స్వల్పచందాల నిచ్చుటయేగాని, మొదటి పది సంవత్సరములలో నేనంతగా పెద్ద మొత్తములు దాన మీయలేదు. నే నెప్పుడు విద్యార్థులకు ముష్టి పెట్టుట, వారము లిచ్చుట, కాలుచేతులు కళ్లు కలిగి బలిష్ఠులైన బ్రాహ్మణులకును యితరులకును ముష్టి పెట్టుట నిక్కలి యేవగించుకొనుచుంటిని. కాబట్టి నేను పిశినారినని అందరు అనుకొనేవారు. అయిదారు సంవత్సరములు గానసభలు జరిపి, నా చేతిడబ్బు కొంచె మెక్కువగా ఖర్చు చేయవలసివచ్చినది. నా కొమాళ్ల వడుగులు కోవెలలోగాని, యింటివద్దగాని ఒక పూటలో ముగించుచుంటిని. నా కొమాళ్ళ వివాహములకు నేను వరకట్న మెంతమాత్రము పుచ్చుకొనలేదు. కొమార్తెల పెండ్లిండ్లకు వరకట్నములు యీయనక్కరలేకుండ భగవదనుగ్రహము వలన నాకు అల్లుళ్లు దొరికిరి. నేనే నాకోడళ్లకును, కొమార్తెలకును నాకు తోచినంత యిచ్చితిని.

ప్లీడరీలో వీలైనంతవరకు నేను న్యాయముగా ధనము నార్జించితిని. నా పుణ్యవశమున బ్రతికిచెడిన సాంప్రదాయ కుటుంబములో చేరి తన పినమామగారిచేతనే అరెస్టు అయి కోర్టుకు తీసికొనిరాబడిన భాగవతుల పిచ్చయ్యగారిని నేను విడిపించి, ఆయన జ్ఞాతియైన ప్లీడరు సుబ్రహ్మణ్యముగారి శిఫారసుమీద నేను నా గుమాస్తాగా యేర్పరచుకొంటిని.

ఈయన మంచి తెలివి గలవాడు. నా కుడిభుజమువంటివాడు న్యాయమార్గమును తప్పనివాడు. ఉదారస్వభావము కలవాడు. ఈయనను నాకు మిత్రునిగను, సోదరునిగను చూచు కొనుచుంటిని, నా యందు ప్రేమవిశ్వాసములు యీాయనకు మిక్కిలి మెండు. ఈయన నేను సంపాదించినది జాగ్రతపర చుచు స్వల్పవడ్డీలమీాద తణఖాలమీాద అప్పులిచ్చి, వృద్ధి చేయుచుండెను. నాకు కావలసిన ఖర్చులకు, నెలకు ఒకటి రెండుసార్లు లెక్క పుస్తకములలో దస్కతుచేసి నా భార్యను యింటివ్యవహారములకు వాడమని ఆమె చేతిలో వేయుటయే గాని, నేను యెన్నడు జమాఖర్చులను తణిఖీచేయడములేదు. తరువాత మా పిచ్చయ్యయే తణఖాపత్రములమీాద వచ్చిన సొమ్మును, క్రమక్రమముగా బందరు కో ఆపరేటివు బ్యాం కును మేము స్థాపించినపుడు దానిలో షేర్లక్రిందను, ఫిక్సెడు డిపాజిట్లక్రిందను వేయుచుండెను. నా స్నేహితుడును, నాయా ర్థికవిషయములను బాగుగా యెరిగియున్నవాడు నగు డాక్టరు భోగరాజు శీతారామయ్యగారి సలహాపైని, ఆ మొత్తమునం తయు, గుడ్లవల్లేరు కో ఆపరేటివు మార్గేజిబ్యాంకు నూతన ముగా పెట్టినపుడు దానిలో డిబెంచర్లు కొన్నాను. బందరులో చేసిన వివాహములన్నియు, మా పిచ్చయ్యగారి చేతిమీాదనే జరిగినవి. ఆయనయే నాకు సొలిసిటరు. నేను బారిస్టరును ప్లయింట్లు, ఆన్సర్లు పిటీషనర్లు అన్నియు ఆయనే తయారు చేయగలవాడు. నేను చివరకు వానిని సరిచూచుట మాత్రమే

జిల్లాకోర్టు సబుకోర్టులలో పని పూర్తిగా యున్నపుడు, నేను మధ్యాహ్నము రెండుగంటలకు గాని జిల్లాకోర్టునుండి, సబుకోర్టుకు రాలేకపోతే, మా సబు జడ్జీగారగు, అయి. యల్. నారాయణరావునాయడుగారు, మా పిచ్చయ్యగారి చేతనే స్మాలుకాజు దావాలన్నిటిలో సాక్షులనుకూడా క్రాసుపరీక్షచేయనిచ్చి, పని పూర్తిచేసికొనేవారు. నా కొమాళ్లు ముగ్గురు బందరు హైస్కూలులో స్కూలుఫైనల్ పరీక్ష ప్యాసుచేసి, మద్రాసు కాలేజీలలోనే చదివినారు. పెద్దకుమారుడు, కృష్ణమోహన్ వేమవరపు రామదాసు పంతులుగారి అల్లుడు యమ్.యే.బియల్. ప్యాసై చెన్నపట్టణములలో అడ్వకేటుగా నున్నారు. రెండవ ఆయను రామమోహన్ ప్రెసిడెన్సికాలేజిలో చదువుటకు వెళ్ళిన కొద్దిమాసములకే మూర్ఛగుణము కనుపడి, అప్పటినుంచి, డాక్టరు కోమన్ మొదలగు ఇంగ్లీషువైద్యులు, ఆయుర్వేదయునాని వైద్యులు, యెన్నివిధముల ప్రయత్నించినను జబ్బుయెక్కువైనది. ఆ జబ్బులోనే, యఫియే ప్యాసయినాడు, చరిత్రలో బి.యే హానర్సుకు చదువుచుండగా మరింతజబ్బు హెచ్చగుటచే, బందరు తీసికొనివచ్చి నోబిల్ కాలేజిలో ప్రవేశపెట్టగా, బి.యే పరీక్షలో యింగ్లీషు ప్యాసైనాడు. చరిత్రలో పరీక్షాపత్రములను ఆన్సరు చేయుచున్నపుడు ఫిట్సువచ్చి పరీక్ష నీయలేకపోయెను. అప్పుడు నేను బలవంతముగా చదువుమానిపించి పుస్తకములన్నిటిని బీరువాలో పెట్టి తాళమువేయగా తనకేమియు పాలుపోలే

దని, మహమ్మదీయ యుపాధ్యాయునిదగ్గర ఉర్దూభాషను, హిందీభాషను వ్రాయను చదువను నేర్చుకొని, తులసీదాసు రామాయణమును, హిందీవ్యాకరణమును వ్రాసి, ఆంధ్రపత్రికా ఆఫీసునకు పంపెను. ఇతనిమూర్ఖ గుణమునుబట్టి వానిలో తప్పులేమైన దొర్లినవేమో. కాని అవి అచ్చుపడలేదు. మూడవకొమారుడు జగన్మోహన్ పచ్చియప్ప కాలేజిలో బి.యె వరకుచదివి, గణితశాస్త్రములో బి.యే ప్యాసై యింగ్లీషులో తప్పి, విజయనగరము కాలేజిలో తిరిగి చదివెను గాని యింగ్లీషులో ప్యాసుకాకపోవుటచే, యీ యనను బొంబాయి విక్టోరియా టెక్నికల్ యిన్స్టిట్యూటులో, యలెక్ట్రికల్ మెకానికల్ యింజనీరింగు క్లాసులో, నాలుగుసంవత్సరములు చదివించితిని. ఈయన ఆనర్సుతో ప్యాసై లండను గిల్డుపరీక్షలో కూడ నుత్తీర్ణుడై, యిప్పుడు బొంబాయిలోనే G. I. P. Ry. గవర్నమెంటు పనిలో నెలకు రు 225 ల జీతము మీదనున్నాడు. నా పెద్దకుమార్తెను శాంతరాజామణిని, మా వెంకటసుబ్బారావుగారు జీవించియుండగానే ఆయన మేనల్లుడును మా కాశీనాథుని నాగేశ్వరరావుగారి భార్యా తమ్ముడును అగు మల్లాప్రగడ రామచంద్రరావు బి.యె. బి.యల్. ఆడ్వకేటు మద్రాసుకు యిచ్చి 1915 లో వివాహముచేసితిని. ఆ పిల్ల ది 18-2-22 తారీఖున బందరులో ఒక మగపిల్లవానిని కని చనిపోయినది. అప్పుడు ఆయనకు నా మూడవకొమార్తె సూర్యకుమారి నిచ్చి కోవూరులో ది 27-1-25 తారీఖున తిరిగి వివాహము

చేసితిని. నా రెండవకుమార్తె శారదామణిని యిప్పుడు రాజమహేంద్రవరములో ప్లీడరీచేయుచున్న వాడ్రేవు బాపిరాజు బి.యె బి.యల్ గారికి బందరులోనే ది 9-5-20 తారీఖున వివాహము చేసినాను.

నా పెద్ద కొమార్తె చనిపోవుటయే నాకు గొప్పదెబ్బ. నా రెండవకొమారునికి మూర్ఛపోయేటట్టు కనుపడలేదు. అతను మిక్కిలి తెలివైనవాడైనను, క్రమక్రమముగ స్తబ్ధుకాజొచ్చెను. వివాహముచేసి భార్యకాపురమునకు వచ్చినతరువాత, జబ్బుపోవునని కొందరు, అది పోయినను పోకపోయినను, తల్లిదండ్రుల తరువాత అతనిని జాగ్రతగ కనిపెట్టతగినవారు భార్యతప్ప మరియెవరు ఉండజాలరనియు, కాబట్టి వివాహముచేసి తీరవలెనని కొందరు సలహానిచ్చిరి. కాని చాలా కాలమువరకు వివాహము చేసికొనుటకు ఆయన ఒప్పలేదు. మన్నారు కృష్ణారావుగారు మొదలగు పెద్దలు, తమపిల్లలను యిచ్చుటకు వచ్చినపుడు, యితనికీ మూర్ఛ గుణమున్నది గనుక, పెండ్లిపీటలమీద క్రిందపడినను, మనస్తాపములేకుండ సంతోషముతో పిల్లనిచ్చిననే గాని, నేను వివాహముచేయనని స్పష్టముగా చెప్పుచుండెవాడను ఇట్లుండగా, నా వలన సహాయము పొందిన అడవికొలను కనకరాజుగారు, తనతమ్ముని బందరుకు పంపి అతనికొమార్తెను చేసికొమ్మని నిర్బంధించెను. నేను నిజస్థితు లన్నియు దాచకుండ చెప్పి తమ భార్యామొదలగువారితో ఆలోచించి, మేము తల్లిదండ్రులము చనిపోయి

నను, అత్తమామలే అతనిని తల్లిదండ్రులుగా కనిపెట్టినసే నేను, వివాహము చేసెదనని స్పష్టముగ చెప్పి పంపితిని. పిల్ల వాడు తెలివైనవాడనిన్ని, నేను ఆయనకుటుంబమునకు జీవ నాధారము కల్పించెదననిన్ని, యీ మూర్ఛ గుణము క్రమ క్రమముగా తగ్గిపోవచ్చుననిన్ని వారునమ్మి ముహూర్తమేర్ప రచి, నాకువ్రాసి, రాజమండ్రిలో పెద్దమనుష్యులందరికి శుభ లేఖలను వారు, మా భావమరది ధరణిప్రగడ శివరావుగారు మునిసిపల్ సెక్రటరీ గనుక ఆయనద్వారా బటువాడాచేసి యుంచిరి. నేను బందరునుంచి వెళ్లి, ఆ యెడవిడొలను వారి యిల్లే మా భావమరదిగారి యింటికంటె విశాలముగుటచే, స్నాతకమునకు అక్కడకే వెళ్లితిని. ఆ రాత్రి మా పిల్లవానికి ఫిట్టురాగానే, నాకు కాబోవు వియ్యపురాలు కంట తడిపెట్టు కొన్నట్లును, బంధువులలో అమ్మలక్కలు అయ్యో యిట్టిపిల్ల వానికిచ్చి పిల్లగొంతుక కోయవద్దని సలహాచెప్పినట్లును నాకు ప్రొద్దున తెలిసి కాబోవు వియ్యంకునితో యీ విషయమై మాట్లాడగా, అదియంతయు నిజమేయని యొప్పుకొనుచు, జాడ్యముయొక్క తబిశీలును తిరిగి అడుగజొచ్చెను. నా మనసు ఖేదపడి, తత్క్షణము బండ్లమీద తిరిగి సామానువేయించుకొని అది మా యూరేగనుక మా భావమరిదింటికి వచ్చి వేసితిని. అడవిడొలను అన్నదమ్ములందరు నేనుకుటుంబముతో తర్లివెళ్లు చుండగా యూరుకొని, మా యింటికి వెళ్లినతరువాత, నలు గురిలో తమకు మాటరాకూడదని, అన్నదమ్ములు భీమరాజు

గోపాలరావుగార్లు మొదలగువారు వచ్చి తిరిగి నన్ను రావల సినదని ప్రాధేయపడజొచ్చిరి. ఇది యంతయు వేమమని యెవరు గ్రహించజాలరు? బలవంతముగ, దుఃఖపడుచున్న వియ్యపురాలిచే, కన్యధార పోయించుటకు నే నెన్నడైన ఒడ బడుదునా? నాకు యెట్టియగౌరవము లేదనియు నా తప్పి యేమియు యీ విషయములో లేదనియు, ఆకుటుంబమువారికే అనాలోచితముగ ఈపని జరిగించినందుకు అగౌరవము కలుగు ననియు, చెప్పి, వారిప్రార్థనలను నిరాకరించితిని. ఆ ముహూ ర్తమునకే, ఆ పిల్లకు, అదివరకే ఒకవరుని నిశ్చయించుకొనియే యున్నారుకాబోలును. ఆ పెండ్లికొడుకుని తండ్రి చని పోయి కొద్దిమాసములే అయినను ఆ పిల్లనిచ్చి వివాహము జరిపించిరి. ఇప్పుడు ఆ పిల్ల సుఖముగా పిల్లలతో కాపురము చేయుచున్నందుకు నాకు పరమసంతోషము. ఇక మా పిల్ల వాని విషయములో నేను, ఆ పిల్లవాడు యెంతవలదన్నను, పై కారణములచేత వివాహము అవశ్యకమని స్థిరపరచి నా భార్యా మేనత్త కుటుంబములో చేరిన దగ్గరబంధువులే తమ 13 సం॥ముల వయస్సుగల పిల్లను కొవ్వూరు సమీపమున నున్న ఊనకట్లగ్రామమునుండి తీసికొనివచ్చి, మా అత్తవారి యింటియొద్దనున్న మల్లెలవారి సత్రములో దిగి, మా వానికి, ఆ ముహూర్తమునకో మరుచటిదినము ముహూర్తముననో ముడిపెట్టిరి. ఈ పిల్లకు వైధవ్యప్రాప్తి యున్నది కాబోలును. ఇతను ది 1-9-28 తారీఖున పైపోయిడు జ్వరమువచ్చి, దాని

లో ఫిట్సుకూడా వచ్చి, శరీరములో శక్తిచాలక, 20 రోజులు మంచమెక్కి ఆ పిల్లవాడు చనిపోయెను. ఇతనికొరకే, యీ కోవ్వూరు గ్రామములో యీ గోదావరితీరమున యీ గోష్పద క్షేత్రమునందు యీ యాంధ్రగీర్వాణవిద్యాపీఠమును కనిపెట్టు కొని, యితను నేను, ప్రశాంతముగ కాలము గడపవలెననియు యితని మేనమామగారును, చెల్లెలును, పిల్లనిచ్చిన మామ గారి కుటుంబమువారును సమీపమున నుందురు గనుక, యితను ఒకవేళ జీవితకాలమంతయు అవధ్యుడైనను, యితనికి ఉపచారములలో యెట్టిలోపము జరుగదని, బందరులో నా కొమార్తె 1922 సం॥ ఫిబ్రేవరి నెలలో చనిపోగానే, యీ కోవ్వూరునివాసస్థానముగనుంచుకొనుట కేర్పరచుకొని,యిక్కడ స్థలమును యింటెని కట్టుటకు, యితనిభార్య మేనమామయు, నా భార్య మేనత్త మనుమడైన మానాప్రగడ సూర్యప్రకాశ మునకు సొమ్ము పంపితిని. నేను 1924 డిసెంబరులో వచ్చి, తక్కిన మరమ్మతులు పూర్తిచేయగా సుమారు రు 15000 లు ఖర్చైనది—కాని, తా నొకటి తలచిన దైవమొకటి తల చెను. ఈయన చనిపోగానే, యీయనకు పిల్లలింకను కలుగ లేదు గనుక, యితనిభార్య పుట్టింటికి వెళ్ళిపోయినది. నా కొమాళ్లు యిద్దరు చెన్నపట్టణం, బొంబాయిలలో నుండు టచే, యింత పెద్దయింట్లోను, నేను నా భార్యా యుండవలసి వచ్చినది. చనిపోయిన పెద్దకుమార్తె కొమారుడు శాంతనరావు, తనతండ్రిదగ్గర మద్రాసులోనే చదువుకొనవలసి వచ్చినది.

నేను 1921 వ సంవత్సరములో, కోర్టులలో ప్రయివేటు కేజులలో పనిచేయుట మానుకొని, దేవాదాయధర్మాదాయ సంరక్షణకు, ఆంధ్ర దేశములో నా చేత నైనంతవరకు పనిచేయుటకు నిశ్చయించితిని. ప్రయివేటు పార్టీల కేజులను తీసికొనుచున్నయెడల, యీ ధర్మసంబంధమైన కేజులకు తగినకాలము వినియోగించజాలననియు, నేను యిరువదియైదు సంవత్సరముల ప్రాక్టీసులో సంపాదించుకొన్న ద్రవ్యము మీాద జీవనము చేయవచ్చుననియు యెంచి, 1924 సం॥ డిసెంబరులో కొవ్వూరు ప్రవేశించితిని. నా సహధర్మచారిణి యగు నా భార్య పార్వతమ్మగారు, నేను సంపాదన మానివేసిన తరువాత, నా యందప్పటికున్న గౌరవము కొంచెము కొంచెముగ తగ్గి, కొంతకోపము, కొంతచులకదనము నామీాద కనుపరచుచుండెడిది. ఇది స్త్రీలస్వభావమని యెంచి అలక్ష్యము చేయుచుంటిని. ఆమెతనఅయిష్టము బాగుగా కనుపరచుచుండినను, నేను కొవ్వూరులో యిల్లుకట్టుకొనుట, దానిలో స్థిరముగా ప్రవేశించుట జరిగినది. ఇక్కడ కొవ్వూరుకు వచ్చినది మొదలు, యేదియో ఒక స్వల్పకారణముమీాదనే, వైమనస్యము మా యుభయుల మధ్య జనించుచుండెడిది. మా యింట్లో మొదటినుండియు నా మాటే సాగుచుండుటయు పూర్వమువలెనే, నా భార్య దానిని శిరసావహించుటయు సంభవించవలెనని నాయిష్టానుసారముచొప్పున నాకు యుచితమని తోచినరీతిని నేను నడుచుకొనుచుంటిని. ఇది యామెకు కంటగింపుగ నుండెడిది. నాతో

మాటలాడకుండ ఒకప్పుడు కొన్నిదినములు గడచుచుండెను. నేనుకూడ ఆమెను పలుకరించక, యూరుకొనుట తటస్థపడు చుండెను. ముత్తెమువిూద గత యేడెనిమిది సంవత్సరము లలో, యీ కలహములు మిక్కుటము కాజొచ్చినవి. ఉభయులము వృద్ధులమగుచుండుటచేత, కోపములు, తామసములు యెక్కువగుచుండెను. ఈ విషయములలో యితరులు జోక్యము కలుగజేసికొనుట న్యాయముకాదు గనుక మేమే, కలహములు సర్దుకొనుచుందుము. గృహనిర్వాహకత్వము లో నేనెన్నడు జోక్యము పుచ్చుకొనలేదు. దానిని నాభార్యకే వదలివేయుచుంటిని. నా మాట కడ్డు చెప్పుట, నా భార్య, తాను కాపురమునకు వచ్చినప్పటినుండి ముప్పదిసంవత్సరము లలో యెన్నడు యెరుగదు. నేను నా ప్లీడరీ వృత్తిని మాని వేసిన తరువాతనే, నా లక్షణములను నా భార్య సహింపలేకపోయెను. నేను బందరుకు కాపురమునకు వెళ్ళినపుడుగాని, నా పిల్లలకు యెట్టియాడంబరము లేక వివాహోపనయనములు మొదలగు శుభకార్యములు జరిగించినపుడు గాని తనకునగలు నాణెములు, గొప్పచీరెలు పెట్టనపుడుగాని, ఆమెకు నాయందు యెంతమాత్రముఅసూయతగానికోపముగాని లేవు. వంటబ్రాహ్మణుని, బాహ్మణక్కలను నే నుంచకపోయినను, స్వయముగా యింటిచాకిరీ అంతయు చేయుచు, నాకు సేవచేయుచు, చదువుకొనుచు, పాడుకొనుచు, 1920 వ సంవత్సరాంతవరకు అనగా ముప్పదిసంవత్సరములు సంతృప్తితోను, సంతోషముతోను

కాలము గడపినది. నేను పనిమానివేయుట, నా పెద్దకుమార్తె పిల్లవాని కని చనిపోవుట, నేను తనకిష్టములేని కొవ్వూరులో గృహముకట్టి, ఆ గ్రామమునకు సంసారమును తర్లించుట, నా రెండవకుమారుని, ఆయన భార్యను ఆమెయభిప్రాయమునకు వ్యతిరేకముగ, చెన్నపట్టణము, అతని జబ్బుకుదుర్చుకొనుటకు పంపుట, ఆయన చనిపోవుట, తనతో సంప్రదించకుండ దాన ధర్మములను చేయుట, రామమోహన్ భార్యకు చదువునిమిత్తము నెలకు ముప్పదిరూపాయిలు పంపించుచుండుట, నేను పెద్దకుమార్తె కుమారుని, కొవ్వూరులోనే, తనదగ్గర యుంచక పోవుట, నేను అన్నము మానివేయుట, తానొక్కరితె బిక్కుబిక్కు మంటూ, యెవరితో మాటామంతిలేక, నేను గ్రామాంతరములకు వెళ్లినపుడు ఒక్కరితే, యిల్లు కనిపెట్టుకొని యుండుట, నేను పడకగది, వంటయిల్లు యెన్నడు త్రొక్కిచూడకుండుట, నేను మితభాషిగానుండి, సదా చదువుటలోను, వ్రాయుటలోను నిమగ్నమై యుండుట—యీ మొదలగున వన్నియు, ఆమె మనోవైకల్యతకును, మా యుభయులమధ్య భేదాభిప్రాయములకును ముఖ్యకారణములై వైమనస్యమును కలుగజేసినవి. మాలో యెవరో ఒకరు రెండవవారికి లొంగి పోవుచున్నయెడల గృహములో నెమ్మదికి భంగములేకుండ యుండి యుండును. నేను యేకాకిగానుండి, ప్రశాంతమును కోరుదును. ఆమెకు, పిల్లలు, సంసారము మొదలగు జంఝాటములున్నగాని పొద్దుపోవదు. నేను సాధారణముగా సాం

సారిక విషయములలో విస్తారముగా కల్పించుకొను స్వభావము లేదు. నా పిల్లలను ముద్దుపెట్టుకొనుటగాని, చిరుతిండ్లు ఆటవస్తువులు తీసికొని వచ్చుటగాని, వారితో ఆడుకొనుటగాని యెన్నడులేదు. నా భార్యకును నాకును వ్యతిరేకాభిప్రాయములు కలిగినపుడు నేను వానిని తత్క్షణమే ఆచరణలో పెట్టుచుండుటచే, ఆమెను నేను నిరసనభావముతో చూచుచున్నానని యనుకొనుటలో తప్పు యేమియులేదు. ఇప్పుడు, మనోభావములు రాను రాను వేరు వేరు మార్గములు త్రొక్కుచుండుటవలన, ఆమెను తనకొమాళ్లు, కుమార్తె లెవరివద్ద నైనను యుంటూ, యిక్కడకు వస్తూపోతూ ఉండవచ్చునని నే నెంత చెప్పినను, తాను హిందూస్త్రీ నైనపుడు, పెనిమిటిని విడచి, మరియొకచోట యుండుటధర్మమని వాదించి, మనస్సంకటముతో యిక్కడనే యుండి నన్ను సాధించుచుండును. నేను ప్రశాంతమునే కోరి చెన్నపట్టణము, బొంబాయిలలో కొమాళ్ల దగ్గరకు పోక, భార్యాబిడ్డలమీద నాధారపడక, అపక్వశాకాహారముమీద జీవించుచు, సంపూర్ణస్వాతంత్ర్యముతో వానప్రస్థాశ్రమములో కాలము గడపుచుంటిని. నేను సన్యాసాశ్రమమునకు తగను. దానియందు నా కిష్టమునులేదు. నాకు శక్తియున్నంతవరకు ఆంధ్రదేశములోని జాతీయవిద్యాసంస్థలు, దేవాదాయ ధర్మాదాయములు, మొదలగువాని సంరక్షణార్థము కొద్దిగా పాటుపడుచుందును.

ఎట్టి ఫలాపేక్షయులేక, నేను నమ్మిన నా విధ్యుక్తకర్మలను చేయుచు, దేవుని పిలుపుకు వేచియున్నాను.

నేను ది 23-10-30 వ తారీఖున అదివరకు రెండుమాసములనుండి, కుక్కరుమీద గోధుమ, అన్నమును చేసికొనుచుండిన విధానమును ఒకసారిగా వదలితిని. అపక్వశాకాహారముమీదనే, జీవించుచు, 147 పౌండ్ల బరువునుండి 109 పౌండ్ల బరువులోనికి తగ్గితిని. నేను సన్నమై, కోతిరూపువచ్చినను దేహములో ఆరోగ్యము, శరీరమనోపాటవములు తగ్గలేదు. నా కిప్పుడు 66 సంవత్సరములు. ఉప్పు, పులుసు, కారము, వంటపదార్థములు, పాలు, యీ మొదలగునవి యన్నియు విసర్జించితిని. పొద్దున 10 గంటలకు మూడుగుప్పిళ్ళ పచ్చి వేరుశనగపప్పు, దానితో ఆరు అరటిపండ్లును భుజించెదను. రాత్రి నువ్వుపప్పు ద్రాక్షపండుతో తినెదను. ఇంకను కావలసియుంటె పచ్చిజీడిమామిడిపప్పు, పచ్చిబాదమపప్పు, కొబ్బరి, నానావిధములైన ఫలములు తినుచుందును. ముఖ్యముగా ముసలివారు, రోగులు, బీదవారు, యీ అపక్వపదార్థవిధానము నవలంబించి, జిహ్వోపస్థలను కట్టుటకు ప్రయత్నించవలెను. అప్పుడే, ప్రతివ్యక్తియు ఆత్మస్వారాజ్యము ననుభవించగలడు. ఈ భోజనమునకు ప్రతిదినము నాల్గు అణాలకంటె యెక్కువకాదు. ఒకవేళ, అపురూపమైన ఫలములను కొని తినినను రోజుకు అర్థరూపాయికంటె యెక్కువ మొత్తము అవసరములేదు. ప్రపంచములో, మనచుట్టూ, అపక్వశాకా

హారమగు అమృతపదార్థము లుండగా, ఆహారమున కేల వెదుకుకొనవలెను ?—ఈ శరీరము యెంతరోగ భూయిష్టమైనను, మనము చెప్పినట్లు నడుచుకొనగలదు. మన కాత్మబలము, స్థైర్యము, ఓర్పు, కలిగియున్నచో, దీని నెట్లు నడపవలెనన్న నట్లు నడచును. మన కెక్కడబడితే అక్కడ, బజారులలోను, బయట పరిదేశములందును, మనకు ఆహారపదార్థములు, అతిస్వల్పఖరీదుకు గాని ఉచితముగా గాని దొరకును. చేతిలో రొక్కమే యుండనక్కరలేక పోవచ్చును, ఎవరిదొడ్లో వారు, కావలసినయాహారపదార్థములను, కట్టుకొనుటకు కావలసిన బట్టను, సంపాదించుకొనవచ్చును. తృప్తికలిగి, మహాత్మగాంధిగారు శలవిచ్చినట్లు, మరునాడు తిండికి నిల్వచేసికొనకూడదనియే సరియైన యాత్మస్వరాజ్యమని నాకు తోచుచున్నది. ఏ రోజునకారోజు ప్రతివాడును తనచేతులతో కష్టపడి కావలసిన అన్నవస్త్రముల రెంటిని సంపాదించుకొనుటయే స్వరాజ్యము.

సమాప్తము.

(సం) [signature]

C. R. P. 34 and 35 of 1905.

(*19th and 20th September 1905.*)

(Sir S. Subrahmanya Aiyar, C. J. *Ag.* and Boddam J.)

V. Suryanarayana Rau, B.L., L.T., High Court Vakil. K. Venkatappiah, B.L., 1st Grade Pleader. Bala Ramiah.	Appellants.

Vs.

P, Nagesa Rau, Deputy Collector. Respondent.

(The case is briefly reported in 29 M 100 but fuller details of the hearing are given in the *Madras Mail* 19th and 20th September 1905).

Mr. V. Krishnaswamy Aiyar appeared to argue a criminal revision case from the Kistna district in the following circumstances :—He submitted to their Lordships that the way in which the matter arose was upon a report made by a certain village officer to the Deputy Tahsildar of Avanigadda, who happened to combine in himself the positions of Sub-Magistrate and Deputy Tahsildar. The report stated that one Bala Ramiah the petitioner a resident of Bobbaralanka owning 120 acres of land and paying a cist of about Rs. 700 was a revenue defaulter and that ten head of cattle belonging to him had been distrained for arrears of revenue on the 18th March 1904 and that they had been kept in the village itself, being fed by the defaulter himself as several other

defaulters had done in that village; but mysteriously on the 26th April 1904, the cattle were said to have broken loose from the place where they had been tied in the open and made their way to their owner's house. Finding the cattle missing on the 27th April, the village munsiff and others went to petitioner Bala Ramiah's house and found two bullocks there, which they seized and tried to lead away. The petitioner was alleged to have prevented them from being so led and therefore the village munsiff and others let them go.

Such was the substance of the report to the Deputy Tahsildar of Avanigadda on the 27th April 1904. The Deputy Tahsildar converted that report sent to him as a revenue officer in the matter of destraint into a complaint and issued a bailable warrant against the petitioner. The officer treated it as a complaint of theft and posted it for the next day. The man was arrested in the Magistrate's Court, where he had been taken by the village Magistrate on the pretext of some business there on the 29th April. He was remanded into custody on the 30th, then an application for bail was made on the 3rd May 1904, before which Rs. 120 had been paid by the petitioner towards payment of his arrears. The accused denied the charge of theft and denied that his cattle had ever been distrained; the bail was refused on the ground that there was reasonable evidence of the offence. On the 3rd May, the petitioner paid the balance of the kist due from him, but the petitioner was remanded till the 11th and released on bail on the 12th May. It was mysterious how the magistrate found grounds for releasing the man on bail, when he had refused the same on a previous date, and that was a matter for enquiry referred to below.

Judgment was pronounced by the Magistrate on the 28th May, sentencing the petitioner to a fine of Rs. 25 after he had paid the arrears. An appeal was presented on the 2nd July 1904, but before the appeal, the following episode had happened. In June 1904, several complaints were made against the said Sub-Magistrate, one of them being by the petitioner Bala Ramiah, who charged the former with corruption. The complaints were all presented to the Assistant Magistrate. The allegation made by the petitioner against the Sub-Magistrate was, that the charge of theft against him was concocted by the Sub-Magistrate and that in reality, there had been no distraint of his cattle nor any attempt at rescue of them by him. He was told that if he paid a bribe of Rs. 500, no action would be taken against him. The demand was afterwards lowered to Rs. 250. He was forced to pay Rs. 110 on the 12th May and the case itself was closed on the 13th May and the judgment was not delivered up to the 28th May till the payment of another Rs. 115 towards the balance of the bribe. That was the allegation made in the petition presented in June, before the filing of the appeal. On the allegations against the Sub-Magistrate, Mr. Bhore, the Assistant Magistrate and Collector made an enquiry and reported on two out of the five cases, in which he was satisfied of the truth of the allegations. One of these two cases was the case of the present petitioner Bala Ramiah. The other case was the complaint against the village munsiff who was charged with having abetted a case of suicide. In the latter case, the Sub-Magistrate got news of a woman having died by drowning, in attempting to cross a river in flood. The Sub-Magistrate went to the place and a charge was

brought against the village munsiff, his son, and his wife, of having abused the woman and in consequence she had committed suicide. The charge was kept on the file for about a fortnight, the village munsiff being arrested on a warrant. Though warrant was issued against the woman, she did not attend the court. The magistrate took evidence behind the back of the woman who was charged. Eventually however they were discharged, a bribe of Rs. 500 having been paid to the Sub-Magistrate. Mr. Bhore sent a report of these two cases to the District Magistrate. The latter referred the matters to the Deputy Magistrate Mr. P. Nagesa Rau, the respondent. The petitioner had preferred the appeal against his conviction, in the said Deputy Magistrate's court on the 2nd July, before the enquiry by Mr. Bhore into the allegations against the Sub-Magistrate. In July, the Deputy Magistrate heard the appeal. He did not dispose of the appeal but called upon the Sub-Magistrate to explain some matters in connection with the case. The explanation was submitted by that officer on the 11th August 1904.

On the report of Mr. Bhore, the Deputy Magistrate of his own accord, took some evidence in connection with the charges against the Sub-Magistrate and submitted that evidence to Mr. Bhore as supplementary for his consideration. From the 11th August down to the end of October 1904, the appeal was in the hands of the Deputy Magistrate. In that month the District Magistrate directed all cases to be transferred to Mr. Souter's file, the latter having been placed in charge of the Division on the 1st November 1904. The Deputy Magistrate asked whether even part-heard cases were to be so

transferred to which the District Magistrate answered in the negative ; but in the interval, on the 2nd November the Deputy Magistrate passed an order, calling upon the Sub-Magistrate to take evidence in the case against the petitioner, even when an enquiry was pending against the Sub-Magistrate himself.

In the meantime, in consequence of Mr. Bhore's transfer, the District Magistrate sent up the enquiry against the Sub-Magistrate to the Deputy Magistrate. Learning about this, the present petitioner Bala Ramiah applied to the District Magistrate for the transfer of the enquiry from the Deputy Magistrate, alleging that the latter was the patron of the Sub-Magistrate. That petition was presented in October 1904 but the District Magistrate refused the transfer. On the 2nd November as already remarked, the Deputy Magistrate sent an order to the Sub-Magistrate to take some further evidence on some matters arising in the petitioner's appeal, asking him to issue a proclamation against the petitioner to have him brought before him.

On the 6th October, the Deputy Magistrate issued a summons to the present petitioner, to appear before him on the 19th October 1904, to give evidence in connection with his complaint against the Sub-Magistrate, but the petitioner did not appear. The Sub-Magistrate also instead of sending a proclamation for the petitioner's attendance before him, issued a summons, but the petitioner did not appear in response to this summons too, and therefore a warrant was issued against him, but before the warrant was executed, the petitioner appeared before the court on the 1st December 1904, but the Sub-Magistrate told him that as he had not the records on

the case in the court, he might appear later according to summons.

On the 3rd December, the petitioner went casually to the Tahsildar's Office to get some compensation in a Land Acquisition case, and the Deputy Magistrate who was then holding his court in the said premises, placed the petitioner in custody from 12 a.m. to 4–30 p.m. and directed him to execute a recognisance bond, to appear before the Sub-Magistrate on the 13th December 1904. The petitioner was not told the reason why, nor was his Vakil Mr. B. Venkatarayudu, when the latter questioned the Deputy Magistrate. The vakil, after consultation with the petitioner, presented a petition to the Deputy Magistrate, stating that he had no jurisdiction to arrest his client, as he had no case against him on his file and that no recognisance bond need be executed. The Deputy Magistrate simply ordered that the recognisance bond be executed, and then left for his house. This was done, and later in the evening, the petitioner appeared by two vakils, Mr. V. Suryanarayana Rau aud Mr. K. Venkatappiah, who presented a petition to the Deputy Magistrate at his house, when he was doing office work in his office room. That petition was the basis of a charge against the petitioners under the Legal Practitioners Act and also of the alleged committal under Section 476 Cr. P. C. of an offence under Section 228 of the Penal Code, *viz.*, offering an insult to a public servant in the discharge of his judicial functions. The vakils were directed to show cause on 10th December why they should not be committed under Section 476 Cr. P. Code for trial, and also the petitioner Bala Ramiah, for abetting them. There were revision petitions against the orders passed in regard to the vakils.

In pursuance of the recognisance taken from him, the petitioner Bala Ramiah appeared before the Sub-Magistrate on the 12th. The latter refused to give him time to appear by pleader, to cross-examine the additional witnesses, and proceeded with the enquiry recording the further evidence called for, by the Deputy Magistrate in the appeal. The whole record in this case was sent to the Deputy Magistrate, who camped at Avanigadda on the 13th December, on which date, the petitioner also went to him, in pursuance of the recognisance bond taken by the Deputy Magistrate on the 3rd December. The Deputy Magistrate declined to call any further witnesses, and after receiving the further evidence taken by the Sub-Magistrate, proceeded to dispose of Bala Ramiah's appeal and on the 21st December, finally confirmed the Sub-Magistrate's judgment. A revision petition is now filed against this conviction on appeal.

The learned vakil submitted that accepting the story for the prosecution, *viz.*, that two out of the distrained cattle had strayed back to their owner's (petitioner's) house and that the petitioner prevented the village munsiff from taking them back, to be true, he contended that the act did not amount to an offence of theft, although the defence denied having done anything of that sort. The learned vakil further submitted that the Deputy Magistrate should not have been the appellate tribunal, as he had taken part in the departmental enquiry against the Sub Magistrate, and had otherwise disqualified himself for hearing the appeal by having arrested the petitioner (appellant) with absolutely no authority for doing so.

The officiating Chief Justice remarked that the action of the Deputy Magistrate, in binding over the appellant to appear before the Sub-Magistrate, was unjustified and that his proceedings in arresting the petitioner were of an arbitrary character and required notice. His Lordship enquired of the Public prosecutor, if it was possible for him to sustain the conviction. The Public prosecutor Mr. Powel, said that the point to be found was whether the Deputy Magistrate was right in his conclusion that the appellant had rescued the distrained cattle.

The officiating Chief Justice pointed out that he had convicted the man of theft and not of rescuing the cattle and that the important element of dishonest intention had not been established to warrant the conviction. His Lordship said that he thought that the conviction must be set aside.

Their Lordships accordingly proceeded to write their judgment. They observed that they had no hesitation in setting aside the conviction and sentence, as it was impossible to hold that the circumstances deposed to by the prosecution witnesses, warranted a conviction for theft. Even according to them, the petitioner, on the date of occurrence wanted to use the cattle for the purpose of carting grains to an adjoining place, to sell and pay the arrears with the proceeds thereof, and in this, they saw no dishonest intention on the part of the petitioner. Their Lordships thought it right to observe that the procedure of the Sub-Magistrate was open to much comment. The offence indeed was quite a technical one, if any offence has been committed at all, and that must be the reason for the Sub-Magistrate issuing

a bailable warrant. They could see nothing in the record to justify the action of the Sub-Magistrate, when he himself thought that a fine of Rs. 25 was sufficient punishment, some of the procedure adopted by the Deputy Magistrate, the respondent, was in their Lordships' opinion equally unsatisfactory. Assuming that the Deputy Magistrate had jurisdiction to collect additional evidence, the step taken by him in getting the Sub-Magistrate to do this, was altogether unwarrantable. Their Lordships were at a loss to understand why a simple case like that, should have taken not less than six months for its disposal. There had been other proceedings in the meantime, which would show that the petitioner had been treated by the Deputy Magistrate, to say the least of it, in an exceedingly harsh and unjustifiable manner during the whole of the time the appeal had been pending before him. Their Lordship therefore set aside the conviction and directed the fine to be refunded if it had been paid already.

The case against the pleaders :—A sequel.

Mr. V. Krishnaswamier said that the next case was the order under Section 476 Cr. P. Code, directing the committal of the pleaders for an offence under Section 228 I. P. C. He had already stated the facts of the case in connection with the revision petition of Bala Ramiah. The occurrence which formed the basis of the charge took place on the 3rd December when Mr. V. Suryanarayana Rau, High Court Vakil and Mr. K. Venkatappiah, 1st grade pleader appeared before the Deputy Magistrate at his house and put in a petition on behalf of Bala Ramiah, requesting that the recognisances their client had been directed to execute, be cancelled. In

that petition the vakils, under instructions from their clients, referred to the Deputy Magistrate as a "special patron" of the Avanigadda Magistrate and also stated that the petitioner believed that the Deputy Magistrate was actuated by malice pure and simple" in arresting and detaining him unlawfully in custody for four hours on that day. Mr. Krishnaswamy Iyer submitted that the Deputy Magistrate had no jurisdiction to make such an order of committal, as he had not been engaged in a judicial proceeding, at the time the petition containing the 'insulting language' was presented. Even assuming that the petition was presented to a judge engaged in judicial proceedings he would submit that it would be liable to be taken cognisance of, in other ways than under Section 228 I. P. C.

The officiating Chief Justice:—Does the Deputy Magistrate say that he was engaged in trying any prisoner, is doing anything of that sort at the time the petition was presented?

Mr. Krishnaswamy Aiyar:—He simply says he was doing office business in his office room at his house.

O. C. J:—Does he state in the notice what judicial work he was doing?

Mr. V. K,:—None whatsoever.

The Public Prosecutor:—I am quite prepared to admit that the Magistrate was not sitting as a judicial officer at the time, but I am prepared to contend that he had jurisdiction at that time.

Boddam J.:—Jurisdiction to do what?

The Public Prosecutor :—To send the man to the nearest Magistrate under Section 476 Cr. P. Code.

Boddam J. :—But he does not do that.

(Here the case was adjourned to the next day 20th September 1905).

The further hearing of the case was resumed this afternoon when Mr. Krishnaswami Aiyar, on behalf of the vakils, contended that for them to be convicted of an offence under Section 228 I. P. C. the Deputy Magistrate must be found to have been sitting in a judicial proceeding. His contention was that that officer had not been sitting in a judicial proceeding and therefore had no jurisdiction to pass orders under Section 476 Cr. P. Code. In this case, the Deputy Magistrate, Mr. P. Nagesa Rau Pantulu B.A., B.L., had no jurisdiction to direct the arrest of the petitioner Bala Ramiah, and to direct him to enter into recognisances. For, there was no power in law, empowering an appellate Magistrate to direct the arrest of the accused who had been convicted by a Lower Court and had paid the fine imposed on him. Neither had the Magistrate the power to direct any such arrest in connection with the departmental enquiry which was transferred to him by the District Magistrate. The learned vakil quoted 25 M 659, 23 M 223 32 C 337 to show that a Magistrate could not pass proceedings under Section 476 Cr. P. Code, when he was not sitting in a judicial proceeding. He further contended that the vakils in presenting the petition at his house, requesting him to cancel the illegal proceedings in connection with the arrest and taking of recognisances. could not constitute him into a Court sitting in any stage of a judicial proceeding.

The Public Prosecutor submitted that the first part of Section 476 was intended to apply to the class of cases, such as contempt of Court, and the rest of the sentence was intended to apply to cases where an offence had been committed against that Court itself in the course of a judicial proceeding, such as giving false evidence &c., or against another court in the course of a judicial proceeding, which has been brought to the notice of that court. The question in the case was whether the Deputy Collector constituted a court, at the time the vakils presented the petition before him. He contended that the Deputy Magistrate, for the time being, by the presentation of the petition became a court, just as a judge who heard a petition for the transfer of a case at his house during the vacation.

The Officiating Justice remarked that in the case of the vacation Judge, he derived his powers under some special rule to hear such petitions and did not become a Court by the mere presentation of such petitions to him. He was entitled to receive such petitions, as jurisdiction was vested in him by law. In the present case, the vakils presented a petition to the Deputy Magistrate who had acted illegally. The Public Prosecutor would have to show that the Deputy Magistrate was a Court when he directed recognisances to be taken. His Lordship failed to see how a person who was not a Court could become a court in a case where he had no jurisdiction.

The Public Prosecutor admitted that the Deputy Magistrate had acted illegally in directing the arrest of the man and recognisances to be taken from him, but

the question was, whether that destroyed his jurisdiction as a Magistrate, to receive a petition pointing out that his actions were illegal. The only question was whether the Magistrate had jurisdiction to make an order under Section 476 Cr. P. Code, and if it was held he had, the High Court had no jurisdiction according to I. L. R. 26 M 98, to interfere with that order.

Officiating Chief Justice :—I do not understand how courts subordinate to us, can be allowed to take futile proceedings of this nature. Is there anything to show that we cannot put a stop to a scandal of this description ?

Mr. V. Krishnaswamy Aiyar next mentioned that the same matter came up before their Lordships under another provision of law. The Sessions Judge, on a complaint by the Deputy Magistrate, referred the case against the District Court pleader to the High Court under the Legal Practitioner's Act and that against the High Court vakil, to be dealt with under the Charter Act.

Their Lordships in their judgment, recited the facts of the case leading up to the charges against the two Legal Practitioners, the other petitioners. They held that the action of the Deputy Magistrate was absolutely illegal in compelling the petitioner to execute recognisances. As regards the order for the prosecution of the pleaders, it was obvious that Mr. P. Nagesa Rau the Deputy Magistrate was not a public servant sitting in a judicial proceeding and therefore they set aside the order. Their Lordships could not help observing that the action of the Deputy Magistrate in detaining Bala

Ramiah under the circumstances brought to their notice, and compelling him to find surety had been throughout illegal, and was such as almost to justify if it were competent for them, the language employed in the petition against the Magistrate, but their Lordships thought that it was not competent for any Legal Practitioner to attribute improper motives and make imputations against the Magistrate. If the imputations made were improper, the petition should have been returned to the party to be amended or rejected as scandalous. Their Lordships also set aside the order directing the prosecution of Bala Ramiah on a charge of abetting the pleaders.

అనుబంధము 1




ఓం

శ్రీపరాశరమునయేనమః

శ్రీమద్వశిష్ఠ శక్తిపరాశరత్రయార్షేయ ప్రవరాన్విత పరాశరసగోత్రపవిత్రులును, ఆపస్తంభసూత్రులును, బుధజన స్తుతిపాత్ర సచ్చారిత్రులును, షట్సహస్రసంఖ్యా నియోగి శాఖీయులును కృష్ణాజిల్లాంతర్గత బృందావనపుర పెదమద్దాల్యాది దివ్యగ్రామ బహుకాల నివాసీయులును, ప్రకృత కృష్ణా, గోదావరీ, గంజాం, విశాఖపట్టణం, కర్నూలు, కడప, నెల్లూర్ప్రముఖాంధ్రరాజ్యస్థ రాజకీయోద్యోగీయులును అగు :


శ్రీవల్లూగాన్వయుల వంశవృక్షము


శ్రీవల్లూరాన్వయుల వంశవృక్షము



(B) మూర్తిరాజు (పరదేశిరాజు రెండవకుమారుడు)

- (a) గంగరాజు
  - వెంకన్న
    - వెంకటనరుసు
      - కామయ్య
        - వెంకటరామయ్య
          - వెంకటసుబ్బయ్య
            - వెంకటరామయ్య
              - నారాయణరావు
              - శ్రీరామచంద్రమూర్తి
          - సోమరాజు
          - సుర్రాజు
          - వెంకటప్ప
          - భానుమూర్తి
            - సుబ్బారావు
    - అంతన్న
      - మూర్తిరాజు
        - నా రాజు
          - కృష్ణమూర్తి
          - సుబ్బారావు
        - అంతన్న
        - కోటిరాజు
    - కామన్న
      - వెంకటప్ప
      - పేరన్న
      - వియ్యన్న
      - వెంకటాచలం
      - ఘంటయ్య
- (b) పట్టాభిరామయ్య
- (c) సుర్రాజు
- (d) కనకరాజు
- (e) గోపాలుడు
- (f) కామరాజు
- (g) నరసరాజు


(b) పట్టాభిరామయ్య (మూర్తిరాజు రెండవకుమారుడు)
చిన అచ్చయ్య
పెద కామన్న
రాజయ్య
అప్పయ్య
పురుషోత్తమయ్య
వెంకట నారాయణమూర్తి
వెంకట జగన్మోహన్ శీతారామప్పారావు


(c) గుర్రాజు (మూర్తిరాజు మూడవకొమార్డు)
సుబ్బన్న
వెంకటచలం
జోగిరాజు
వెంకట్రాయుడు
చిన్నంరాజు
నరశింహం
లక్ష్మన్న
సుబ్బారావు
కామయ్య
కామన్న
యల్లయ్య
కామన్న
నారాయణ
ప్రకాశం

(d) కనకరాజు (మూర్తిరాజు నాల్గవ కొమారుడు)


- అంతన్న
  - వెంకటచలం
    - దక్షిణామూర్తి
    - ముత్తంరాజు
  - సోమరాజు
    - బుచ్చిమూర్తెన్న
      - సోమరాజు

(e) గోపాలుడు (మూర్తిరాజు ఐదవకొమారుడు)

- సీతారాముడు
  - గురవరాజు
    - నాయనప్ప
- వెంకటేశం
  - యల్లంరాజు
- అంకంరాజు
  - మూర్తిరాజు
  - కృష్ణమ్మ
  - అచ్చన్న


(f) కామరాజు (మూర్తిరాజు ఆఱవకుమారుడు)

- జానకిరామయ్య
  - వెంకన్న
    - తిమ్మరాజు
      - వెంకటనారాయణ
        - పెదహనుమయ్య
          - సింహాద్రి
            - శ్రీరాములు
              - గణపతిరావు
          - వెంకటరమణయ్య
            - హనుమయ్య
            - కామయ్య
            - ప్రకాశం
            - భానుమూర్తి
    - వెంకు (f-1)
- భానుమూర్తి
  - కామయ్య
    - అప్పయ్య
      - రామచంద్రుడు
      - కోటప్ప
- కామయ్య (f-2)



- వెంకయ్య
  - వెంకటసుబ్బారావు
    - సూర్యనారాయణ
    - శీతారామారావు
    - వేంకటరామకృష్ణయ్య
    - వేంకటచలపతిరావు
    - రామారావు
  - సరోజ
  - శేషగిరిరావు
  - వేంకటేశ్వరరావు

- కామయ్య (f-2) (కామరాజు మూడవకుమారుడు)
  - జానకిరామయ్య
    - పేరయ్య
      - నాగభూషణం
      - కామయ్య
    - ఆనందరాయుడు
      - మాణిక్యారావు
        - ఆనందరావు
          - మాణిక్యరావు
          - కృష్ణారావు
            - ఆనందరావు
            - సుబ్బారావు
          - నారాయణరావు
          - జానకిరామయ్య
    - క్రిష్ణయ్య
      - హనుమంతరావు
      - ఆనందరావు
        - (f-3) కోటీశ్వరరావు
      - కోటప్ప
      - వెంకటసుబ్బారావు
        - వెంకటకృష్ణారావు
      - జానకిరామయ్య
        - హనుమంతరావు
          - జానకిరాముడు
      - సీతారామయ్య (f-4)


(f-3) కోటీశ్వరరావు
ఆనందరావు
పురుషోత్తం
హనుమంతరావు B.A., L.T.,
నాగభూషణరావు
వెంకట వాసుదేవ ఆనందరావు
(f-4) సీతారామయ్య
సంజీవరంగారావు
బలరామమూర్తి
(g) నరసరాజు (మూర్తిరాజు యేడవ కుమారుడు)
రామేశం
బుచ్చయ్య
కామయ్య
ఏకాంబ్రం
వేంకటచలం
బుచ్చిరామయ్య
కామేశ్వరరావు
వేంకటచలపతిరావు
శీతారామయ్య
వేంకటరత్నం
కృష్ణయ్య
వెంకటసుబ్బయ్య
నారాయణ
గంగరాజు
సత్యనారాయణ
వెంకటప్పయ్య
పూర్ణచంద్రరావు
నారాయణరావు
వెంకటసుబ్బారావు
రామారావు

(C) సూరపరాజు (పరదేశామాత్యుని మూడవకుమారుడు)

- జగ్గరాజు
  - హనుమయ్య
    - పట్టాభిరామయ్య
      - గోపాలకృష్ణమ్మ
        - పట్టాభిరామయ్య
    - నరశింహ్వాం
      - బాలకృష్ణమ్మ
        - పురుషోత్తం
      - సీతాపతి
      - రామలింగం
        - శేషాచలం
          - కోదండరామయ్య, B.A., Pleader, Ellore. (C-1)
          - వెంకటరావు, B.A., B.L., Pleader, Narsapur.
            - శేషగిరిరావు
            - కనకరాజు
          - సూర్యనారాయణ, B.A., B.L., Advocate, Madras.
            - నరశింహ్వారావు
            - శేషగిరిరావు
            - కృష్ణమోహన్ రావు
          - వెంకటరత్నం, M.B., B.S., Doctor, Ellore.
            - హనుమంతరావు
  - పెద్దిరాజు
    - బసవరాజు
      - పట్టాభిరామయ్య
        - రంగప్ప
  - సూరపరాజు (C-2)


(C-1) కోదండరామయ్య, B.A., Pleader, Ellore.

- శేషాచలం, B.A., B.L., Pleader, Ellore.
- మాధవరావు, B.A.,
- పార్థసారథి
- వేంకటేశ్వరరావు

(C-2) సూరపరాజు (జగ్గరాజు మూడవకుమారుడు)


- I. బాపిరాజు
  - (l) జగన్నాధరాజు
    - శ్రీవత్సాంకరావు
      - జగన్నాధరావు (Dy. Collector)
        - శ్రీవత్సాంకరావు, B.A., (Rayakuduru, West Godavary)
        - లక్ష్మీనరశింహారావు
  - (m) పద్మనాభరాజు
  - (n) రామమూర్తి
  - (o) వాసుదేవమూర్తి
- II. రామస్వామి
- III. హనుమయ్య

(n) రామమూర్తి (బాపిరాజు మూడవకుమారుడు)
- నారాయణ
  - నారాయణ
    - కృష్ణమూర్తి (Guraza)



(m) పద్మనాభరాజు (బాపిరాజు రెండవకుమారుడు)
శ్రీరంగశాయి
సన్యాసిరాజు B.A., L.T.
రథాంగపాణి
పద్మనాభరాజు, B.A.,
అనంతకృష్ణారావు
శ్రీరంగశాయి
ప్రతాపం
వేణుగోపాలరావు
రంగారావు
భుజంగరావు
వేంకటేశ్వరరావు
పద్మనాభరావు
సూర్యనారాయణ
జగన్నాథం
రథాంగపాణి
రథాంగపాణి

(౦) వాసుదేవమూర్తి (బాపిరాజు నాల్గవకుమారుడు)

- శ్రీనివాసమూర్తి
  - నర్సింహ్వామూర్తి
    - సత్యన్నారాయణమూర్తి
      - రాముడు
    - అనంతపద్మనాభమూర్తి
    - ప్రభాకరరావు
    - జగన్నాధరావు
  - వాసుదేవమూర్తి
    - శ్రీనివాసమూర్తి
      - వాసుదేవమూర్తి
- నర్సింహ్వామూర్తి
  - రామచంద్రమూర్తి
    - నర్సింహ్వామూర్తి
    - వాసుదేవమూర్తి
- రామచంద్రమూర్తి
  - వాసుదేవమూర్తి
    - రామచంద్రమూర్తి
    - నర్సింహ్వామూర్తి
    - రామబ్రహ్మం
    - శ్రీరంగమూర్తి
    - భాస్కరరామమూర్తి
  - సర్వేశ్వరరావు
    - రామచంద్రమూర్తి
      - సర్వేశ్వరరావు
    - ప్రభాకరరావు
  - బాపిరాజు
    - రామచంద్రమూర్తి
    - శేషగిరిరావు



II. రామస్వామి (సూరపరాజు రెండవకుమారుడు)
వెంకటచలం
రామారావు,
Pleader, Ellore.
నరశింహారావు,
B.S.C., L.M.P.,
Doctor, Ellore.
వేంకటసుబ్బారావు,
B.A., B.L.,
Pleader, Ellore.
బలరామకృష్ణారావు
B.A., B.L.
Pleader, Ellore
సీతారామరావు
కృష్ణమోహన్
శ్రీరామశర్మ



III. హనుమయ్య (సూరపరాజు మూడవకుమారుడు)
వేంకటరత్నం
వెంకటకృష్ణయ్య
హనుమంతరావు
సూర్యనారాయణరావు
B.A., B.L., L.T.,
Advocate, Kovvur.
ప్రకాశరావు
B.A., L.T.,
Teacher,
Cocanada College.
వెంకటరత్నం
B.A., L.T.,
Teacher,
Anantapur High School.
గోపాలరావు
వీరేశ్వరహనుమంతరావు
హనుమంతరావు
వేంకటనరసింహారావు
కృష్ణమోహన్
M.A., B.L.,
Advocate, Madras.
జగన్మోహన్
B.A., L. E. E.,
Electrical Engineer, Bombay.
సూర్యమోహన్

PRINTED BY
A. LAKSHMANASWAMY NAIDU
AT THE SARASWATHI POWER PRESS
RAJAHMUNDRY . : 6303—1931